సాక్షి 24|7
విజయనగరం
మంగళవారం 29-8-2017

- పార్వతీపురం డివిజన్‌లో కుండపోత వర్షం
- పొంగి పొర్లుతున్న వాగులు, గెడ్డలు
- చెరువుల్లోకి భారీగా చేరుతున్న వరదనీరు
- ఉప్పొంగి ప్రవహిస్తున్న వరహాల గెడ్డ
- నీటమునిగిన పంటపొలాలు
- పలుగ్రామాలకు నిలిచిన రాకపోకలు

ఎదురు చూసిన వానలు రానే వచ్చాయి. ఉత్సాహంగా ఉభాలు చేసుకుందామంటే అదికాస్తా అతివృష్టిగా మారింది. కుండపోతగా కురిసిన వర్షాలకు... ఎగువ ప్రాంతంనుంచి వస్తున్న వరద ఉధృతి తోడవడంతో గెడ్డలు... వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. పలు గ్రామాలకు బయటి ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. పార్వతీపురం డివిజన్‌లోని పలు గ్రామాలను నీరు చుట్టుముట్టింది. పంట పొలాలన్నీ నీట మునిగాయి. పలు చోట్ల చెట్లు... విద్యుత్ స్తంభాలు కూలిపోవడంతో జనజీవనానికి విఘాతం ఏర్పడింది.

వానొచ్చే... వరదొచ్చే...


పుట్టూరు గ్రామ సమీపంలో ప్రవహిస్తున్న సాకిగెడ్డ నీరు


బాసంగి బీసీ కాలనీలోకి చేరిన నీరు

పార్వతీపురం టౌన్/కురుపాం/జియ్యమ్మవలస/కొమరాడ:

పార్వతీపురం డివిజన్‌లో ఆదివారం రాత్రినుంచి ఎడతెరిపి లేకుండా కుండపోతగా వర్షం కురుస్తోంది. డివిజన్ పరిధిలోని వాగులు, వంకలు, గెడ్డలు పొంగి ప్రవహిస్తున్నాయి. ముఖ్యంగా ఎగువ ప్రాంతమైన ఒడిశా నుంచి వరద వచ్చి చేరడంతో వరహాల గెడ్డ, సాకి గెడ్డ, అడారు గెడ్డలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న వరదనీటితో చెరువుల్లోకి నీరు చేరి నిండుకుండల్లా కళకళలాడుతున్నాయి. ఎంతోకాలంగా వర్షాలకోసం ఎదురు చూసిన రైతన్నలకు ఈ వర్షాలు అనుకూలిస్తాయని ఆశపడ్డారు. పూర్తిస్థాయిలో వరినాట్లు వేస్తామని భావించారు. ఇప్పటికే వరినాట్లు వేసిన పంట పొలాలు వరద ఉధృతికి నీట మునిగాయి. పార్వతీపురం, సీతానగరం, బలిజిపేట, మక్కువ, కొమరాడ, గరుగుబిల్లి, కురుపాం, జియ్యమ్మవలస, గుమ్మలక్ష్మీపురం మండలాల్లో

- మిగతా 2వపేజీలో


కోటిపాం గ్రామంలో కొత్త చెరువుకు పడిన భారీ గండి



అజరామరం... గురజాడ కావ్యం

కన్యాశుల్కం... చరిత్ర పుటల్లో ఆ కావ్యానిది ప్రత్యేక స్థానం. అందుకే ఎన్నేళ్లయినా... అందులోని ప్రతి పాత్రా అందరికీ కరతలామలకం. గురజాడవారి ముందు చూపునకు సజీవ సాక్ష్యం. గిరీశం హావభావం... మధురవాణి లౌక్యం... లుబ్ధావధానుల ఆశావాదం... ఇందులో మనకు గోచరిస్తాయి. అందుకే ఆ కావ్యం ఆవిర్భవించి 125 ఏళ్లు పూర్తయిన సందర్భంగా సర్కారు పరంగా జాతీయ ఉత్సవాలు నిర్వహించారు. విజయనగరంలో సోమవారం జరిగిన కార్యక్రమానికి ఇన్‌చార్జి మంత్రి గంటా శ్రీనివాసరావు, మీడియా సలహాదారు పరకాల ప్రభాకరరావు తదితరులు హాజరై ఆ కావ్య రచయిత గురజాడకు ఘనంగా నివాళులు అర్పించారు.

- 16లో

మావోల ప్రభావానికి చెక్!


కురుపాం మండలంలో వంతెనకు ప్రతిపాదనలు పంపించిన ప్రాంతమిదే!

- హోం శాఖ ఆధ్వర్యంలో రోడ్ కనెక్టివిటీ ప్రాజెక్టుకు ప్రతిపాదనలు
- కూంబింగ్‌కు వీలుగా రవాణా సౌకర్యాల ఏర్పాటు
- గుర్తించిన ప్రాంతాల్లో పీఎంజీఎస్‌వై రహదారులు, వంతెనలు
- రూ. 20.90కోట్లతో 11 పనులకు ప్రతిపాదనలు
- డీపీఆర్‌లు జారీ చేస్తున్న స్టేట్ టెక్నికల్ అథారిటీ

విజయనగరం కంటోన్మెంట్:

ఏఓబీ సరిహద్దుల్లో మావోయిస్టుల అలికిడికి చెక్‌పెట్టేందుకు హోం శాఖ పావులు కదుపుతోంది. రాష్ట్ర సరిహద్దుల్లో మావోయిస్టుల ప్రాబల్యం తగ్గిందని ఓ వైపు పోలీసులు చెబుతున్నా... వివిధ సభలు, సమావేశాలు, అమర వీరుల సంస్మరణ కార్యక్రమాల పేరుతో వారు అప్పుడప్పుడూ తమ ఉనికిని చాటుకుంటూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో ఏజెన్సీ ప్రాంతాలను జల్లెడ పట్టేందుకు వీలుగా అక్కడి రహదారులను అభివృద్ధి పరిచే చర్యలకు హోం శాఖ ఉపక్రమించింది. దట్టంగా ఉండే అటవీ ప్రాంతాల్లో వంతెనలు, రహదారులను నిర్మించేందుకు ప్రతిపాదనలు, పూర్తిస్థాయి


జి శివడ- పెదంటి జోల మధ్య రహదారి

- మిగతా 2వపేజీలో

మావోల ప్రభావానికి చెక్!

▶ మొదటి పేజీ తరువాయి

డీపీఆర్(డీటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు)లను సిద్ధం చేస్తున్నారు. రోడ్ కనెక్టివిటీ ప్రాజెక్టులోని లెఫ్ట్ వింగ్ ఎస్ట్రిమిటీస్ అనే కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఇందులో రోడ్ రిక్వైర్‌మెంట్ ప్లాన్ పేరిట పోలీసుల నుంచి ఏజెన్సీలోని రహదారులను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇందు కోసం పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ శాఖ ద్వారా పీఎంజీఎస్‌వై నిధులను వెచ్చించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలోని మావోయిస్టుల ప్రభావం ఉన్న ప్రాంతాల్లో కూంబింగ్ తదితర సెర్చింగ్‌కు వీలుగా రహదారులు, వంతెనల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా 4 వంతెనలు, ఏడు రహదారులను నిర్మించేందుకు పీఎంజీఎస్‌వై పథకం నుంచి ప్రతిపాదనలు వివిధ దశల్లో ఉన్నాయి. ఇందులో ఆరు పనులకు సంబంధించి స్టేట్ టెక్నికల్ అథారిటీ డీపీఆర్‌లను ఆమోదించింది. జేఎన్‌టీయూలోని ప్రొఫెసర్ దుర్గారాణి ఆరు పనులకు క్లియరెన్స్ ఇచ్చారు. అలాగే పార్వతీపురం, మక్కువ మండలాల్లో రూ.13.05 కోట్లతో పోలీస్ బ్లాక్స్‌గా రహదారులను నిర్మించనున్నారు. వీటికి సంబంధించి డీపీఆర్‌లు సిద్ధమయ్యాయి. కేంద్ర ప్రభుత్వ అధీనంలో వీటిని ఆన్‌లైన్ ద్వారా వివిధ దశల్లో సిద్ధం చేస్తున్నారు. ఫారెస్ట్ అనుమతులు తీసుకుని ఈ ప్రతిపాదనలు చేశారు. ఇవి త్వరలోనే మంజూరు కానున్నాయని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు స్పష్టం చేశారు. ప్రతిపాదనలు చేసిన రహదారులను పరిశీలిస్తే...

1. 2 కురుపాం మండలంలోని పెదంటిజోల – జి.శివడ రహదారి, వంతెన నిర్మాణానికి రూ.1.25 కోట్లు 3. గుమ్మలక్ష్మీపురం మండలం గుణదాం జంక్షన్ నుంచి కోసింగి భద్ర మీదుగా గుణద రహదారికి రూ.3.05 కోట్లు

4. కొమరాడ మండలం సరవపాడు నుంచి కొండకూనేరు రహదారికి ఫారెస్ట్‌లో డీజీపీఎస్ సర్వేకు లేఖ 5. కొమరాడ మండలం విక్రంపురం నుంచి కంచర పాడు రహదారికి రూ.6.05కోట్లు

6. పార్వతీపురం మండలం టేకులోవ నుంచి బిత్రటొంకి రహదారికి రూ.1.50 కోట్లు

7. పార్వతీపురం మండలం కొత్త అడారి నుంచి జిల్లేడు వలస రహదారికి 1.45కోట్లు

8. సాలూరు మండలం నంద నుంచి పగులు చెన్నూరు రహదారికి డీజీపీఎస్ సర్వేకు లేఖ

9. పాచిపెంట మండలం వట్టిగెడ్డ నదిపై మాతుమూరు వద్ద బ్రిడ్జి నిర్మాణానికి రూ.7.60 కోట్లు

10. సాలూరు మండలం వెలగవలస–ములక్కాయ వలస మధ్య ఉన్న దండిగాం గెడ్డపై బ్రిడ్జి నిర్మాణానికి ఈఎన్‌సీ అప్రూవల్ కోసం లేఖ

11. పాచిపెంట మండలం వట్టిగెడ్డపై మోసూరు వద్ద బ్రిడ్జి నిర్మాణానికి ఈఎన్‌సీ అనుమతికోసం లేఖ

పోలీస్ బ్లాక్‌లు...

- మక్కువలో ఆరు పోలీసు బ్లాక్‌ల నిర్మాణానికి రూ.6.15 కోట్లతో డీపీఆర్‌లు సిద్ధం
- పార్వతీపురం మండలంలో ఏడు పోలీసు బ్లాక్ రహదారుల నిర్మాణానికి రూ.6.90 కోట్లతో డీపీఆర్‌లు సిద్ధం

రూరల్ ప్రాజెక్టు ఆఫ్ లెఫ్ట్ వింగ్ ఎస్ట్రిమిటీస్ కార్యక్రమం కింద రహదారులను అనుసంధానం చేసి ఓ వైపు మావోయిస్టుల ప్రాబల్యాన్ని తగ్గించేందుకు అవసరమయిన కూంబింగ్ సజావుగా సాగేందుకు మరో పక్క ఆయా గ్రామాల రహదారులను అభివృద్ధి చేసేందుకు హోం శాఖ ఈ నిర్ణయం తీసుకున్నదని అధికార వర్గాలు వివరించాయి. నిధులు త్వరలోనే విడుదల కానున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతానికి పూర్తి స్థాయి డీపీఆర్‌లు సిద్ధమయ్యాయనీ, మరికొన్ని ఈఎన్‌సీ అప్రూవల్‌కు పంపించామనీ పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు.

మరో రెండు రోజులు భారీ వర్షాలు

విజయనగరం గంటస్తంభం:

బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపతల అవర్తన ప్రభావం జిల్లాపై భారీగా ఉంటుందని వాతావరణశాఖ హెచ్చరించింది. ఈ కారణంగా మరో రెండు రోజులపాటు భారీ వర్షాలు పడే అవకాశం ఉందని, ఉరుములు రావడంతో పిడుగులు పడే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ విభాగం అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా అధికారులు అప్రమత్తమయ్యారు. తక్షణం చర్యలు తీసుకోవాలని మండలస్థాయి అధికారులను ఆదేశించారు.

- ఉరుములతోకూడిన పిడుగులు పడే అవకాశం
- హెచ్చరించిన విపత్తుల నిర్వహణ విభాగం
- కలెక్టరేట్, ఆర్డీవో కార్యాలయాల్లో కంట్రోల్ రూంలు ఏర్పాటు

4 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు

వాతావరణంలో మార్పులు కారణంగా జిల్లాలో గత కొన్ని రోజులుగా వర్షాలు పడుతున్న విషయం తెలిసిందే. ఆదివారం కూడా జిల్లాలో భారీగా వర్షాలు పడ్డాయి. దీంతో సోమవారం ఇటీవల కాలంలో ఎప్పుడూ లేని విధంగా 40.8మిల్లీమీటర్లు(4సెంటీమీటర్లు) వర్షపాతం నమోదైంది. కొమరాడలో అత్యధికంగా 9.2సెంటీమీటర్లు, కురుపాంలో 9.1 సెంటీమీటర్లు, జామి, ఎల్.కోటల్లో 9సెంటీమీటర్లు చొప్పున వర్షపాతం నమోదైంది. మరో పది మండలాల్లో 4నుంచి 8సెంటీమీటర్లు వర్షపాతం నమోంది. భోగాపురం, పూసపాటిరేగల్లో సెంటీమీ టరులోపు వర్షపాతం నమోదు కాగా మిగతా అన్ని మండలాల్లో 1నుంచి 4సెంటీమీటర్లు లోపు నమోదైంది. జిల్లాలో ఆగస్టులో 28వ తేదీ వరకు 177.6మిల్లీమీటర్లు కురవాల్సి ఉండగా ఇప్పటికే 271మిల్లీవీ ుటర్లు వర్షపాతం నమోదు కావడం విశేషం.

నాగావళికి పెరిగిన వరద

ఒడిశాలో కొన్ని రోజులుగా భారీగా వర్షాలు కురుస్తుండటంతో అక్కడ నదులు పొంగి ప్రవహిస్తున్నాయి. ఈ ప్రభావం నాగావళి నదిపై పడింది. నాగావళి ఉధృతి ఆదివారం రాత్రి నుంచి పెరిగింది. ఫలితంగా తోటపల్లి ప్రాజెక్టులోకి ఇన్‌ఫ్లో భారీగా పెరిగింది. ఇన్‌ఫ్లో 39వేల క్యూసెక్కులు ఉండడంతో ప్రాజెక్టు ముంపు గ్రామం బాసంగిలో నీరు చేరింది. అక్కడి ప్రజలను ఖాళీ చేశారు. 38వేల క్యూసెక్కులు నదిలోకి వదిలారు. సాయంత్రానికి ఇన్‌ఫ్లో 15వేల క్యూసెక్కులకు చేరింది. అయినా 10వేల క్యూసెక్కులు కిందకు వదులుతున్నారు.

అధికారులు అప్రమత్తం

బంగాళాఖాతంలో ఉపతల అవర్తనం కారణంగా మంగళ, బుధవారాల్లో కూడా జిల్లాలో భారీ వర్షాలు పడతాయని విపత్తుల నిర్వహణ విభాగం అధికారుల నుంచి కలెక్టరేట్‌కు సమాచారం అందింది. జిల్లా కలెక్టరు వివేక్‌యాదవ్ అప్రమత్తమయ్యారు. కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు. ఆర్డీవో కార్యాలయాల్లోనూ కంట్రోల్‌రూంలు ఏర్పాటు చేయాలని విజయనగరం, పార్వతీపురం ఆర్డీవోలు శ్రీనివాసమూర్తి, సుదర్శనదొరలను ఆదేశించారు. తీరప్రాంత మండలాలతోపాటు అన్ని మండలాల్లో అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్లను ఆదేశించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముంపు ఏర్పడినా, ఎటువంటి ప్రమాదాలు జరిగినా కంట్రోల్ రూంలకు ఫోన్ చేయాలని సూచించారు.

కంట్రోల్‌రూంలు:

కలెక్టరేట్: 08922 236947,
టోల్‌ఫ్రీ: 1077
విజయనగరం ఆర్డీవో కార్యాలయం: 08922 276888
పార్వతీపురం ఆర్డీవో కార్యాలయం: 08963 220116

వానొచ్చే... వరదొచ్చే...

▶ మొదటి పేజీ తరువాయి

విస్తారంగా వర్షాలు కురవడం ద్వారా జనజీవనం ఎక్కడికక్కడ స్తంభించిపోయింది.

నిలిచిన రాకపోకలు:

పార్వతీపురం మండలంలో విస్తారంగా కురుస్తున్న వర్షాలకు పుట్టూరు వద్ద సాకి గెడ్డ ఉధృతి పెరిగి వరదనీరు బ్రిడ్జిపై నుంచి ప్రవహిస్తోంది. ఆదివారం రాత్రి నుంచి సాకి గెడ్డ ఆవలవైపు ఉన్న గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఇదే గెడ్డ పులుగుమ్మి వద్ద కూడా బ్రిడ్జి పైనుంచి ప్రవహిస్తుండడంతో ఆ వైపు నుంచి కూడా రాకపోకలు స్తంభించాయి. లచ్చిరాజపేట, బందలుప్పి, వీరబద్రపురం, జమ్మడివలస, కొత్తవలస, జమదాల, తాళ్ళబురిడి, గోచెక్క, డోకిశిల, ఎర్రసామంతవలస, దుగ్గేరు, డి.కె.పట్నం గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు సాకిగెడ్డపై నుంచి వరద నీరు ఉధృతిగా ప్రవహిస్తుండంతో ఆర్టీసీ సర్వీసులతో పాటు ఆటోలు కూడా నిలిచిపోయాయి. దీంతో ప్రజలు గ్రామాలకే పరిమితమయ్యారు.

ఉప్పొంగిన వరహాల గెడ్డ:

పార్వతీపురం పట్టణం గుండా ప్రవహిస్తున్న వరహాల గెడ్డ ఉధృతంగా ప్రవహిస్తుండటంతో సౌందర్యా థియేటర్ వెనుక బాగంలో ఉన్న శతృచర్ల రియల్ ఎస్టేట్‌లోకి వరద నీరు అధికమొత్తంలో చేరుకుంది. దీంతో ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారు. జనశక్తి కాలనీ గుండా ప్రవహిస్తున్న వరహాల గెడ్డ కారణంగా 20వ వార్డు వరదనీటిలో మునిగింది. మండలంలోని సాకిగెడ్డ, పార్వతీపురం పట్టణంలోని వరహాలగెడ్డ పొంగి పొర్లడంతో పంటపొలాలు నీట మునిగాయి. మండలంలోని పుట్టూరు గ్రామంలో 20 ఎకరాల వరకు పంట పొలాలు నీట మునగగా, పార్వతీపురం పట్టణ పరిసర ప్రాంతాల్లో ఉన్న 50 ఎకరాల వరకు పంట పొలాలు నీట మునిగాయి. సోమవారం జనశక్తి కాలనీ రోడ్డుపైనే వరహాలగెడ్డ ప్రవహించడంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడ్డారు. మండలంలోని చినబొండపల్లి గ్రామ సమీపంలో ఆంధ్రా, ఒడిశా రహదారిపై వేపచెట్టు, తాటిచెట్లు విరిగి పడడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. గ్రామంలో సుమంతల రాంప్రసాద్ ఇంటి గోడ నానిపోయి పక్కనే ఉన్న పశువుల శాలమీద కూలింది.



జియ్యమ్మవలస మండలం నీచుకవలస వద్ద నీటమునిగిన వరిపంట

విరిగి పడిన విద్యుత్‌స్తంభాలు

గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అకాల వర్షాలకు కురుపాం మండలంలోని రిజర్వాయర్లు, చెరువులు కళ కళ లాడుతున్నాయి. రావాడ కూడలిలో విద్యుత్ స్తంభాలు నేలకొరగటంతో మూడు ద్విచక్ర వాహనాలు పాడవ్వగా విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగింది. కొండవాగుల నుంచి వరద నీరు గుమ్మిడిగెడ్డ అక్విడెక్టులోకి, గుజ్జువాయి రిజర్వాయర్‌లోకి చేరుకుంది. గుజ్జువాయి రిజర్వాయర్ పరిధిలోని పలు గిరిజన గ్రామాల ప్రజలు భయాందోళన చెందుతున్నారు. డేరింగుపాడు, పెదఅంటిజోల, చిన అంటిజోల గ్రామాలకు వెళ్లే రహదారిపై నీరు ప్రవహిస్తుండటంతో రాకపోకలకుఅవస్థలు పడుతున్నారు.

నీటమునిగిన గ్రామాలు... పంటపొలాలు

జియ్యమ్మవలస మండలంలోని పలువాగులు, చెరువులు ఉప్పొంగాయి. బాసంగి, నీచుకవలస, చినబుడ్డిడి గ్రామాల చుట్టూ నీరు చేరింది. బాసంగి కోలనీలోకి నీరు వచ్చి చేరడంతో గ్రామస్తులు భయాందోళన చెందారు.



నీటమునిగిన నీచుకవలస గ్రామం

ఉదయం 6 గంటలకే తహసీల్దార్ గ్రామానికి చేరుకొని గ్రామస్తులను అప్రమత్తం చేశారు. నాగావళినది ఉధృతం కావడంతో నీరు గ్రామంలోకి వచ్చిచేరినట్లు గుర్తించి వెంటనే తోటపల్లి ఇరిగేషన్ సిబ్బందికి తెలియజేసి గేట్లు ఎత్తివేయించారు. మధ్యాహ్నం 12గంటలకల్లా నీరు తగ్గుముఖం పట్టడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. గుమ్మిడిగెడ్డ ఉప్పొంగడంతో బిత్రపాడు, సీమనాయుడువలస గ్రామస్థులను కూడా అప్రమత్తం చేశారు. చెరువులకు గండిపడటంతో చినబుడ్డిడి గ్రామం నీటమునిగింది. జగన్నాధసాగరం, జన్నిగెడ్డి, వట్టిగెడ్డ ఎడమ కాలువ, అల్లువాడ వద్ద ఉన్న చెరువులకు గండిపడడంతో నీచుకవలస, చినబుడ్డిడి గ్రామాలలోకి నీరు వచ్చిచేరినట్టు తహసీల్దార్ తెలిపారు.

చెరువుకు గండి చేపపిల్లలు నీటిపాలు

రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నాగావళి, జంఝావతి నదులతోపాటు చెరువులు, వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. కొమరాడ మండలం కోటి పాం గ్రామానికి చెందిన కొత్త చెరువుకు గండి పడటంతో సుమారు రూ. 3లక్షలు విలువచేసే చేప పిల్లలు నీటిపాలయ్యాయని రైతులు వాపోతున్నారు. వెయ్యి ఎకరాల ఆయకట్టులో పంటలు నేలమట్టమయ్యాయి. భారీగా నష్టపోయామని రైతులు లబోదిబోమంటున్నారు.

బతుకులు నీటిపాలయ్యాయి.

కొత్తచెరువు ద్వారా సుమారు రూ. 3లక్షలు పెట్టుబడి పెట్టి చేపపిల్లలు పెంచుతున్నాం. చెరువుకు గండిపడడంతో మాకు తీరని నష్టం జరిగింది. ప్రభుత్వమే ఆదుకోవాలి.

– యజ్జి గుంపస్వామి, చేపల పెంపకం రైతు, కోటిపాం

పంట మొత్తం కోల్పోయాం

కొత్తచెరువుకుపడడంతో సుమారు ఎకరా పొలంలో ఇసుక మేటవేసింది. చెరువులో నీరంతా మొత్తం కొట్టుకుపోయి చేపపిల్లలు కూడా కొట్టుకుపోయాయి. మత్స్యకార సంఘం ద్వారా ప్రభుత్వం బాధితులను న్యాయం చేయాలి.

– బురిడి గంగునాయుడు, నీటిసంఘం అధ్యక్షుడు, కోటిపాం

మిస్టరీ వీడేనా..?

- ఇంకా తేలని వ్యాపారి హత్య కేసు
- పోలీసులకు సహకరించని కుటుంబ సభ్యులు

పార్వతీపురం టౌన్: పట్టణంలో నెలరోజుల కిందట జరిగిన వ్యాపారి హత్యకేసును పోలీసులు నేటికీ ఛేదించలేకపోయారు. జిల్లాలో ఎన్నడూ లేనివిధంగా గన్‌కల్చర్ పార్వతీపురం పట్టణానికి వ్యాపించడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. కొద్ది రోజుల కిందట పట్టణానికి చెందిన మురళీకృష్ణ అనే వ్యాపారి ఇంటికి వెళ్తుండగా, పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో కాల్చి చంపిన సంగతి తెలిసిందే. ఇలాంటి సంఘటనే బొబ్బిలిలోకూడా జరిగింది. అయితే అక్కడి పోలీసులు కేసును త్వరగానే ఛేదించి నిందితుడ్ని అదుపులోకి తీసుకున్నారు. కాని పార్వతీపురంలో హత్య జరిగి నెల రోజులవుతున్నా కేసుకు సంబంధించి ఇంతవరకు ఎటువంటి పురోగతి లేదు. ఇదిలా ఉంటే పట్టణ ప్రజలు మాత్రం ఈ సంఘటన గురించి పలు విధాలుగా చెప్పుకుంటున్నారు. ఆర్థిక లావాదేవీల నేపథ్యంలోనే మురళీకృష్ణ హత్య జరిగి ఉంటుందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే మృతుని కుటుంబ సభ్యుల నుంచి పోలీసులకు సహకారం అందకపోవడంతో ఎటువంటి ఆధారాలు లభించడం లేదు. 200 మంది అనుమానితులను పోలీసులు ప్రశ్నించినా ఇంతవరకు ఒక్క క్లూ కూడా సాధించలేకపోయారు.

ఆర్థిక లావాదేవీలే కారణమా..

సహజంగా ఇంటి పెద్దను కోల్పోయినప్పుడు కుటుంబ సభ్యులు ముందుగా పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేస్తారు. అయితే మురళీకృష్ణ కేసు విషయంలో మాత్రం అలా జరగలేదు. మురళీకృష్ణకు ఉన్న వ్యాపార లావాదేవీలు చాలా ఎక్కువని, ఈ సమయంలో ఎవరిమీదైనా అనుమానం ఉందని కేసు పెడితే వ్యాపార లావాదేవీలు నిలిచిపోయే అవకాశం ఉన్నందునే కుటుంబ సభ్యులు పోలీసులకు సహకరించడం లేదనే గుసగుసలు వినిపిస్తున్నాయి.



హత్య జరిగిన ప్రాంతంలో విచారణ చేపడుతున్న డీఎస్పీలు(ఫైల్)

ఆందోళనలో స్థానికులు

పట్టణంలో హత్య జరగడం.. కేసు ఇంకా తేలకపోవడంతో స్థానికులు భయాందోళన చెందుతున్నారు. కిరాయి హంతకులను రప్పించి హత్య చేయించడం సామన్య విషయం కాదని, పోలీసులు స్పందించి కేసును ఛేదించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

మహిళ ఆత్మహత్య..

దత్తిరాజేరు: మండలంలోని గదబవలసకు చెందిన బెజవాడ వెంకటలక్ష్మి (29) సోమవారం తెల్లవారుజామున ఇంటిలో ఉన్న ఫ్యాన్‌రాడ్డుకు ఉరిపోసుకుని ఆత్మహత్య చేసుకుంది. విషయం తెలుసుకున్న ఎస్సై నాయుడు, డీఎస్పీ సౌమ్యలత, తహసీల్దార్ కల్పవల్లి, వీఆర్‌ఓ పైడపునాయుడు, సర్పంచ్ లెంక సత్తిబాబు, తదితరులు గ్రామానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజపతినగరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఇదిలా ఉంటే వరకట్న వేధింపుల వల్లే తన కుమార్తె చనిపోయిందని మృతురాలి తండ్రి దన్నాన పైడితల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.



వెంకటలక్ష్మి మృతదేహం

భర్తపైనే అనుమానాలు..

వెంకటలక్ష్మికి గదబవలసకు చెందిన గౌరినాయుడుతో రెండున్నరేళ్ల కిందట వివాహం జరిగింది. అయితే గౌరినాయుడుకు వివాహేతర సంబంధాలు ఉండడంతో ఎప్పటికప్పుడు భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతుండేవని గ్రామస్తులు చెబుతున్నారు. ఈ క్రమంలో మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకుని ఉండొచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు.

ఆత్మహత్య వీడియో హల్‌చల్

- నవ వధువు మృతిపై అనుమానాలు?

నెల్లిమర్ల: పట్టణానికి చెందిన నవ వధువు మృతికి సంబంధించిన వీడియో ఇప్పుడు హల్‌చల్ చేస్తోంది. స్థానిక అలబానవీధికి చెందిన కారుకొండ రామారావు భార్య రాజేశ్వరి(20) ఈ నెల 26న మృతిచెందిన విషయం తెలిసిందే. ఆమె అగ్నికి ఆహుతి అవుతున్న వీడియో, ఫొటోలు ప్రస్తుతం పట్టణంలోని చాలామంది ఫోన్లలో హల్‌చల్ చేస్తున్నాయి. బాత్‌రూమ్‌లో ఆమె కాలిపోతుండగా ఎవరో వీడియో, ఫొటోలు తీసినట్లు సమాచారం. వాటిని తన స్నేహితులకి పంపించగా పట్టణమంతా వ్యాపించాయి. కాలిపోతున్న రాజేశ్వరి కనీసం కదులుతున్నట్లుగా కూడా వీడియోలో కనిపించడం లేదు. అలాగే ఆమె ఆర్తనాదాలు చేస్తున్నట్లుగా కూడా లేదు.



మృతురాలు కాలిపోతున్న ఫొటో

దీంతో ఆమె మృతిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ముందే ఎవరైనా చంపి కాల్చివేశారా అన్న అనుమానాలు రేకెత్తుతున్నాయి. రాజేశ్వరిని ముందే హత్య చేసి బాత్‌రూమ్‌లో పడేసి కిరోసిన్ పోసి నిప్పంటించినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఎవరికీ అనుమానం రాకుండా కిరోసిన్ డబ్బా, అగ్గిపెట్టెను బాత్‌రూమ్ తలుపువద్ద పడేసినట్లు చర్చించుకుంటున్నారు. ఒకవేళ రాజేశ్వరి ఆత్మహత్య చేసుకున్నట్లైతే బాత్‌రూమ్ తలుపు లోపలనుంచి వేసుకుండేదని పలువురు అభిప్రాయపడుతున్నారు. అలాగే మంటలకు కనీసం ఆర్తనాదాలైనా చేసేదని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పోలీసులు వీడియో, ఫొటోలను ఆధారంగా చేసుకుని కేసు నమోదు చేయాలని పట్టణవాసులు కోరుతున్నారు.

గోడ కూలి వృద్ధురాలి మృతి

గరుగుబిల్లి: మండలంలోని రావుపల్లిలో గోడ కూలి మహిళ మృతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు బవిరిశెట్టి జయలక్ష్మి (89) ఇంటిలోకి నీరు చేరింది. సోమవారం ఉదయం ఆమె కుమారుడు సన్యాసిరావు ఇంటిలోని నీటిని బయటకు తోడుతుండగా, గడపలోని మంచంపై జయలక్ష్మి నిద్రిస్తోంది. ఇంతో ఒక్కసారిగా గోడ కూలి జయలక్ష్మి మీద పడడంతో ఆమె అక్కడికక్కడే కన్నుమూసింది. తహసీల్దార్ సీహెచ్ రాధాకృష్ణ, వైస్ ఎంపీపీ డి. ధనుంజయరావు, సర్పంచ్ జి. కాశినాయుడు, వీఆర్‌ఓ ఎం. తవిటినాయుడు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలను ఆరా తీశారు.



మృతి చెందిన జయలక్ష్మి

త్రుటిలో తప్పిన ప్రమాదం



కాలిపోయిన సిలిండర్లు

బలిజిపేట రూరల్: మండలంలోని పి.చాకరాపల్లిలో గెంబలి గోవిందరావు ఇంటిలో సోమవారం ఉదయం వంట చేస్తుండగా గ్యాస్ సిలిండర్లకు మంటలు అంటుకున్నాయి. ఈ ప్రమాదంలో ఎవ్వరీకి ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. స్టవ్‌కున్న సిలిండర్‌తో పాటు పక్కనే ఉన్న మరో సిలిండర్‌కు కూడా మంటలు వ్యాపించడంతో ఇంటిలో ఉన్నవారు బయటకు పరుగులు తీశారు. మంటల తీవ్రతకు పక్కనే ఉన్న కిరాణా సామగ్రి, ఫ్రిజ్, తదితర వస్తువులు కాలిపోయాయి.

రైలు కిందపడి యువకుడి ఆత్మహత్య

చీపురుపల్లి: పట్టణంలోని రెల్లివీధికి చెందిన కె.ప్రసాద్ (30) రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడినట్లు జీఆర్‌పీ హెచ్‌సీ సింహాచలం తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులు, పోలీసులు తెలియజేసిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ప్రసాద్ స్థానిక మేజర్ పంచాయతీ కార్యాలయంలో కాంట్రాక్ట్ పారిశుద్ధ్య కార్మికుడిగా పని చేస్తున్నాడు. అయితే కొద్దికాలంగా పచ్చకామెర్లతో బాధపడుతుండడంతో స్థానిక ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆదివారం రాత్రి ఇంటి బయట పడుకున్న ప్రసాద్ సోమవారం తెలవారు ఝామున తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. అయితే కామెర్లు ఎంతకీ తగ్గకపోవడంతో జీవితంపై విరక్తి చెంది సోమవారం ఉదయం స్థానిక రైల్వేస్టేషన్‌కు వెళ్లి విశాఖపట్టణం నుంచి గుణుపూరు వెళ్తున్న రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతదేహానికి స్థానిక ప్రభుత్వాస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు హెచ్‌సీ సింహాచలం తెలిపారు.



మృతుడు ప్రసాద్

వినాయక నిమజ్జనంలో అపశృతి

- గెడ్డలో కొట్టుకుపోయిన యువకుడు
- చీరలు, తాళ్ల సహాయంతో కాపాడిన స్థానికులు



తాడు అందించి యువకుడిని కాపాడుతున్న స్థానికులు

జియ్యమ్మవలస: మండలంలోని సీమనాయుడువలసకు చెందిన పలువురు యువకులు వినాయక నిమజ్జనం కోసం బిత్రపాడు వద్దనున్న గుమ్మడిగెడ్డకు సోమవారం ఉదయం చేరుకున్నారు. విగ్రహాన్ని నిమజ్జనం చేస్తుండగా డొంకాడ సతీష్‌కుమార్ గెడ్డలో కొట్టుకుపోయాడు. అక్కడకు కొద్దిదూరంలో బ్రిడ్జిపైనున్న యవకులు చూసి వెంటనే తహసీల్దార్ కేవీఎస్ భాస్కరరావు, సర్పంచ్ వెంకటనాయుడులకు విషయం తెలియజేశారు. వెంటనే వారు సంఘటనా స్థలానికి చేరుకోవడంతో పాటు గ్రామస్తులను అప్రమత్తం చేశారు. చీరలు, తాడును గెడ్డలోకి విసరడంతో సతీష్‌కుమార్ సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ భాస్కరరావు మాట్లాడుతూ, నిమజ్జనం సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

కాలువలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

విజయనగరం టౌన్: మున్సిపల్ కార్యాలయానికి ఆనుకుని ఉన్న పెద్ద కాలువలో సోమవారం మధ్యాహ్నం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కలకలం సృష్టించింది. స్థానికులు తెలియజేసిన సమాచారం మేరకు టూటౌన్ ఎస్సైలు వి.అశోక్ కుమార్, ఐ.దుర్గాప్రసాద్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఈ మేరకు ఎస్సైలు అందించిన వివరాలిలా ఉన్నాయి. మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న పెద్ద కాలువలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. మృతుడు చనిపోయి అప్పటికే సుమారు రెండు, మూడు రోజులై ఉండడంతో శరీరం మొత్తం పురుగులు పట్టేసి ఉంది. మృతుడి పాకెట్‌లో ఉన్న పర్సును పరిశీలించగా అందులో ఉన్న ఆధార్ కార్డులో ఎంవీవీ కామేశ్వరరావు అనే పేరుంది. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్‌లో మైన్స్,జియాలజీ విభాగం అవుట్ సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్నట్లు ఐడీ కార్డు లభించింది. పర్సులో ఉన్న కొన్ని నంబర్ల ఆధారంగా ఫోన్లు చేస్తే వచ్చిన వారు కామేశ్వరరావు అనే వ్యక్తి మూడురోజుల నుంచి కనబడడం లేదని, అయితే మృతదేహం అతనిదే అని చెప్పలేమని తెలిపారు. దీంతో గుర్తు తెలియని మృతదేహం లభించినట్లు ఏఎస్సై రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

జ్వరంతో గిరిజన యువతి మృతి

పార్వతీపురం టౌన్: పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో జ్వరంతో చికిత్స పొందుతున్న గిరిజన యువతి సోమవారం మృతి చెందింది. వివరాల్లోకి వెళితే... గుమ్మలక్ష్మీపురం లక్కగూడకు చెందిన ఎన్.చిన్నమ్మికి నెలరోజుల కిందట అమ్మవారు (చికెన్ ఫాక్స్) సోకింది. దీంతో కుటుంబ సభ్యులు నాటు వైద్యుడ్ని సంప్రదించి వైద్యం చేయించారు. అయితే రోజురోజుకూ చిన్నమ్మి ఆరోగ్యం క్షీణించడంతో కొద్ది రోజుల కిందట గుమ్మలక్ష్మీపురం ఆస్పత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స చేసిన తర్వాత మెరుగైన వైద్యం కోసం పార్వతీపురం ఏరియా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించి సోమవారం ఉదయం చిన్నమ్మి మృతి చెందింది.

భవిష్యం



మేషం: ముఖ్యమైన కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. మిత్రులతో స్వల్ప వివాదాలు. ఆలోచనలు కలసిరావు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

వృషభం: పనులు విజయవంతంగా సాగుతాయి. ఆప్తుల నుంచి శుభవార్తలు. వాహనయోగం. చర్చల్లో పురోగతి. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతులు.

మిథునం: అప్రయత్న కార్యసిద్ధి. ప్రముఖుల నుంచి ముఖ్య సందేశం. వస్తులాభాలు. పాతమిత్రుల కలయిక. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూల పరిస్థితి.

కర్కాటకం: శ్రమ తప్పదు. పనుల్లో అవాంతరాలు. వ్యయప్రయాసలు. అనారోగ్యం. కుటుంబసభ్యులతో వివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళం.

సింహం: వ్యవహారాలలో అవరోధాలు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబంలో చికాకులు. ఆరోగ్యభంగం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో మార్పులు.

కన్య: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థిక ప్రగతి. నూతనోత్సాహంతో ముందడుగు వేస్తారు. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు మంచి గుర్తింపు.

తుల: వ్యవహారాలలో అవరోధాలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిళ్లు.

వృశ్చికం: కుటుంబంలో శుభకార్యాలు. ఆకస్మిక ధన, వస్తులాభాలు. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. వ్యాపార విస్తరణ. ఉద్యోగులకు నూతనోత్సాహం.

ధనుస్సు: ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో అకారణంగా విరోధాలు. దూరప్రయాణాలు. ఆరోగ్యసమస్యలు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప చికాకులు.

మకరం: కుటుంబసభ్యులతో సఖ్యత. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. వస్తులాభాలు. పాతమిత్రుల కలయిక. వృత్తి, వ్యాపారాలలో ముందడుగు.

కుంభం: అనుకూల సమాచారం. ఇంటాబయటా ప్రోత్సాహం. ఆర్థికాభివృద్ధి. భూవివాదాల పరిష్కారం. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి.

మీనం: కుటుంబ, ఆరోగ్య సమస్యలు. వృథా ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. మిత్రులతో కలహాలు. వ్యాపారాలు నిరాశాజనకంగా ఉంటాయి. ఉద్యోగులకు పనిభారం.

– సింహంభట్ల సుబ్బారావు

సేవలు

సోమవారం	మంగళవారం	బుధవారం	గురువారం	శుక్రవారం	శనివారం	ఆదివారం
సంస్కృతి	రైల్వే	ప్రజావసరాలు	మనకోసం	లైఫ్ స్టైల్	షాపింగ్	రవాణా

విజయనగరం రైల్వే స్టేషన్ గుండా ప్రయాణించు అప్ రైళ్ల వివరాలు

రైలు నెం.	రైలుపేరు	రాకః	పోకః
12843	పూరి –అహ్మదాబాద్, బుధ,శుక్ర,శని,ఆది	00.15	00.40
18645	హౌరా–హైదరాబాద్, ఈస్టుకోస్టు, ఎక్స్‌ప్రెస్	02.35	02.40
18447	భువనేశ్వర్– జగదల్‌పూర్ ఎక్స్‌ప్రెస్	02.15	02.40
18517	కోర్బా–విశాఖపట్నం, రోజూ,	05–35	05–40
13351	దన్‌బాద్–అలప్పీ, బోకారో ఎక్స్‌ప్రెస్, రోజూ	07–35	07–40
12889	టాటా–యశ్వంత్‌పూర్, సూపర్‌పాస్టు ఎక్స్‌ప్రెస్, శనివారం	08.25	08.30
12835	హటియా –యశ్వంత్‌పూర్, సూపర్‌పాస్టు, బుధ,సోమ,	08.25	08.30
12863	హౌరా–యశ్వంత్‌పూర్, సూపర్‌పాస్టు, (వయాతిరుపతి) రోజూ	09.10	09.15
18463	భువనేశ్వర్–బెంగుళూర్, ప్రశాంతి ఎక్స్‌ప్రెస్,	11.25	11.30
18047	హౌరా–వాస్కోడిగామా, మంగళ,బుధ,శుక్ర, ఆది	11.35	11.37
12254	బగల్‌పూర్–యశ్వంత్‌పూర్ గురు	11–35	11–37
12839	హౌరా– చెన్నై, సూపర్‌పాస్టు మేల్, రోజూ ,	12.40	12–45
18411	భువనేశ్వర్–విశాఖపట్నం, ఇంటర్‌సిటి,	13.40	13.45
22644	పాట్నా– ఎర్నాకులాం, ఎక్స్‌ప్రెస్,శుక్ర, శని	12.55	13.00
12845	భువనేశ్వర్–యశ్వంత్‌పూర్, సూపర్‌పాస్ట్, ఆది,	13.00	13.05
15228	ముజాఫర్‌పూర్– యశ్వంత్‌పూర్, ఎక్స్‌ప్రెస్,మంగళ	12.55	13.00
12660	షాలీమార్–నాగర్‌కొయిల్, సూపర్‌పాస్ట్,ఎక్స్‌ప్రెస్,గురు	12.55	13.00
12516	గౌహతి– తిరువనంతపురం, సూపర్‌పాస్ట్,ఎక్స్‌ప్రెస్, గురు	13.55	14.00
12508	గౌహతి–ఎర్నాకలం, సూపర్‌పాస్ట్ ఎక్స్‌ప్రెస్, శని,	13.55	14.00
12510	గౌహతి–బెంగుళూరు, సూపర్‌పాస్ట్, సోమ, మంగళ, బుధ	13.55	14.00
12514	గౌహతి–సికింద్రాబాదు, సూపర్‌పాస్ట్ ఎక్స్‌ప్రెస్, శుక్ర	13.55	14.00
15902	న్యూడిబ్రిఘర్– బెంగుళూరు	13.55	14.00
17015	భువనేశ్వర్–సికింద్రాబాదు,విశాఖ ఎక్స్‌ప్రెస్,రోజు	14.45	14.50
18401	పూరి– ఓఖా ద్వారకా ఎక్స్‌ప్రెస్, ఆదివారం	15.50	15.55
12808	నిజాముద్దీన్–విశాఖపట్నం, సమతా,సోమ,గురు తప్ప	17.00	17.05
18496	భువనేశ్వర్ –రామేశ్వరమ్, ఎక్స్‌ప్రెస్, శుక్ర	17.35	17.40
18309	సంబల్‌పూర్– నిజాంబాద్, ఆది,సోమ, శుక్ర	17.15	17.20
12898	భువనేశ్వర్ –పాండిచ్చేరీ, సూపర్‌పాస్ట్ ఎక్స్‌ప్రెస్, మంగళ	17.35	17.40
12830	భువనేశ్వర్–చెన్నై, సూపర్‌పాస్ట్ ఎక్స్‌ప్రెస్, గురు	17.35	17.40
12703	హౌరా– సికింద్రాబాదు, ఫలక్‌నామా సూపర్‌పాస్ట్, రోజు	20.00	20.05
17479	పూరి– తిరుపతి, ఎక్స్‌ప్రెస్, సోమ, బుధ, గురు, శుక్ర, ఆది	21.30	21.35
17481	బిలాస్‌పూర్– తిరుపతి మంగళ, శని	21.30	21.35
11020	భువనేశ్వర్– ముంబాయి	21.10	21.15

ప్యాసింజర్ అప్ ట్రైన్స్ వివరాలు

57272	రాయగడ – విజయవాడ	0 6.25	06.30
58503	రాయగడ –విశాఖపట్టణం	07.50	07.55
58525	పలాస – విశాఖపట్టణం	01.25	01.30
58529	దుర్గ – విశాఖ	10.05	10.15
67293	పలాస –విశాఖ (మెము)	03.40	03.45
58537	కోరాపుట్ – విశాఖ	01.10	01.15
58527	రాయపూర్ – విశాఖ	07.15	07.25
67291	విజయనగరం – విశాఖ		06.15
78533	పలాస – విజయనగరం		07.45
78531–	విజయనగరం – విశాఖ		08–15
58505–	గుణుపూర్ – విశాఖ	17.55	18–00

డౌన్ ట్రైన్స్ వివరాలు

58506	విశాఖ – గుణుపూర్	06–52	06–57
58538	విశాఖ–కోరాపుట్	08.15	08.20
67294	విశాఖ–పలాస మెము	09.20	09.25
57271	విజయవాడ – రాయగడ	11.05	11.10
58526	విశాఖ –పలాస –	13–20	13.25
58504	విశాఖ –రాయగడ	18–20	18–25
67292	విశాఖ – విజయనగరం	19–20	......
78532	విశాఖ – విజయనగరం	20.00	......
78534	విజయనగరం –పలాస	20.30	
58530	విశాఖ – దుర్గ్	23–15	23–30
58528	విశాఖ– రాయపూర్	04.25	04.40

రామతీర్థం సమాచారం



రామతీర్థం ఆలయంలో స్వామి వారి పూజలు, దర్శన వివరాలు.. ప్రతిరోజూ వేకువజామున ఐదు గంటలకు ఆలయం తెరిచి 6.30 గంటల వరకు సుప్రభాతం, తీర్థబిందె, శుద్ధి, తిరువారాధన కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనంతరం 6.30 నుంచి 7గంటల వరకు బాలభోగం, మంగళాశాసనం కార్యక్రమాలు జరుగుతాయి. అనంతరం 11.30 గంటల వరకు భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. ప్రతిరోజు ఉదయం 9 నుంచి 10.30 గంటల వరకు సీతారాముల నిత్యకల్యాణం జరుగుతుంది. ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12.15 వరకు రాజభోగం ఉంటుంది. మధ్యాహ్నం 12.15 గంటల నుంచి రాత్రి 7గంటల వరకు భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. రాత్రి 7 గంటల నుంచి 8 గంటల వరకు రాత్రిభోగం, మంగళాశాసనం, పవళింపుసేవ కార్యక్రమాలుంటాయి.

– నెల్లిమర్ల

విజయనగరం వాతావరణం

గరిష్టం	కనిష్టం
30.6 °	25.5 °

నేడు : చిరుజల్లులు పడవచ్చు. సన్నగా మంచుకురవొచ్చు. ఆకాశం మేఘావృ తమై ఉదయం సౌలభ్యంగా, మధ్యాహ్నం వేడిగా ఉండ వచ్చు. గరిష్టం 31డి. కనిష్టం: 24డి.

రేపు : ఒకటి, రెండు విడతల వాన పడవచ్చు. ఆకాశం మేఘావృతమై ఉదయం అనుకూలంగా, మధ్యాహ్నం వేడిగా ఉండవచ్చు. గరిష్టం 31 డి. కనిష్టం: 26డి.

గురువారం: ఒకటి, రెండు విడతల వాన పడవచ్చు. ఆకాశం మేఘావృతమై ఉదయం సౌలభ్యంగా, మధ్యాహ్నం వేడిగా ఉండవ చ్చు. గరిష్టం: 32డి. కనిష్టం:25డి.

ఆస్పత్రి ఫోన్ నంబర్లు

ఆస్పత్రి పేరు	ఫోన్ నంబరు
సాయి ఆస్పత్రి	944193650
వెంకటరామ ఆస్పత్రి	08922-236759
సిటిస్కాన్ డయోగ్నోస్టిక్స్	08922-222022
వెంకటాద్రి ఆస్పత్రి	9440018606
సాయి రమ్య ఆస్పత్రి	9440120277
వెంకటపద్మ ఆస్పత్రి	7702612346

చికెన్ ధరలు (బ్రాయిలర్)

లైవ్	డ్రెస్డ్(విత్‌స్కిన్)	స్కిన్‌లెస్
రూ. 95	రూ. 160	రూ. 170

కోడిగుడ్ల ధరలు

హోల్‌సేల్ ధరలు (100)

విశాఖపట్నం	362–00
విజయనగరం	366–00
శ్రీకాకుళం	366–00

బులియన్

విశాఖపట్నం

బంగారం (24సి. 10గ్రా)	29,650
బంగారం (22సి. 10గ్రా)	27,950
వెండి కిలో	41,500

మీ కోసం

జాతీయ క్రీడా దినోత్సవం నేడు

విజయనగరం మున్సిపాలిటీ: జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా క్రీడాప్రాధికార సంస్థ, ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ నిర్వహించనున్నట్లు డీఎస్‌డీఓ ఎన్.సూర్యారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 గంటలకు స్థానిక ఎల్ఐసీ కార్యాలయం నుంచి బాలాజీ జంక్షన్ మీదుగా భాష్యం పాఠశాల వరకు ర్యాలీ జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం పారా ఒలింపిక్స్ అథ్లెటిక్ విభాగంలో బంగారు పతకం సాధించిన ఆర్.సోమేశ్వరరావుతో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు బి.వైకుంఠరావు, కోరాడ వెంకటప్రభావతిలను సత్కరించనున్నట్లు తెలిపారు.

పైడితల్లి ఆలయ హుండీల లెక్కింపు రేపు

విజయనగరం టౌన్: ఉత్తరాంధ్రుల ఇలవేల్పు, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ పైడితల్లి అమ్మవారి ఆలయ హుండీల లెక్కింపును ఈ నెల 30న నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ భానురాజా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పైడితల్లి అమ్మవారి కల్యాణ మంటపం ఆవరణలో లెక్కింపు ఉంటుందని పేర్కొన్నారు. అదేవిధంగా శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ హుండీలను లెక్కిస్తామన్నారు.

టీటీడీ సమాచారం



తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి, క్యూ వెలుపలకు వచ్చింది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు
రూ.50 గదులు	–	ఖాళీ లేవు
రూ.100 గదులు	–	ఖాళీ లేవు
రూ.500 గదులు	–	ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ	–	ఖాళీ లేవు
వసంతోత్సవం	–	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	ఖాళీ లేవు

మంగళవారం ప్రత్యేక సేవ : అష్టదళపాదపద్మారాధన

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45	నిరీక్షణ
ఉ.07.00	న్యూస్ 360
ఉ.07.30	కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00	కాకినాడ ఓట్
ఉ.09.30	మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00	కాకినాడ ఓట్
ఉ.10.30	కాకినాడ ఓట్
మ.02.30	కాకినాడ ఓట్
సా.04.30	కాకినాడ ఓట్
సా.05.00	కాకినాడ ఓట్
సా.05.30	ఉర్దూ న్యూస్
రా.07.30	పొలిటికల్ కారిడార్
రా.08.00	ఫోర్త్ ఎస్టేట్
రా.09.00	న్యూస్ 360
రా.09.30	మ్యాగజీన్ స్టోరీ
రా.10.30	స్క్రీన్‌ప్లే
రా.11.30	న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 సోగ్గాడి పెళ్ళాం
ఉ.09.30 గోపి గోడమీద పిల్లి
మ.12.00 జెమిని
మ.03.00 అల్లరి ప్రియుడు
రా.09.00 బంగారు బుల్లోడు



మూవీస్ నౌ
ఉ.08.50 హూ యామ్ ఐ?
ఉ.11.05 మోడరన్ టైమ్స్
మ.12.50 ఆక్టోపస్సీ
సా.04.35 ట్రెమోర్స్ 2
రా.06.35 యాంట్-మ్యాన్



హెచ్‌బీవో
ఉ.06.40 రష్ అవర్ 2
ఉ.11.59 మ్యాన్ ఆఫ్ స్టీల్
మ.02.28 ద ఇటాలియన్ జాబ్
సా.04.26 వెల్కమ్ టు ద జంగిల్
రా.09.00 ద హ్యాంగోవర్-2



స్టార్ గోల్డ్
ఉ.06.50 రామాయణ: ద ఎపిక్
ఉ.09.05 వాంటెడ్
మ.12.20 ధృవ
మ.03.40 గంగాజల్
సా.06.55 సింగం రిటర్న్స్



మా మూవీస్
ఉ.07.00 సిసింద్రీ
ఉ.09.00 హలో బ్రదర్
మ.12.00 ఆవిడా మా ఆవిడే
మ.03.00 రాజన్న
సా.05.00 శిరిడి సాయి



జీ క్లాసిక్
ఉ.06.29 గోపిచంద్ జాసూస్
ఉ.09.24 శిఖర్
మ.12.25 దీవార్
మ.03.05 రంగ్
రా.10.42 భవానీ జంక్షన్

ఏడాదైనా మారని తీరు

- పట్టణంలో యథేచ్ఛగా పందుల స్వైరవిహారం
- వ్యాధులు ప్రబలుతున్నా పట్టించుకోని మున్సిపల్ యంత్రాంగం
- ప్రజలకు తప్పని ఇబ్బందులు

విజయనగరం మున్సిపాలిటీ: పట్టణంలో పందుల సంచారం అధికంగా ఉంది.. గగన విహారం చేస్తున్నా విజయనగరంలో తిరుగుతున్న పందులే కనిపిస్తుంటాయి... ఇదీ గతేడాది విజయనగరం ఉత్సవాల సందర్భంగా కేంద్రమంత్రి పి.అశోక్‌గజపతిరాజు చేసిన వ్యాఖ్యలు. అయినప్పటికీ పాలకవర్గానికి, అధికార యంత్రాంగానికి చీమకుట్టినట్టైనా లేదు. వాస్తవానికి పట్టణానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఎక్కడా పందుల పెంపకం జరగకూడదని చట్టాలు చెబుతున్నా వేల సంఖ్యలో పందులు పట్టణ నడిబొడ్డున సంచరిస్తుండటం గమనార్హం.

లోపం ఎక్కడ...?

పందుల సంచారం వల్ల స్వైన్‌ఫ్లూ విజృంభిస్తున్నా వాటిని నిరోధించడంలో ఎటువంటి చర్యలు కానరావడం లేదు. అప్పట్లో జిల్లాలో తొలి కేసు నమోదైన సందర్భంలో విశాఖ నుంచి షూటర్‌ను తెప్పించి ఒక్క రోజులోనే 80 వరకు పందులను వధించిన మున్సిపల్ అధికారులు ఆ తర్వాత కనీసం పట్టించుకున్న దాఖలాలే లేవు. దీంతో పరిస్థితి మళ్లీ మొదటి స్థితికి చేరుకుంది. ఓ వైపు అంటువ్యాధులు ప్రబలడం.. పారిశుద్ధ్యం క్షీణించడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడంపై నిరసనలు వ్యక్తమవుతున్నాయి. మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 40 వార్డులుండగా సుమారు 250 వరకు కాలనీలు, వివిధ ప్రాంతాలు విస్తరించి ఉన్నాయి. అయితే ప్రతి వీధిలోనూ పందుల సంచరిస్తున్నా పాలక వర్గం పట్టించుకోవడం లేదు.



ఇదీ మన స్వచ్ఛ విజయనగరం

సహకారం అవసరం

పందుల నియంత్రణకు ప్రజలందరి సహకారం అవసరం. ఇంటి పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలి. పందుల నివారణకు చర్యలు తీసుకుంటున్నాం.

- కె. కనకమహాలక్ష్మి, ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్

కానరాని చిత్తశుద్ధి..

మున్సిపల్ పాలకవర్గం, యంత్రాంగం నిత్యం స్వచ్ఛ మంత్రం జపిస్తుండడమే తప్ప పరిసరాల పరిశుభ్రత, పందుల నివారణలో చిత్తశుద్ధి కానరావడం లేదు. మున్సిపల్ అధికారులకు పూనకం వచ్చినపుడు ఒక్క రోజు ఆర్భాటం చేసి మరుచటి రోజు నుంచి కనీసం పట్టించుకోని పరిస్థితి ఉంది.

ఆకట్టుకున్న పెండ్యాల సినీ సంగీత విభావరి



పాటలు పాడుతున్న వర్ధమాన గాయనీ,గాయకులు

విజయనగరం టౌన్: సుప్రసిద్ధ సినీ సంగీత దర్శకుడు పెండ్యాల శ్రీనివాస్ శత జయంతి సందర్భంగా పట్టణంలోని గురజాడ కళాభారతి ఆవరణలో ఘంటసాల స్మారక కళాపీఠం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన 'పెండ్యాల సినీ సంగీత విభావరి' ఆకట్టుకుంది. వర్ధమాన గాయకులు అద్భుతమైన పాటలతో ఆహూతులను అలరించారు. అనంతరం నిర్వహించిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన కళాపీఠం గౌరవాధ్యక్షుడు మేకా కాశీవిశ్వేశ్వరుడు మాట్లాడుతూ, పెండ్యాల సంగీత దర్శకత్వంలో అనేక మధురమైన పాటలు జాలువారాయన్నారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు దవళ సర్వేశ్వరరావు, పీవీ నరసింహారావు (బుచ్చిబాబు), వాకర్ ఎస్.ప్రకాశరావు, గ్రంధి విష్ణుమూర్తి, వైవీవీ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు భాషా దినోత్సవం నేడు

విజయనగరం మున్సిపాలిటీ: వ్యవహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి జయంతిని పురష్కరించుకుని తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఈనెల 29న తెలుగు భాషా దినోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్లు సమితి అధ్యక్షుడు సముద్రాల గురుప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం పది గంటలకు శ్రీ శారదా విద్యాపీఠ్‌లో జరగనున్న కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ పీవీఎల్ సుబ్బారావు పాల్గొంటారని పేర్కొన్నారు.



సెల్ఫీ విత్ గణేశా...

మట్టి వినాయకుడిని పూజిద్దాం... పర్యావరణాన్ని పరిరక్షిద్దాం. మట్టి గణపతికి జేజేలు పలుకుదాం. మరి మీరూ మట్టిగణపతినే పూజిస్తున్నారా.. మీ వీధిలోగానీ... మీ ఇంట్లోగానీ మట్టి విగ్రహంతో సెల్ఫీతీసి 9553955798 నంబర్‌కు వాట్సాప్‌లో పంపండి. మంచిగా ఉన్నవాటిని సాక్షి ప్రచురిస్తుంది. మీ చిరునామా... ఫోన్ నంబర్ మరచిపోకండేం...



దేవీశ్రీ , తోటపాలెం, విజయనగరం



బి.జశ్వంత్ , కంటోన్మెంట్, విజయనగరం

ఘనంగా కేంద్రమంత్రి సతీమణి జన్మదినం



కేక్ కట్ చేస్తున్న సునీలా గజపతి రాజు, పక్కన కేంద్రమంత్రి, ఎమ్మెల్యే, జెడ్పీ, మున్సిపల్ చైర్మన్లు

విజయనగరం కంటోన్మెంట్: కేంద్ర విమానయాన శాఖామంత్రి పి. అశోక్ గజపతిరాజు సతీమణి సునీలా గజపతిరాజు జన్మదిన వేడుకలు సోమవారం స్థానిక అశోక్ బంగ్లాలో ఘనంగా జరిగాయి. భర్త అశోక్ గజపతిరాజు, కుమార్తె అదితి గజపతిరాజు, అశోక్ సోదరి సునీత గజపతిరాజు, పార్టీ నాయకుల సమక్షంలో ఆమె కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా టీడీపీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మహంతి చిన్నంనాయుడు, ఐవీపీ రాజు, జెడ్పీ చైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి, ఎమ్మెల్యే మీసాల గీత, మున్సిపల్ చైర్మన్ పి. రామకృష్ణ, ఎస్ఎన్ఎం రాజు, మద్దాల ముత్యాలరావు, పార్టీ మండల అధ్యక్షుడు బొద్దుల నర్సింగరావు, ఏఎంసీ చైర్మన్ సైలాడ త్రినాథరావు, తదితరులు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

COACHING CENTRE

■ **RRB IBPS - New Batch will Start** on Wednesday (30-8-17) Time: 9 to 12 Noon. **SURYA ACADEMY,** VZM. 9949003295, 8309963619
[S- 615969]

EDUCATION

■ **Free Demo Classes for IBPS Phase VII** (Po's&Clerks) and All Competitive Exams on 27th&28th at 10am-1pm.Mr.Rao's Academy, G.A.Road,VZM. 7075138960, 9441871063
[S- 608513]

■ **SUJANA NDT Training Center Technical** Job Oriented Course Eligibility: 10th,Inter,Degree,ITI,Diploma,B.Tech, VZM. C:8309626660,7095071768
[S- 608501]

Real Estate

PLOTS FOR SALE



■బృందావన్ వ్యాలి **PHASE -1,** L.P. No:73/2015 విజయనగరం మెడికల్ కాలేజ్ దగ్గర 36 ఎకరాలలో ఆధునిక వసతులతో అతి తక్కువ ధరలలో ప్లాట్స్ కలవు. C: 9985656368, 8500120861
[S- 615967]

■**PLOTS FOR SALE at K.L. PURAM, Vizianagaram.** Suitable for Houses, Villas. Contact: 99892 07347, 96767 07060
[S- 608514]

■విజయనగరం డెంకాడ గ్రామంలో మా రాబోవు 100 ఎకరాల ఉడా వెంచరులో స్థలం కొనుక్కోనున్న కస్టమర్ దేవుళ్ళకు మరియు పెట్టుబడిదారులకు సువర్ణావకాశం. వెంటనే మీ స్థలం కోసం బుకింగ్ కన్ఫర్మేషన్ ఇవ్వండి. మీరు ఏమీ చెల్లించనవసరం లేదు. ఫోన్‌లో బుక్ చేసుకోవచ్చు. ఈ నెలాఖరులో వెంచర్ ఓపెన్ అయిన వెంటనే మొత్తం చెల్లించి స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఫోన్ : 93460 55524
[V- 902]

LAND FOR SALE

■గజపతినగరం మరుపల్లిలో 15 సెంట్లు 8మామిడి చెట్లతో 30 అ॥ల రస్తా కలిగిన N/E కార్నర్ వ్యవసాయ మెట్టుభూమి అమ్మకంనకు కలదు. సంప్ర॥ 96669 27007
[S- 615966]

Services

BUSINESS OFFER

■శ్రీ సాయిరామ్ పేపర్‌ప్లేట్ మిషన్స్ః తక్కువ పెట్టుబడి, మంచి ఆదాయం, మెటీరియల్ & ట్రాన్స్‌పోర్ట్ ఛార్జెస్ ఉచితం. మిషన్‌కు 5 సం॥ల వారంటీ కలదు. Ph: 81068 82011
[G-597397]

GOLD LOANS



■లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 75055 56666
[V- 1459]

WEIGHT LOSS

■5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7207923767.
[HA-14276]

Wanted

■ప్రముఖ **M.N.C** లో అవకాశం కలదు. P/Time / F/Time. Any Qualification, Age: 18+, Contact: N.SrinivasaRao, 9502727343, 7730904343
[S- 2564]

■**CHALIX MICRONS INDIA Pvt. Ltd Boddavara.**Junior Accountant,Accountant&Tally Experience.Candidates 4Nos Requirement Urgently. Email: naveen@chalixmicrons.com. 9618781103
[S- 608609]

■వైజాగ్, అనకాపల్లిలో ప్రారంభించిన మా ఆఫీలో జాబ్ చేయుటకు (స్త్రీ/పు)కావలెను. Age : 18 to 35, Qlf.: 7th to డిగ్రీ + ITI (P/F) 63 మంది స్టాఫ్ కావలెను. ఫ్రీరూం కలదు. 94930 23225, 99857 37011
[V- 5602]

■ విజయవాడలోని ప్రముఖడిజిటల్ కలర్ ల్యాబ్ కు పార్వతీపురం, బొబ్బిలి, సాలూరులలో పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q : డిగ్రీ, ఆకర్షణీ యమైన జీతం+ఇన్సెంటివ్స్+ అలవెన్స్. 2 వీలర్ మస్ట్, పై ప్రాంతాల వారికి ప్రాధాన్యత. ✆ 80961 85999, 83675 56999
[B-609]

■ **ఉద్యోగ మేళా!** ఇండియన్ గ్రూప్ ఆఫ్ కంపెనీ VZM, SKLMలో ఉద్యోగాలు. అ:10-డిగ్రీ, డిప్లొమా, జీ:5000,శిక్షణతర్వాత B.M.గా18,000+బైక్, నో ఫీ, ఫ్రీవసతి, ఇంటర్వ్యూ ఈ రోజు,రేపు. 9010420209.
[T-863195]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పాడి-పంట

వేపాకుల కషాయంతో.. తెగుళ్లకు చెక్..



వేపాకుల కషాయం తయారు చేస్తున్న రైతులు

విజయనగరం ఫోర్ట్: ప్రస్తుతం పంటలు సాగులో ఉన్న కాలమిది. తెగుళ్ల పంటలపై ఉధృతంగా దాడి చేసి రైతుకు విపరీతమైన నష్టాన్ని కలుగ జేసే కాలం కూడా ఇదే. ఈ పరిస్థితుల్లో ఆ తెగుళ్లను ఎదుర్కొవడం ఎలా..? ఉచితంగా కషాయం తయారు చేసుకుని రైతులు లబ్ధిపొందడం ఎలా అనే విషయాలను వ్యవసాయ శాఖ సంచాలకుడు ఎ.నాగభూషణరావు తెలిపారు. దానిలో భాగంగానే వేపాకుల కషాయం ఎలా తయారు చేసుకోవాలి. ఖర్చు ఎంత అవుతుంది. ఉపయోగాలు ఏంటి అన్న విషయాలను ఆయన వివరించారు.

వేపాకుల కషాయం తయారీ పద్ధతి..

తాజా వేపాకులను సేకరించి ఒక రాత్రి అంతా నీటిలో నానపెట్టాలి. తర్వాత రోజు ఆకులను మెత్తగా రుబ్బాలి. ఆ పేస్టు నుంచి నీరు తీసేయాలి. ఒక కిలో వేపాకుల రుబ్బుగా వచ్చిన పేస్టును 5 లీటర్ల నీటిని కలిపి పిచికారీ చేయాలి. ఎండిన ఆకుల పొడి అయితే 40 గ్రాముల పొడిని లీటరు నీటిలో కలిపి రాత్రంతా నానబెట్టాలి. మరుసటి రోజు ఆ ద్రావణాన్ని వడకట్టి మొక్కలపై పిచికారీ చేయాలి. కానీ ద్రావణాన్ని వేడి చేయకూడదు.

ఉపయోగాలు..

వేపాకుల కషాయాన్ని వరి పంట, మొక్కజొన్న, కూరగాయల పంటను ఆశించే పురుగుల నివారణకు ఉపయోగించవచ్చు.

వేప నూనె..

మార్కెట్లో లీటరు వేపనూనె రూ.180కు దొరుకుతుంది. సాధారణంగా క్రిమి సంహారక మందుల దుకాణాల్లో వేప నూనె లభిస్తుంది. కల్తీ కానీ సరుకు కోసం పేరున్న డీలర్ల నుంచి నూనె కొనుగోలు చేస్తే మంచిది. వేప నూనె అన్ని పంటలకు చీడ పీడలు సోకకుండా నియంత్రణకు వాడతారు.

వాడే పద్ధతి..

10 లీటర్ల నీటిలో 50 ఎంఎల్ (10 టీస్పూన్లు) వేప నూనె కలిపి 5 శాతం ద్రావణం తయారు చేయాలి. నీరు, నూనె బాగా కలిసేలా ఎదైనా చెక్క గరిటెతో కలపాలి. 10 లీటర్ల ద్రావణంలో 1 పెద్ద చెంచాడు సబ్బుపొడి వేసి కలియబెట్టాలి. అలా చేయడం వల్ల ద్రావణం ఆకులకు అంటుకుంటుంది. దాన్ని వెంటనే పంటపై పిచికారీ చేసుకోవాలి. లేకపోతే నీటి నుంచి నూనె వేరై బుడగలుగా కనిపిస్తుంది. పంటపై పిచికారీ చేసినపుడు ఆకులపై మచ్చలు ఏర్పడి మందంగా మారుతుంది. ఈ ద్రావణాన్ని పంటపై వారానికి ఒక సారి పిచికారీ చేయాలి.

ఉపయోగం..

ఇది ఆకు ముడత పురుగును నియంతిస్తుంది. గుడ్డు దశ వంటి తొలి దశలో కీటకాల నిర్మూళనకు వేప నూనె బాగా పని చేస్తుంది. వరి పంటను ఆశించు పేనుబంక, తెల్లదోమ, కాండం తొలుచు పురుగులను నియంత్రిస్తుంది.

అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం



అడ్మిషన్ల ప్రక్రియ నిర్వహిస్తున్న అసోసియేట్ డీన్ ప్రసన్నకుమార్ తదితరులు

గరుగుబిల్లి(కురుపాం): డాక్టర్ వైఎస్సార్ ఉద్యానవన కళాశాలలో 2017-18 సంవత్సరానికి సంబంధించి మొదటి సంవత్సరం అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైందని అసోసియేట్ డీన్ బి.ప్రసన్నకుమార్ తెలిపారు. సోమవారం ఉల్లిభద్ర కళాశాలలో అడ్మిషన్ల ప్రక్రియను ఆయన ఆరంభించారు. తొలి విడత గుంటూరులో జరిగిన కౌన్సెలింగ్‌లో ఎంపికైన 23 మంది విద్యార్థులకు అడ్మిషన్లు ఇస్తామని పేర్కొన్నారు. వీటిలో నాన్ లోకల్ కోటాలో తెలంగాణ నుంచి ముగ్గురు విద్యార్థులు ఉన్నారన్నారు. కళాశాలలో ఎంపిక ప్రక్రియను సోమ, మంగళ వారాల్లో నిర్వహిస్తామని వివరించారు. కళాశాల స్థితిగతులపై విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. మొత్తం 59 సీట్లకు గానూ 50 సీట్లకు కౌన్సెలింగ్ జరిగిందన్నారు. మిగిలిన సీట్లను డిప్లమో అభ్యర్థులతో భర్తీ చేస్తామని వివరించారు. మొదటి బ్యాచ్‌లో 52 మందికి అడ్మిషన్లు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది కళాశాలలో రెండో ఏడాది ప్రారంభం అవుతుందన్నారు. కౌన్సెలింగ్‌లో సిబ్బంది డాక్టర్ వి.గోవర్ధనరావు, డాక్టర్ హిమబింధు, ఆదిత్యకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

50కిలోల లడ్డూ నివేదన



వినాయకుని నివేదనకు తయారు చేసిన లడ్డూ

బలిజిపేట రూరల్ (పార్వతీపురం): బలిజిపేట మండలం పలగర గ్రామం పెద్ద వీధిలో వినాయకునికి నివేదించేందుకు స్థానికులు 50 కిలోల లడ్డూను తయారు చేశారు. స్థానికులైన జి.వెంకటరమణ, దుర్గారావు సోదరులు స్వామివారికి నివేదనగా దీన్ని తయారు చేయించారు. బలిజిపేటకు చెందిన శ్రీలక్ష్మి ప్రియ స్వీట్‌షాపు వద్ద ఈ లడ్డూను తయారు చేసినట్లు వారు తెలిపారు. సుమారు రూ.7వేలు ఖర్చు అయినట్లు పేర్కొన్నారు. దీన్ని స్వామి వారికి నివేదించి వరకు స్వామి సన్నిధిలో ఉంచుతామని వివరించారు.

డీటీలకు పోస్టింగ్‌లు

● 17 మంది వీఆర్‌ఏలకు పదోన్నతి

విజయనగరం గంటస్తంభం: రెవెన్యూ శాఖలో ఇటీవల పదోన్నతి పొందిన ఏడుగురు డీటీలకు జేసీ శ్రీకేష్ బి లఠ్కర్ పోస్టింగులు ఇచ్చారు. సోమవారం సాయంత్రం కౌన్సెలింగ్ ద్వారా వారికి స్థానాలు కేటాయించి ఉత్తర్వులు జారీ చేశారు. దీనిలోభాగంగా గిరిబాబును తెర్లాం సీఎస్‌డీటీగా, హరికిరణ్‌ను నెల్లిమర్ల ఎన్నికల డీటీగా, బి.నాగేశ్వరరావును సాలూరు ఎన్నికల డీటీగా, కె.నాగేశ్వరరావును పాచిపెంట హెచ్‌డీటీగా, ఎ.ఉమను వేపాడ హెచ్‌డీటీగా నియమించారు. కలెక్టరేట్‌లో ప్రస్తుతం పని చేస్తున్న కిరణ్‌కుమార్‌ను కొమరాడ సీఎస్‌డీటీగా, ఉమను ఎస్.కోట సీఎస్‌డీటీగా నియమించి వారిని కలెక్టరేట్‌లో పని చేయాల్సిందిగా ఉత్తర్వుల్లో చూపించారు. మూడు నెలలుగా సెలవులో ఉన్న ఒ.శ్రీనివాసరావును గజపతినగరం హెచ్‌డీటీగా నియమించారు. ఆయన గజపతినగరం ఎమ్మెల్యేతో రాజకీయ పైరవీలు చేసుకుని అక్కడ పోస్టింగ్ పొందడం విశేషం. వాస్తవానికి అంతకుముందు ఆయనకు నెల్లిమర్ల సీఎస్‌డీటీగా నియమించారు. కానీ చేరకుండా రాజకీయ సిఫార్సు చేయడం, అందుకు జేసీ శ్రీకేష్ బి లఠ్కర్ తలొగ్గి పోస్టింగ్ ఇవ్వడం ఇప్పుడు రెవెన్యూశాఖలో చర్చనీయాంశమవుతోంది. రాజకీయ నాయకుల సిఫార్సులకు ఉన్నతస్థాయి అధికారులు సైతం ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారో ఈ పోస్టింగ్ రుజువు చేస్తోంది.

17 మంది వీఆర్‌ఏలకు పదోన్నతి..

వీఆర్‌ఏల పదోన్నతుల ఫైల్‌కు కలెక్టరు ఆమోదముద్ర వేశారు. 17 మందికి వీఆర్‌ఏలకు వీఆర్‌ఓలుగా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వారందరికీ డీఆర్‌ఓ ఆర్‌ఎస్.రాజ్‌కుమార్ సోమవారం కౌన్సెలింగ్ నిర్వహించి పోస్టింగులు ఇచ్చారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేయాల్సి ఉంది.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి



బాధ్యతలు స్వీకరిస్తున్న సీఈఓ వెంకటేశ్వర్లు

విజయనగరం ఫోర్ట్: పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరిచేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తానని జెడ్పీ సీఈఓ టి.వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం జెడ్పీ సీఈఓగా బాధ్యతలు స్వీకరించిన ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ మిషన్‌ను సమర్థవంతంగా అమలు చేస్తానని, శాఖాపరమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. అధికారులు పారదర్శకంగా వ్యవహరించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. జిల్లా అభివృద్ధిలో పాలు పంచుకుంటానని పేర్కొన్నారు.

దివ్యాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ

పార్వతీపురం టౌన్: కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు సోమవారం పార్వతీపురం గిరిజన యువ శిక్షణ కేంద్రంలో ఉన్న దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎల్లప్పుడూ దివ్యాంగులకు అండగా నిలుస్తాయని వ్యాఖ్యానించారు. రూ.10 లక్షల విలువ చేసే 200 సైకిళ్లను దివ్యాంగులకు అందిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని వివరించారు.

కేంద్ర ప్రభుత్వ సాయంతో అమలు జరిగే పథకాలకు కూడా జిల్లాలో గ్రహణం తప్పడం లేదు. వారిచ్చే నిధులను రాష్ట్ర ప్రభుత్వం అడ్డగోలుగా పక్కదారి పట్టిస్తుండడం, నిధులను సక్రమంగా తెచ్చుకోవడంలో విఫలం కావడం ఈ పరిస్థితికి కారణమవుతోంది. ఫలితంగా ప్రజలు నష్టపోతున్నారు. ఎన్‌ఎఫ్‌బీఎస్ పథకం ఇందుకు ఉదాహరణగా చెప్పొచ్చు.

ఏదీ సహాయం!



ఎన్‌ఎఫ్‌బీఎస్ లోగో

- పెండింగ్‌లో జాతీయ కుటుంబ సహాయ పథకం దరఖాస్తులు
- ఎదురు చూస్తున్న బాధిత కుటుంబాలు
- నిధులు విడుదల చేయని ప్రభుత్వం

విజయనగరం గంటస్తంభం:

జాతీయ కుటుంబ సహాయ పథకం(ఎన్‌ఎఫ్‌బీఎస్) కోసం ఎదురు చూస్తున్న కుటుంబాల సంఖ్య జిల్లాలో పెరుగుతోంది. ప్రస్తుతం జిల్లాలో 190 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండడం ఇందుకు కారణం. పేదల్లో కుటుంబాన్ని పోషించే పెద్దదిక్కు ఎవరైనా మృతి చెందితే ఆ కుటుంబం వీధిన పడకుండా ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ పథకం అమలు చేస్తుంది. ఒక్కో కుటుంబానికి ఈ పథకం కింద రూ.20వేలు సాయం చేస్తుంది. అయితే గతంలో ఈ పథకం కింద వచ్చే నిధులు తక్కువగా ఉండడంతో కుటుంబానికి కొన్నేళ్లు రూ.10వేలు, మరికొన్నేళ్లు రూ.5వేలు చొప్పున సాయం చేసేవారు. ఇటీవల కాలంలో కేంద్రం నిధులు ఎక్కువగా ఇస్తుండడంతో ఒక్కో బాధిత కుటుంబానికి రూ.20వేలు సహాయంగా అందిస్తున్నారు.

గతేడాది నుంచి పెండింగ్

గతేడాది నుంచి ఈ సహాయం అందడంలో జాప్యం జరుగుతోంది. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇవ్వలేకపోతున్నారు. 2016–17 సంవత్సంలో జిల్లాలో 368 దరఖాస్తులు ఈ పథకం కింద వచ్చాయి. వీరంతా అర్హులే. తహసీల్దార్లు విచారణ చేసిన తరువాత సహాయం కోసం ఉన్నతాధికారులకు సిఫార్సు చేశారు. అయితే ఇందులో 300కుటుంబాలకు సాయం చేసిన అధికారులు 68 కుటుంబాలకు ఇవ్వలేదు. దీంతో ఆయా కుటుంబాలు ఎదురు చూస్తున్నాయి. ఇదిలా ఉండగా 2017–18 సంవత్సరంలో ఇప్పటి రకు 122 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో ఒక్క దరఖాస్తు కుటుంబానికి కూడా సహాయం ఇంతవరకు విడుదల కాలేదు. ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడం ఈ పరిస్థితికి కారణమని అధికారులు చెబుతున్నారు.

నిధులెందుకు జాప్యం

నిధులు రాకపోవడానికి, జాప్యానికి కారణమేమిటని అధికారులు కచ్చితంగా చెప్పడం లేదు. కానీ ఇందుకు ప్రధానంగా రెండు కారణాలు వినిపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఈ పథకానికి సంబంధించిన నిధులు ఇస్తోంది. కేంద్రం ఇటీవల కాలంలో రూ.కోట్లు రాష్ట్రానికి విడుదల చేస్తున్నట్లు చెబుతున్నారు. పేదలకు సాయం చేసే ఈ నిధులను ఇవ్వకుండా ఉండదన్న అనుమానం పేద వర్గాల్లో ఉంది. కేంద్రం ఇచ్చే నిధులను రాష్ట్రం విడుదల చేయడం లేదని, ఇతర అవసరాలకు వాడుకుంటుందని చాలా మంది పేదలు నమ్ముతున్నారు. ఒకవేళ అలాంటదేమీ జరగకుండా నిజంగా కేంద్రం విడుదల చేయకుంటే అదీ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యంగానే చెప్పాలి. మొత్తానికి కారణమేదైనా కాసింత సహాయం కూడా అందకపోవడం విచారకరం. ఇప్పటికైనా ఈ నిధులు విడుదల చేయాలని పేదలు కోరుతున్నారు. ఈ విషయం డీఆర్వో ఆర్.ఎస్.రాజ్‌కుమార్ వద్ద సాక్షి ప్రస్తావించగా నిధులు విడుదల విషయం డీఆర్‌డీఏ అధికారులు చూస్తారని తెలిపారు. అయితే పెండింగ్ ఉన్న మాట వాస్తవమన్నారు.

సమ్మెటివ్ -1 పరీక్షల షెడ్యూల్ విడుదల

పార్వతీపురం టౌన్:

రాష్ట్ర వ్యాప్తంగా విద్యాశాఖ పరిధిలో గల పాఠశాలల్లో అమలు చేయాల్సిన సమ్మెటివ్–1 పరీక్షల షెడ్యూల్‌ను రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణ డైరెక్టర్ ఎంవీ రాజ్యలక్ష్మి సోమవారం విడుదల చేశారని ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్తర్వుల ప్రకారం రాష్ట్రంలో గల అన్ని యాజమాన్య పాఠశాలల్లో 11.09.17 నుంచి 18.09.17 వరకు సమ్మెటివ్–1 పరీక్షలు నిర్వహించాలని పేర్కొన్నారు. సెప్టెంబర్ 19 నుంచి 30 వరకు దసరా సెలవులు ఇవ్వాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నట్లు తెలిపారు. అక్టోబర్ 1 ఆదివారం, 2 గాంధీ జయంతి కావడంతో పాఠశాలలు తిరిగి మూడో తేదీన పు న ః ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.

బుచ్చన్నపేటలో చోరీ

నెల్లిమర్ల రూరల్:

మండలంలోని బుచ్చన్నపేటలో ఆదివారం అర్ధరాత్రి మూడిళ్లలో చోరీ జరిగింది. ఈ సంఘటనపై బాధితులు, స్థానికులు తెలియజేసిన వివరాలు ఇలా ఉన్నాయి. వినాయక మహోత్సవాన్ని పురస్కరించుకొని గ్రా మంలో బుర్రకథ ఏర్పాటు చేయడంతో బాధిత కుటుంబీకులందరూ వెళ్లారు. ఇదే అదునుగా దొంగలు రాత్రి రెండు గంటల ప్రాంతంలో దొంగతనం చేశా రు. తులం బంగారు చైన్, అర తులం చెవి దిద్దులు, పది వేల నగదు పోయినట్లు బాధితులు కోరాడ రాజు, బుచ్చ మ్మ, పైడప్పన్న తెలిపారు.

పింఛనర్లకు ఆరోగ్యకార్డులు

- ఏపీ ఖజానాశాఖ విశ్రాంత ఉద్యోగుల సంఘ రాష్ట్ర కార్యదర్శి శంకరరావు


సంఘ సభ్యులను ఘనంగా సత్కరిస్తున్న సంఘ ప్రతినిధులు

విజయనగరం టౌన్: రాష్ట్ర ప్రభుత్వ పింఛనర్లందరికీ ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలని ఏపీ ఖజానా విశ్రాంత ఉద్యోగుల సంఘ రాష్ట్ర కార్యదర్శి ఏబీ శంకరరావు కోరారు. సోమవారం స్థానిక పింఛనర్ల సంఘ భవనంలో ట్రెజరీ ఉద్యోగుల సంక్షేమ సంఘ ఆరో వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆరోగ్య కార్డుల కోసం పింఛనర్ల అందరి వద్ద సంబంధిత శాఖాధికారులు సభ్యత్వ నమోదు పూర్తిచేసినప్పటికీ కొంతమందికే కార్డులు మంజూరు చేశారన్నారు. అందరికీ కార్డులు మంజూరు చేసి న్యాయం చేయాలని కోరారు. నూతన వేతన సవరణ బకాయిలను తక్షణమే విడుదల చేయడంతో పాటు బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం సీనియర్ పింఛనర్లను ఘనంగా సత్కరించారు. సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కె.శేషావతారం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఖజానాశాఖాధికారి ఎ.ధర్మారావు, ఏపీ పింఛనర్ల ఫోరం చైర్మన్ జె.సత్యారావు, అసోసియేట్ ప్రెసిడెంట్ ముత్యాలరావు, జిల్లా సంఘ కార్యదర్శి జి.నారాయణ, పెద్దింటి అప్పారావు, పింఛనర్ల సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జీఆర్ రాఘవరావు, పింఛనర్లు పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసంతోనే రాణింపు



శిక్షణలో పాల్గొన్న వసతి గృహ సంక్షేమాధికారులు

విజయనగరం కంటోన్మెంట్: ఉద్యోగులంతా వ్యక్తిగతంగా ఉండే లోపాలను సవరించుకుంటూ విధులు నిర్వహిస్తే ఉద్యోగంలో రాణిస్తారని ప్రముఖ మానసిక శాస్త్ర నిపుణుడు, డాక్టర్ ఎన్‌వీఎస్ సూర్యనారాయణ అన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని జిల్లా శిక్షణా సంస్థలో బీసీ వసతి గృహాల సంక్షేమాధికారులకు రెండు రోజుల వృత్యంతర శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సానుకూల దృక్పథం, ఉద్దీపన, సర్దుబాటు, బాధ్యతాయుతమైన వృత్తి నిర్వహణ, సమయపాలన వంటి అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో డీటీసీ మేనేజర్ బి. శ్రీనివాసులు, 60 మంది వసతి గృహ సంక్షేమాధికారులు పాల్గొన్నారు.

చట్ట ప్రకారం కబేళాలు..

- బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఆర్జి


డీఆర్‌ఓకు వినతిపత్రం అందజేస్తున్న బీఎస్పీ నాయకులు

విజయనగరం కంటోన్మెంట్: గో సంరక్షణ పేరిట రెండు నెలలుగా పలువురు చేస్తున్న ఫిర్యాదులు, ఆరోపణల మేరకు జిల్లాలోని కబేళాలు మూతపడ్డాయని, దీని వల్ల ఆ వ్యాపారంపై ఆధారపడిన దాదాపు నాలుగు వేల కుటుంబాలు రోడ్డున పడ్డాయనీ బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఆర్జి శివప్రసాద్ అన్నారు. ఈ మేరకు సోమవారం జిల్లా రెవెన్యూ అధికారిని కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కబేళాలు మూతపడడం వల్ల ఉపాధి కోల్పోయిన వారికి న్యాయం చేయాలన్నారు. చట్టప్రకారం కబేళాలు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ కన్వీనర్ పాండ్రంకి వెంకటరమణ, తదితరులున్నారు.

పనుకువానివలసలో వైద్యశిబిరం

సాక్షి ఎఫెక్ట్..


రక్తనమూనాలు సేకరిస్తున్న వైద్యసిబ్బంది

మెంటాడ: మండలంలోని గుర్లతమ్మిరాజుపేట శివారు పనుకువానివలసలో వైద్య సిబ్బంది సోమవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. గ్రామానికి చెందిన పలువురు జ్వరాలతో బాధపడుతుండడంతో సాక్షిలో 'మంచం పట్టిన పనుకువలస' శీర్షికన సోమవారం కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన మెంటాడ పీహెచ్‌సీ సిబ్బంది గ్రామానికి చేరుకుని వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి రక్తపూతలే సేకరించారు. అలాగే పరిసరాల పరిశుభ్రతపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.

డీఐజీ ఆకస్మిక తనిఖీ


బాడంగి పోలీసుస్టేషన్‌లోకి వెళ్తున్న డీఐజీ శ్రీకాంత్

బాడంగి: మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను డీఐజీ సీహెచ్ శ్రీకాంత్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరిసరాలతో పాటు రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కేసుల వివరాలను ఎస్సై రవికుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. డీఐజీ వెంట ఎస్పీ పాలరాజు, బొబ్బిలి డీఎస్పీ సౌమ్యలత, సీఐ గోవిందరావు ఉన్నారు.

జిల్లా స్థాయి పాటల పోటీలు నేడు

విజయనగరం కంటోన్మెంట్: సంగీత దర్శకుడు, గాయకుడు అయిన ఏఆర్ స్టీవెన్‌సన్ రూపొందించిన సింఫనీ నూరవ ఆల్బం ఆవిష్కరణ సందర్భంగా జిల్లా కేంద్రంలోని కంటోన్మెంట్ బాప్టిస్టు చర్చిలో ఈనెల 29న జిల్లా స్థాయి పాటల పోటీలు నిర్వహించనున్నట్లు బాప్టిస్టు సంఘ చైర్మన్ డాక్టర్ బి. మాసిలామణి ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం పది గంటలకు జరగనున్న ఈ పోటీలకు హాజరయ్యే అభ్యర్థులు స్టీవెన్‌సన్ స్వరపరచిన జీవస్వరాలలోని పాటలను పాడాల్సి ఉంటుందన్నారు. సోలో పోటీలకు రూ.100, గ్రూప్ ఈవెంట్లకు రూ.300 ప్రవేశ రుసుము చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

సాక్షి ఫోకస్



ప్రాంతీయ క్రీడా పాఠశాల నిర్మించాల్సిన విజ్జి స్టేడియం

క్రీడా మైదానాలను నిర్మించరు. శిక్షకులను నియమించరు. పరికరాలను సమకూర్చరు. నిధులు మంజూరు చేయరు. మట్టిలో మాణిక్యాలను వెలికితీయరు. ప్రతిభావంతుల్ని ప్రోత్సహించరు. అవే పతకాల వేటకు ఆటంకం కలిగిస్తున్నాయి. క్రీడా వికాసానికి అవరోధాలు కల్పిస్తున్నాయి. అంతర్జాతీయ క్రీడాపటంపై భారత్ మెరుపులు అరుదైపోతున్నాయి.
– విజయనగరం మున్సిపాలిటీ

‘ఆట’ంకాలు

- క్రీడా విధానం అమల్లో కొరవడిన చిత్తశుద్ధి
- క్షేత్రస్థాయికి చేరని క్రీడల నిధులు
- క్రీడాకారులకు అరకొర సదుపాయాలు
- మైదానాల ఏర్పాటులో నిర్లక్ష్యం
- గ్రామీణ ప్రతిభావంతులకు శాపం
- నేడు జాతీయ క్రీడా దినోత్సవం

కాగితాలపైనే తాటిపూడి జల క్రీడాశాల

జిల్లా కేంద్రానికి సుమారు 18 కిలోమీటర్ల దూరంలో గంట్యాడ మండలం తాడిపూడి వద్ద జ ల క్రీడాశాల ఏర్పాటుకు పాలనపరమైన ఆమోదం లభించింది. తాటిపూడి జలాశయాన్ని ఇందుకోసం వినియోగించుకోనున్నట్టు సమాచారం. శిక్షణ పొందగోరే విద్యార్థుల వసతి, తరగతుల కోసం భవనాలు నిర్మించాల్సి ఉంటుంది. ఇందుకోసం మొదటి విడతగా రూ.3 కోట్లు విడుదలైనా పనులు ప్రారంభం కాలేదు.

కానరాని ప్రోత్సాహం

విజయనగరం జిల్లాలో 265 ఉన్నత పాఠశాలలున్నాయి. వీటికి 58 మంది వ్యాయామ అధ్యాపక పోస్టులు మంజూరవగా 156 వ్యాయామోపాధ్యాయులున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా మైదానాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటుండగా జిల్లా వ్యాప్తంగా 529 ప్రైవేటు పాఠశాలలున్నట్టు అధికారిక లెక్కలు వెల్లడిస్తున్నాయి. మైదానం లేకుండా ప్రైవేటు పాఠశాల నిర్వహణకు ప్రభుత్వం అనుమతి ఇవ్వకున్నా క్రీడా ప్రోత్సాహం మాత్రం కానరావడం లేదు. జిల్లాలో 22 జూనియర్ కళాశాలలు, మరో రెండు ఎయిడెడ్ కళాశాలున్నాయి. అన్ని కళాశాలలకు మైదానాలుండగా అయిదు కళాశాలలకు మాత్రమే వ్యాయామ అధ్యాపకులున్నారు. మిగిలిన కళాశాలలకు వ్యాయామ అధ్యాపకులు లేరు. ఏ ఒక్క కళాశాలకూ క్రీడల కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించిన పరిస్థితి లేదు. అయిదు డిగ్రీ కళాశాలలున్నా వాటిలో క్రీడా ప్రోత్సాహం అంతంతమాత్రమే.

గతేడాది జరిగిన రియో ఒలింపిక్స్‌లో అత్యధికంగా అమెరికా 121 పతకాలు సాధించింది. వాటిలో 46 బంగారు, 37 వెండి, 38 కాంస్య పతకాలు న్నాయి. రెండో స్థానంలో గ్రేట్ బ్రిటన్ 27 బం గారు, 23 వెండి, 17 కాంస్యలతో మొత్తం 67 పతకాలు దక్కించుకుంది. ప్రపంచంలో జనాభా పరంగా మొదటి స్థానంలో ఉన్న చైనా కూడా మూడో స్థానంలో 26 బంగారు, 18 వెండి, 26 కాంస్యాలతో 70 పతకాలను కొల్లగొట్టింది. జనాభా పరంగా ప్రపంచంలో రెం డో స్థానంలో ఉన్న భారత్ మాత్రం ఒక వెండి, ఒక కాంస్యం మాత్రమే దక్కించుకుంది. అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలంటే గ్రామీణ స్థాయిలో ప్రతిభగల క్రీడాకారులను గుర్తించాలి. వారిని ప్రోత్సహించాలి. కానీ ఆ దిశగా అడుగులు పడటం లేదు.

నిర్వహణ లోపమే శాపం

విజయనగరం జిల్లాలో ప్రతిభావంతులైన క్రీడాకారులున్నా తగిన ప్రోత్సాహం లభించటం లేదు. నిర్వహణ లోపంతో క్రీడా వనరులు నిర్వీర్యమైపోతున్నాయి. మైదానాల అభివృద్ధిలో రాజకీయ వివక్ష, ఉత్తమ క్రీడాకారుల రూపకల్పనకు శిక్షకుల కొరత, క్రీడా సామగ్రి కొనుగోలుకు నిధుల్లేకపోవడం అవరోధాలు కలిగిస్తున్నాయి. క్రీడాభివృద్ధికి ఏటా నిధులు కేటాయిస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటిస్తున్నా అవి ఏమవుతున్నాయో తెలియడం లేదు. గతంతో పోల్చుకుంటే ఈ ఏడాది బడ్జెట్‌లో పెద్ద మొత్తంలోనే రూ.1005 కోట్లను క్రీడలు, యువజన సర్వీసుల కోసం కేటాయించగా... ఏమేరకు జిల్లాకు కేటాయించారో తెలియడం లేదు. ముఖ్యమంత్రి చంద్రబాబు హామీల మేరకు గుజ్జంగివలస గ్రామంలో జిమ్, కొండవెలగాడలో వెయిట్‌లిఫ్టింగ్ అకాడమీ, విజ్జి స్టేడియంలో రీజనల్ క్రీడా పాఠశాల ఏర్పాటు సహా మైదానాల అభివృద్ధి కలగానే మిగిలిపోతున్నాయి.

ప్రతిపాదనల్లోనే క్రీడా వికాస కేంద్రాలు

ప్రతి నియోజకవర్గంలో ఒక క్రీడా వికాస కేంద్రాన్ని ఏర్పాటు చేయటం ద్వారా క్రీడలను ప్రోత్సహించాలన్న సంకల్పం ఇప్పటికీ ప్రతిపాదనల దశలోనే ఉంది. ఇప్పటి వరకు గజపతినగరం మండలం గంట్యాడ, బొబ్బిలి, పార్వతీపురం, చీపురుపల్లి నియోజకవర్గం గరివిడి, నెల్లిమర్ల నియోజకవర్గం డెంకాడ, ఎస్.కోట నియోజకవర్గం కొత్తవలస ప్రాంతాల్లో క్రీడా వికాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అందులో గంట్యాడ ప్రాంతంలో ఏర్పాటు చేయతలపెట్టిన మైదానానికి టెండర్లు పిలిచేందుకు నివేదికలను సిద్ధం చేస్తున్నారు.

క్రీడా మైదానాల్లేని పాఠశాలలు

పాఠశాల స్థాయిలో క్రీడల అభివృద్ధికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిధులు కేటాయించేందుకు కేంద్రం సుముఖత వ్యక్తం చేసినా ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవటంలో జిల్లా యంత్రాంగం విఫలమవుతోంది. ఒక్కొక్క పాఠశాల క్రీడా మైదానం అభివృద్ధికి రూ.5 లక్షల వరకు కేటాయిస్తుండగా... జిల్లాలో తొలి విడతగా 164 క్రీడా మైదానాల అభివృద్ధికి ఆమోదం తెలిపారు. అందులో 154 మైదానాల అభివృద్ధి జరుగుతుండగా... పనులు దక్కించుకున్న అధికార పార్టీ నేతలు నాణ్యత ప్రమాణాలు పాటించటం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. రెండో విడతలో మరో 100 మైదానాల అభివృద్ధికి పాఠశాలల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు.

ప్రాంతీయ క్రీడా పాఠశాల పనులెప్పుడు?

విజయనగరంలోని విజ్జి స్టేడియం ఆవరణలో ప్రాంతీయ క్రీడా పాఠశాల ఏర్పాటుకు ప్రభుత్వం పచ్చజెండా ఊపి ఆరు నెలలు కావస్తున్నా ఇప్పటికీ పనులు ప్రారంభానికి నోచుకోలేదు. వాస్తవానికి ఈ ఏడాది జనవరి నెలలో ఇందుకు పరిపాలన పరమైన ఆమోదం లభించింది. ఫిబ్రవరి నెలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల సందర్భంగా ముఖ్యమంత్రితో శంకుస్థాపన చేసి జూన్ నుంచి తరగతులు ప్రారంభించాలని నిర్ణయించారు. అప్పట్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో ముఖ్యమంత్రి పర్యటన రద్దయింది. అప్పటి నుంచి క్రీడాపాఠశాల ఏర్పాటు ప్రారంభానికి నోచుకోకుండా పోయింది. విజ్జి స్టేడియం వేదికగా రూ.50 కోట్లతో పాఠశాల నిర్మాణానికి ఆదేశాలు రాగా అందులో రూ.20 కోట్ల విడుదలకు పాలనాపరమైన ఆమోదం ఇచ్చారు. ఈ మేరకు జిల్లా అధికారులకు ఆదేశాలు వచ్చాయి. ఇందుకు సంబంధించిన సమగ్ర నివేదికను గుంటూరు జిల్లా నాగార్జున విశ్వవిద్యాలయంలోని వ్యాయామ విభాగం రూపొందిస్తోంది. నాలుగు నుంచి 10వ తరగతి చదువుతున్న మొత్తం 350 మంది విద్యార్థులకు ఈ పాఠశాలలో శిక్షణ ఇవ్వనున్నారు.

క్రీడా ప్రమాణాల కొరత

ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్, రెజ్లింగ్, వెయిట్ లిఫ్టింగ్, తైక్వాండో, షటిల్ బ్యాడ్మింటన్, ఫుట్‌బాల్, క్రికెట్, హ్యాండ్‌బాల్, హాకీ, ఆర్చరీ, బాక్సింగ్, రైఫిల్ షూటింగ్, చదరంగం, యోగా, క్యారమ్స్, టేబుల్ టెన్నిస్ తదితర క్రీడాంశాల్లో ఏటా వందమందికి పైగానే క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ పోటీలకు అర్హత సాధిస్తున్నారు. పాఠశాల స్థాయిలో నిర్వహించే స్కూల్ గేమ్స్ పోటీల్లో గతేడాది 65 మంది క్రీడాకారులు జాతీయ పోటీలకు అర్హత సాధించారు. కానీ అక్కడి సదుపాయాలు అలవాటు లేకపోవడమో, ఆ స్థాయికి తగ్గ క్రీడా ప్రమాణాలు పొందలేకో వట్టి చేతులతోనే వెనుదిరిగే పరిస్థితి ఉంది. పూర్తి స్థాయిలో క్రీడా వనరులు, శిక్షకులుంటే జాతీయ స్థాయి పోటీల్లో తప్పక పతకాలు కొల్లగొట్టే అవకాశం ఉందన్న భావన క్రీడా విశ్లేషకుల్లో వ్యక్తమవుతోంది. ప్రస్తుతం జిల్లాలో ప్రభుత్వ పరంగా అథ్లెటిక్స్, వాలీబాల్, ఫుట్‌బాల్, ఖోఖో– కబడ్డీ, వెయిట్‌లిఫ్టింగ్ క్రీడాంశాలకు శిక్షకులను నియమించారు. ఇంత మంది శిక్షకులున్నా నిత్య అభ్యసనం జరగటం లేదు. గతంలో 2014 వరకు డీఎస్ఏ ప్రాంగణంలో కబడ్డీ, ఖోఖో అకాడమీ ద్వారా సుమారు 40 మంది క్రీడాకారులకు శిక్షణ ఇవ్వగా.. రాష్ట్ర విభజన సమయంలో జిల్లాలోని అకాడమీని మూసివేయటంతో క్రీడాకారులకు ప్రోత్సాహం కరువైందనే చెప్పాలి.

మైదానాల దుస్థితి ఇది

- జిల్లాలో కేవలం ఐదు ప్రభుత్వ క్రీడా ప్రాంగణాలున్నాయి. క్రీడా రంగంలో రాజకీయ జోక్యం పెరగటంతో రూ.కోట్లు వెచ్చించి నిర్మించిన మైదానాలు ప్రస్తుతం నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి.
- ప్రస్తుతం విజయనగరం పట్టణ శివారులోని విజ్జి స్టేడియంను అభివృద్ధి చేయడంపై పాలకులు ప్రత్యేక దృష్టి సారించటం మంచి పరిణామమైనా మిగిలిన మైదానాల నిర్వహణపై నిర్లక్ష్యంగా వ్యవహరించటం విమర్శలకు తావిస్తోంది.
- విజయనగరంలో రాజీవ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను సువిశాలమైన ప్రాంగణంలో నిర్మించినా ప్రస్తుతం నిరుపయోగమై అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది.
- డీఎస్ఏ ప్రాంగణంలో ఇండోర్ స్టేడియం కాలక్రమేణా శిథిలావస్థకు చేరుకుంది. జిల్లా మొత్తంలో ఇండోర్ స్టేడియం ఇదొక్కటే అయినా అభివృద్ధికి నోచుకోలేదు.
- కొండవెలగాడలో నిర్మించిన వెయిట్‌లిఫ్టింగ్ హాల్ ఆ గ్రామానికే పరిమితమైంది. అలాంటి ప్రాంగణాన్ని జిల్లా కేంద్రంలో నిర్మిస్తే వందలాది క్రీడాకారులు శిక్షణ పొందేందుకు ఆస్కారం ఉంటుంది.
- కంటోన్మెంట్‌లో ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్వహణకు నిధులు లేకపోవటం డీఎస్ఏకు భారంగా మారింది.
- ఇవన్నీ కేవలం జిల్లా కేంద్రానికే పరిమితం కాగా.. మిగిలిన ప్రాంతాల్లో క్రీడాకారులకు ప్రభుత్వం తరపున ఎలాంటి ప్రోత్సాహం లేదు.

జిల్లా క్రీడా రంగానికి త్వరలో మంచిరోజులు

జిల్లా క్రీడా రంగానికి భవిష్యత్‌లో మంచి రోజులున్నాయి. జిల్లాలో ప్రాంతీయ క్రీడా పాఠశాల ఏర్పాటు మంచి పరిణామం. జల క్రీడా పాఠశాల ఏర్పాటుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. విజ్జి స్టేడియం అంతర్జాతీయ ప్రమాణాలతో రూపుదిద్దుకుంటోంది. ఇదే ప్రాంగణంలో క్లే టెన్నిస్ కోర్టును ఏర్పాటు చేస్తాం. క్రీడా వికాస కేంద్రాలు, పాఠశాల మైదానాల అభివృద్ధి జరిగితే గ్రామీణ క్రీడాకారులను వెలుగులోకి తెచ్చేందుకు దోహదపడుతుంది.


– ఎన్.సూర్యారావు,
డీఎస్‌డీఓ, విజయనగరం


జల క్రీడాశాల ఏర్పాటు చేయతలపెట్టిన తాటిపూడి జలాశయం


హుద్‌హుద్ తుపానులో ధ్వంసమైనా మరమ్మతులకు నోచని రాజీవ్ స్టేడియం ఉడెన్ కోర్టు

తెలుగు పదానికి జన్మదినం

నేడు తెలుగు భాషా దినోత్సవం



ఆంగ్లేయుడైన సీపీ బ్రౌన్ తెలుగు భాష రుచిని ఆజన్మాంతం ఆస్వాదించారు. శ్రీకృష్ణదేవరాయలు వంటి చక్రవర్తి 'దేశభాషలందు తెలుగు లెస్స' అంటూ వేనోళ్ల కీర్తించారు. మన భాష ఒడిలోనే పద్యాలు పురుడు పోసుకున్నాయి. తలకట్టులు తలెత్తుకున్నాయి. జాతీయాలు, నుడికారాలు, సామెతలు, సంధులు, సమాసాలు వంటి ప్రక్రియలు జవసత్వాలు నింపుకొని మనవైన సాహితీ సంపదను పరిపుష్టం చేశాయి. కానీ నేడు అమ్మభాషను నోరారా పలికే అదృష్టానికి చాలా మంది దూరమవుతున్నారు. ఆంగ్లంపై మక్కువతో ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్‌గా కీర్తి పొందిన తెలుగును తక్కువ చేస్తున్నారు. నేడు అమ్మ భాషకు పుట్టిన రోజు. ఈ రోజు నుంచైనా ప్రతి ఇంటిలో కనీసం వేమన పద్యమైనా వినిపించాలని ఆశిద్దాం. సుభాషితాలు మన విద్యార్థులకు కంఠతా రావాలని కోరుకుందాం. ఒకప్పటిలా తెలుగు అవధానాలు రసరమ్యంగా సాగాలని.. తెలుగు వెలుగులో మన చరిత్ర నిక్షిప్తం కావాలని ప్రార్థిద్దాం.

- విజయనగరం టౌన్

అ-అమ్మ, ఆ-ఆవుతో చదువులు మొదలు పెట్టిన వారు ఇప్పుడు చాలా గొప్ప స్థానాల్లో ఉన్నారు. ఇది కాదనలేని సత్యం. కానీ నేటి తరం ఏ ఫర్ యాపిల్‌కే ఓటేస్తోం ది. అమ్మ, అరక, ఇల్లు, ఈగలను నేర్పించడానికి తల్లిదండ్రులు కూడా తటపటాయిస్తున్నారు. ఈ వైఖరి తెలుగు భాషకు ముప్పుగా పరిణవిస్తోంది. విద్యార్థి మొదలుకుని ఉద్యోగి వరకు అంతా తెలుగులో చదవాలని, మాట్లాడాలనే నిబంధన పెడితే గానీ భాష జీవం పోసుకునే పరిస్థితులు నేడు లేవు.

ప్రభుత్వ శాఖల్లో..

- తెలుగు భాష పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రతిన పూనాలి.
- ప్రతి విభాగంలో, అన్ని ప్రభుత్వ శాఖల్లోనూ తెలుగు భాషను పటిష్టంగా అమలు చేయాలి.
- ముఖ్యంగా పాఠశాలల్లో ఇంగ్లీష్‌తోపాటు తెలుగు బోధనకు ప్రాధాన్యమివ్వాలి.
- తెలుగుభాష రక్షణ, అభివృద్ధికి ప్రత్యేక మంత్రిత్వ శాఖకు పెద్ద ఎత్తులో నిధులు కేటాయించాలి.
- అన్ని స్థాయిల్లోనూ తెలుగును నిర్బంధంగా అమలు చేయాలి.
- రాష్ట్ర సచివాలయం నుంచి గ్రామ సచివాల యం వరకు ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగులోనే జరగాలి.
- పోటీ పరీక్షల్లో తెలుగు మాధ్యమం అభ్యర్థులకు ఐదు శాతం అదనపు మార్కులు ఇవ్వాలి. ప్రశ్నపత్రాలు తెలుగులోనే ఉండాలి.
- తెలుగుకు ప్రాచీన అర్హత, అడ్డంకులు తొలగే నేపథ్యంలో భాషాభివృద్ధికి కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు రావాలి.
- ప్రాచీన తెలుగు అధ్యయన సంస్థ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి.
- అధికార భాషా సంఘానికి అధికారాలు, విధులు, నిధులు ఇచ్చి స్వయంప్రతిపత్తి కల్పిస్తూ పునరుద్ధరించాలి.
- పాలన కూడా మాతృభాషలోనే సాగాలి.

అక్షర సైనికుడు 'గిడుగు


గిడుగు రామమూర్తి

గ్రాంథిక తెలుగును సరళీకరించారు. సామాన్యుడికి చేరువ చేశారు. సుమధుర తెలుగు పరిమళాలను సామాన్యుడికి చేరువ చేశారు. వ్యవహార భాషోద్యమ స్థాపకునిగా పేరు ప్రఖ్యాతులు పొందారు. ఆ మహానుభావుడు గిడుగు రామమూర్తి. ఆంధ్రదేశంలో వ్యావహారిక భాషోద్యమానికి మూల పురుషునిగా.. బహు భాషా శాస్త్రవేత్తగా.. చరిత్రకారునిగా గుర్తింపు పొందారు. 1863 ఆగస్టు 29న శ్రీకాకుళానికి ఉత్తరాన 20 మైళ్ల దూరంలో ఉన్న శ్రీముఖలింగ క్షేత్రం సమీపంలోని పర్వతాలపేట గ్రామంలో జన్మించాడు. అతని తండ్రి వీర్రాజు, తల్లి వెంకటమ్మ, 1877 వరకూ ప్రాథమిక విద్య అక్కడే కొనసాగింది. అనంతరం తండ్రికి విశాఖ జిల్లా చోడవరం బదిలీ అయ్యింది. అక్కడే ఆయన మృతి చెందారు. దీంతో గిడుగు మేనమామ ఇంట్లో ఉంటూనే విజయనగరం మహారాజా వారి ఆంగ్ల పాఠశాలలో చేరారు. 1875 నుంచి 1880 వరకూ విజయనగరంలోనే గడిపారు. ఆ రోజుల్లో గురజాడ అప్పారావుకు సహాధ్యాయి.

సవర భాషకు రూపశిల్పి

అడవుల్లోని సవరల భాషను నేర్చుకుని వాళ్లకు చదువు చెప్పాలని గిడుగు రామమూర్తి సంకల్పించారు. ఇందుకు తెలుగు, సవర భాషలు రెండూ వచ్చిన ఒక వ్యక్తిని ఇంట్లోనే పెట్టుకుని సవర భాష నేర్చుకున్నారు. ఏళ్లపాటు శ్రమించి సవర భాషలో పుస్తకాలు రాశారు. సొంత నిధులతో పాఠశాలలు ఏర్పాటు చేసి జీతాలు చెల్లించారు. సవరలకు వాళ్ల భాషలోనే చదువు చెప్పే ఏర్పాట్లు చేశారు. అప్పటి మద్రాసు ప్రభుత్వం ఈయన కృషికి మెచ్చి 1913లో రావు బహుదూర్ అనే బిరుదునిచ్చింది. అనంతరం 1931లో ఆంగ్లంలో సవరభాషా వ్యాకరణాన్ని, 1936లో సవర-ఇంగ్లిష్ కోశాన్ని రూపొందించారు. మద్రాసు ప్రభుత్వం గిడుగు ఆంగ్లంలో తయారు చేసిన సవరభాషా వ్యాకరణాన్ని 1931లో, సవర కోశాన్ని 1938లో ప్రచురించింది. 1934లో ప్రభుత్వం అతనికి కైజర్ -ఇ -హింద్ బిరుదుతో స్వర్ణపతకాన్ని ఇచ్చి గౌరవించింది. 1940 జనవరి 15న ప్రజామిత్ర కార్యాలయంలో పత్రికా సంపాదకులను సంబోధిస్తూ గిడుగు రామమూర్తి చేసిన తుది విన్నపంలో వ్యావహారిక భాషా వ్యాప్తికి చాలా సంతప్తి ఉందని.. ప్రభుత్వ విద్యాశాఖ, విశ్వవిద్యాలయాలు గ్రాంధికాన్ని వదిలి పెట్టకపోవడం విచారకరమని పేర్కొన్నారు. గిడుగు 1940 జనవరి 22న కన్నుమూశారు. ఆయన జన్మించిన ఆగస్టు 29న తెలుగు భాషా దినోత్సవంగా నిర్వహిస్తున్నారు.

కన్యాశుల్కం.. కమనీయం


టమంత్రి రాక ఆలస్యం కావడంతో ముందుగానే గురజాడ విగ్రహానికి పూలమాల వేసి నిరసన తెలుపుతున్న బాబ్జీ

మహాకవి, నవయుగ వైతాళికుడు గురజాడ అప్పారావు రచించిన కన్యాశుల్కం నాటకానికి 125 ఏళ్లు నిండిన సందర్భంగా రాష్ట్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో సోమవారం జాతీయ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురజాడ స్వగృహంలో సావనీర్, రజిత ఫలకాన్ని మంత్రి గంటా శ్రీనివాసరావు ఆవిష్కరించారు. కార్యక్రమానికి కళాకారులు, రచయితలు హాజరయ్యారు.




గురజాడ గీతాలను ఆలపిస్తున్న చిన్నారులు




గురజాడ కుటుంబ సభ్యులను సత్కరిస్తున్న మంత్రి గంటా


హాజరైన కళాకారులు

ఫొటోలు : సాక్షి ఫొటోగ్రాఫర్, విజయనగరం

దళిత, మైనారిటీలతో ఆటలా..?



కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న దళిత, మైనారిటీ సంఘాల ప్రతినిధులు

విజయనగరం ఫూల్‌బాగ్ : కబేళాలను మూసివేసి రెండు నెలలుగా దళిత, మైనారిటీల ఉపాధిని దూరం చేసి వారి జీవితాలతో ఆటలాడుకుంటుందని జిల్లా యంత్రాంగం ఆటలాడుతుందని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు తమ్మినేని సూర్యనారాయణ పేర్కొన్నారు. వెంటనే వారికి న్యాయం చేయాలని, జీవనోపాధి కల్పించాలని సోమవారం కలెక్టరేట్ వద్ద కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి రాకోటి ఆనంద్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ కబేళా మూసివేయడంతో వేలాది కార్మికులకు తిండి సమస్య ఏర్పడిందన్నారు. ఆర్ఎస్ఎస్ విధానాలే అధికారులు అనుసరిస్తున్నారని పేర్కొన్నారు. కోర్టు తీర్పులను, చట్టాలను గౌరవించకుండా ఇలాంటి విధానాలను అమలు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. ఇప్పటికైనా కలెక్టర్ కలుగజేసుకుని కార్మికులకు జీవనోపాధి కల్పించాలని కోరారు. కార్యక్రమంలో మైనారిటీ సంఘం నాయకులు ఎండి ఉమర్, ఎండీ షాకీర్, ఎండి రెహ్మాన్, భాషా, అప్పయ్యమ్మ పాల్గొన్నారు.

అభివృద్ధి దిశగా అడుగులు



యువతకు అవగాహన కల్పిస్తున్న రాజీవ్ గాంధీ యువజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు ప్రతినిధి

విజయనగరం ఫూల్‌బాగ్ : యువత అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని రాజీవ్‌గాంధీ యువజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ కె.రమణయ్య తెలిపారు. సోమవారం స్థానిక స్వీపర్స్ కాలనీలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ అనేక మార్గాల్లో విజయ అవకాశాలు ఉన్నాయనీ, వాటిని యువత అందుకోవాలని సూచించారు. దేశంలో ఇప్పుడున్న యువతలో చాలామంది వినూత్న కార్యక్రమాలు చేస్తూ మంచి పేరు తెచ్చుకుని యూత్ ఐకాన్‌గా నిలుస్తున్నారని వ్యాఖ్యానించారు. అలాంటి వారిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్టు అసిస్టెంట్స్ హేమంత్‌కుమార్, సన్యాసప్పుడు, ఉదయ్‌కుమార్, కృష్ణాజీ, తదితరులు పాల్గొన్నారు.

ఆదిభట్ల గొప్ప వ్యక్తి



ఆదిభట్ల విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న పరకాల, తదితరులు

విజయనగరం టౌన్ : సాహితీ ప్రపంచంలో ఆదిభట్ల నారాయణదాసు గొప్ప వ్యక్తి అని రాష్ట్ర ప్రభుత్వ మీడియా సలహాదారు పరకాల ప్రభాకర్ పేర్కొన్నారు. స్థానిక గాంధీ పార్కులో సోమవారం హరి కథా పితామహుడు ఆదిభట్ల విగ్రహానికి ఆయన పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గాంధీ పార్కులో ఆదిభట్ల విగ్రహం ధ్వంసం జరిగిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు విగ్రహ పునఃప్రతిష్టకు చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసినట్లు వివరించారు. ఆదిభట్ల 153వ జయంతి సందర్భంగా ఆగస్టు 31న రాష్ట్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో మహారాజా ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాలలో నిలువెత్తు కాంస్య విగ్రహాన్ని ప్రతిష్టిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో గురజాడ సాహితీ సంస్థ ప్రతినిధులు డాక్టర్ ఎ.గోపాలరావు, కాపుగంటి ప్రకాష్, డీపీఆర్ఓ డి.రమేష్, పలువురు సాహితీవేత్తలు పాల్గొన్నారు.

మాస్ కాపీయింగ్..!

- 'దూరవిద్య' పరీక్షల్లో అడ్డదారులు
- ఒక బెంచీకి ముగ్గురు అభ్యర్థులు, విచ్చలవిడిగా కాపీయింగ్
- రూ.వెయ్యి ఇస్తే ప్రత్యేక గదులంటూ నిర్వాహకుల ఆఫర్
- ఎస్వీయూ దూర విద్యా పరీక్షల నిర్వాహణపై ఆరోపణలు



ఒక బెంచీలో ముగ్గురేసి కూర్చున్న అభ్యర్థులు

వసూళ్ల ఆరోపణల్లో నిజం లేదు..

ఎస్వీయూ దూరవిద్య పరీక్షల నిర్వహణ కోసం ఈ ఏడాది ఈ కళాశాలను కేటాయించారు. అభ్యర్థుల నుంచి ఎలాంటి సొమ్ములు వసూలు చేయలేదు. కాపీయింగ్ జరగకుండా పక్కాగా నిర్వహిస్తున్నాం. పరీక్ష పత్రాల రక్షణ కోసం ప్రైవేటు సెక్యూరిటీని పెట్టాం. నిర్వహణకు నిధుల కొరత కారణంగా ఇన్విజిలేటర్లుగా ప్రైవేటు సిబ్బంది ఏర్పాటు చేశాం.

- పి.స్వప్న హైందవి, పరీక్ష కేంద్రం నిర్వాహక చీఫ్, ప్రిన్సిపాల్, ప్రభుత్వ సంస్కృత కళాశాల.

విజయనగరం అర్బన్: పట్టణంలోని మహారాజా ప్రభుత్వ సంస్కృత కళాశాలలో సోమవారం ప్రారంభమైన శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం డిగ్రీ/పీజీ కోర్సుల దూరవిద్య పరీక్షల్లో విచ్చలవిడిగా కాపీయింగ్ జరిగింది. అభ్యర్థులు అడ్డదారులు తొక్కేందుకు అనుకూలంగా పరీక్షల నిర్వాహణ వ్యవస్థ ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిర్వహణ బాధ్యత చూస్తున్న కళాశాలకు రూ.వెయ్యి ఇస్తే ప్రత్యేక గదులను కేటాయిస్తున్నారని తోటి అభ్యర్థులు బహిరంగంగానే చెబుతున్నారు. ప్రత్యేక సౌకర్యాలను కల్పిస్తూ అభ్యర్థుల నుంచి సొమ్ములు దండుకుంటున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. వచ్చే నెల 6 వరకు జరిగే ఈ పరీక్షలకు డిగ్రీ, పీజీ అభ్యర్థులు కలిపి 900 మంది ఉన్నారు. తొలి రోజు 172 మంది డిగ్రీ, 19 మంది పీజీ అభ్యర్థులు పరీక్ష రాశారు. ఒక్కొక్కరి నుంచి రూ. 1000 చొప్పున వసూలు చేసినట్లు సమాచారం. సొమ్ములు ఇచ్చిన వారు కాపీయింగ్ చేసేందుకు అనుకూలంగా పరీక్షల నిర్వహణలో ఇన్విజిలేటర్లను ప్రభుత్వ కళాశాల సిబ్బంది కాకుండా ప్రైవేటు కాలేజీల సిబ్బందిని వినియోగిస్తున్నారు. అలాగే పోలీసుల సాయం కాకుండా ప్రైవేటు సెక్యూరిటీతో నడిపిస్తున్నారు.

ఒక బెంచీ ముగ్గురు అభ్యర్థులు..

పరీక్ష రాసే అభ్యర్థుల సంఖ్యకు సరిపడా తరగతి గదులు కళాశాలలో ఉన్నప్పటికీ ఎక్కువ మందికి ఒక గదిని కేటాయించి కాపీయింగ్‌కు అనుకూలంగా ఏర్పాట్లు చేశారు. తొలి రోజు 181 మందికి కేవలం ఏడు గదులు మాత్రమే కేటాయించారు. దానిలో ఒక గది మినహా అన్నీ చిన్నవే. ఒక్కో బెంచీకి ముగ్గురు అభ్యర్థులను కూర్చోపెట్టి పరీక్ష రాయించారు.

ప్రైవేటు కళాశాలల సిబ్బందే ఇన్విజిలేటర్లు..

విశ్వవిద్యాలయాల దూరవిద్య పరీక్షలు జిల్లా పరిధిలో నిర్వహించే బాధ్యత ఇంతవరకు ప్రైవేటు కళాశాలలు చేపట్టేవి. ఆ యాజమాన్యాలు సక్రమంగా నిర్వహించడం లేదని ఈ ఏడాది నుంచి ఈ పరీక్షలను జిల్లాలోని ప్రభుత్వ కాలేజీలకు మాత్రమే అప్పగించాలనే నిబంధనను ఉన్నత విద్య శాఖ తీసుకొచ్చింది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది ఎస్వీ యూనివర్శిటీ దూరవిద్య పరీక్షల బాధ్యత జిల్లాలోని ప్రభుత్వ సంస్కృత కళాశాల నిర్వహిస్తోంది. కానీ నిర్వహణ ఏర్పాట్లు సక్రమంగా కల్పించడంలో విఫలమైందన్న ఆరోపణలు ఉన్నాయి. పరీక్ష పత్రాలకు సెక్యూరిటీ కల్పించడానికి పోలీసులను కోరలేదు. ఇన్విజిలేటర్లుగా ప్రభుత్వ కళాశాల సిబ్బందిని ఏర్పాటు చేయాల్సి ఉండగా ప్రైవేటు కళాశాలల సిబ్బందిని పెట్టారు. పరీక్షల పరిశీలకుడు, నిర్వహణ చీఫ్ మినహా మిగిలిన సిబ్బంది అందరూ ప్రైవేటు వ్యక్తులే ఉన్నారు. దీంతో పరీక్షల్లో కాపీయింగ్ విచ్చల విడిగా సాగింది.

ప్రయివేటు విద్యా సంస్థల సేవలు గుర్తించాలి

- ఏపీ ప్రయివేటు స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సుందరరావు

విజయనగరం అర్బన్ : విద్యరంగం అభివృద్ధిలో ప్రయివేటు విద్యా సంస్థలు చేస్తున్న సేవలను ప్రభుత్వాలు గుర్తించాలని ఏపీ ప్రయివేటు స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.సుందరరావు డిమాండ్ చేశారు. స్థానిక త్రిశూల్ రమణ స్కూల్‌లో సోమవారం నిర్వహించిన జిల్లా సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ డిమాండ్‌ల సాధనలో వచ్చిన జీఓల గురించి తొలుత సభ్యులకు వివరించారు. వాటినే సీడీల రూపంలో సభ్యులకు అందించారు. అనంతరం మాట్లాడుతూ విద్యారంగం అభివృద్ధిలో ప్రయివేటు విద్యా సంస్థల కృషి అమోఘమన్నారు. ఆరు మీటర్ల కంటే తక్కువ ఉన్న స్కూళ్లకు అగ్నిమాపక శాఖ నుంచి ఎన్‌ఓసీ తీసుకోవాల్సిన అవసరం లేదని, పాఠశాలల రెన్యువల్‌ను ఐదేళ్లకు పెంచాలని చేసిన విజ్ఞప్తి ఫలించిందని త్వరలోనే ఆదేశాలు వస్తాయని వివరించారు. ప్రభుత్వ కార్యాలయాలు ఈఎస్ఐ, పీఎఫ్ శాఖల నుంచి ఎదురవుతున్న సమస్యలకు వెసులుబాటు తీసుకొచ్చామని తెలిపారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి జి.శంకరావు, అదనపు కార్యదర్శి సీహెచ్.రాము, ఉపాధ్యక్షుడు ఎం.రామ్మోహన్, జిల్లా సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న సుందరరావు తదితరులు

సంఘం జిల్లా అధ్యక్షుడుగా 'త్రిశూల్ రమణ'

ప్రయివేటు పాఠశాలల జిల్లా సంఘం అధ్యక్షునిగా త్రిశూల్ రమణ ఎంపికైయ్యారు. ప్రధాన కార్యదర్శిగా ఏ.సూర్యతేజ, సహాయ కార్యదర్శిగా కె.జనార్ధనరావు, కోశాధికారిగా పివి.కృష్ణారావు, ఉపాధ్యక్షుడుగా ఎస్.దాలినాయుడు, సభ్యులుగా జి.తిరుపతిరావు, ఎం.ఉమామహేశ్వరరావు, పి.ధనంజయరావు ఎన్నికయ్యారు. ఈ మేరకు నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రయివేటు యాజమాన్యాల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

నూతన అంశాలు నేర్చుకోవచ్చు

డెంకాడ (నెల్లిమర్ల) : విద్యార్థులు శిక్షణలో ఎన్నో కొత్త అంశాలను నేర్చుకోవచ్చని ఎంవీజీఆర్ ఇంజినీరింగ్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ వైఎంసి.శేఖర్ తెలిపారు. సోమవారం చింతలవలస ఇంజినీరింగ్ కాలేజీ సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో అప్లికేషన్స్ ఆఫ్ మ్యాట్ ల్యాబ్ ఇన్ సివిల్ ఇంజినీరింగ్ అనే అంశంపై నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమం సోమవారం నుంచి ప్రారంభమైంది. ఈ సందర్భంగా వైఎంసి. శేఖర్, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రస్తుతం సివిల్ ఇంజినీరింగ్ కంపెనీ విద్యార్థులు ప్రొగ్రామింగ్ అండ్ కంప్యూటేషనల్ టూల్స్ మీద చాలా ఆధారపడుతున్నారన్నారు. ఎంటెక్, పీహెచ్‌డీ వంటి చదువుల్లో ఈ టూల్స్ చాలా ఉపయోగకరమన్నారు. ప్రస్తుతం గ్రాడ్యుయేషన్ సిలబస్‌లో ఇలాంటి కోర్స్ లేనందున విద్యార్థులకు శిక్షణ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అనంతరం కార్యాక్రమానికి సంబంధించిన సావనీర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సివిల్ విభాగం అధ్యాపకులు, వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

విధుల్లో చేరిన ఎక్సైజ్ డీసీ

విజయనగరం రూరల్: ప్రొహిబిషన్ ఆండ్ ఎక్సైజ్‌శాఖ డిప్యూటీ కమీషనర్ టి.నాగలక్ష్మి శనివారం విధుల్లో చేరారు. గత నెల 8 నుంచి వ్యక్తిగత సెలవుపై వెళ్లిన ఆమె ఈ నెల 26న విధుల్లో చేరారు. ఇప్పటివరకు ఇన్‌చార్జి డీసీగా విశాఖ ఏసీ ఎస్వీఎన్ బాబ్జీరావు విధులు నిర్వహించారు.

ఢిల్లీ ఉప ఎన్నిక ఫలితంపై ఆప్ హర్షం

విజయనగరం అర్బన్: ఢిల్లీలోని బావన నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో ఆమ్‌ఆద్మీపార్టీ అభ్యర్థి విజయం సాధించడంపై ఆ పార్టీ జిల్లా కమిటీ హర్షం ప్రకటించింది. ఈ మేరకు సోమవారం జిల్లా కార్యదర్శి కె.దయానంద్ ఒక ప్రకటన విడుదల చశారు. సమీప బీజేపీ అభ్యర్థి కంటే ఆప్ అభ్యర్థి రామ్‌చందర్‌కు 24 వేల ఓట్లు మెజార్టీ లభించడం ఆనందదాయకమన్నారు. ఢిల్లీని అభివృద్ధి చేసేందుకు ఆమ్‌ఆద్మీ నేత అరవింద్ కేజ్రీవాల్ చేస్తున్న కృషిని ప్రజలు గుర్తించినట్లు పేర్కొన్నారు.

టెండరు రానీయకుండా అడ్డుకున్నారు

విజయనగరం కంటోన్మెంట్: తాగునీటి పథకాల నిర్వహణ కాంట్రాక్టు టెండర్లలో టీడీపీ వారు సూచించినట్లుగా అధికారులు వ్యవహరించి కాంట్రాక్టును రాకుండా చేశారని టెండరుదారు వి. రాములు కలెక్టరేట్‌లో సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ ఏడాది తాగునీటి పథకాల టెండర్లు పిలిచారనీ, తాను ఈ టెండర్‌లో కోట్ చేసిన మొత్తానికి 28 శాతం తక్కువకు వేసినా తెలుగు దేశం పార్టీ నాయకుడికే కాంట్రాక్టు అప్పగించారని వాపోయారు. తాను దళితుడుని అయినందునే అగ్రవర్ణాల వారికి ఈ కాంట్రాక్టును ఉద్దేశ పూర్వకంగా ఇచ్చేశారని, వెంటనే చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

రుణ పత్రాలిచ్చారు.. నిధులు జమ కాలేదు

● గ్రీవెన్స్ సెల్‌లో మహిళల గోడు

విజయనగరం గంటస్తంభం: రుణ పత్రాలిచ్చారు... ఖాతాల్లోకి నిధులు జమకాలేదంటూ పలువురు మహిళలు కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌సెల్‌లో గోడు వినిపించారు. డీఆర్వో ఆర్.ఎస్.రాజ్‌కుమార్ వినతులు స్వీకరించారు. మొత్తం 85 అర్జీలు వచ్చాయి. బీసీ కార్పొరేషన్ నుంచి రుణాలు మంజూరు చేసినట్టు ఈ నెల 15న పత్రాలిచ్చారు.. ఇప్పటికీ ఖాతాల్లోకి డబ్బులు జమకాలేదని విజయనగరం పట్టణానికి చెందిన 23 మంది మహిళలు వాపోయారు. తాము శ్రీనివాస విశ్వబ్రహ్మణ, శ్రీనల్లమారమ్మతల్లి సంఘాలుగా ఏర్పడి రుణాల కోసం దరఖాస్తు చేశామన్నారు.

● వేపాడ మండలం బల్లంకిలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో అక్రమాలు జరిగాయని ఆ గ్రామానికి చెందిన కె.పి.నాయుడు, నాగళ్ల శౌరి, కె.సోమనాథం, జి.ముత్యాలనాయుడులు ఫిర్యాదు చేశారు. గ్రామానికి 520 మరగుదొడ్లు మంజూరయ్యాయి, వీటిలో 250 మరుగుదొడ్లు నిర్మించలేదన్నారు. పూర్తిస్థాయిలో నిర్మించినట్టు బల్లంకి సూరినాయుడు, జామి రమేష్ ఖాతాల్లో అధికారులు నిధులు జమచేశారని, దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.

● గ్రామంలో జరిగే అభివృద్ధి పనులకు రెవెన్యూ సహాయకుడు సహకరించడంలేదని గంట్యాడ మండలం చంద్రంపేట సర్పంచ్ చలుమూరి రమణమ్మ ఫిర్యాదు చేశారు. నరవలో ఏఎంజీకి ఆనుకుని ఉన్న చెరువు, చాకలిబందను ఆక్రమించారని, వెంటనే విచారణ చేసి చర్యలు తీసుకోవాలని గంట్యాడ మండలం నరవ గ్రామానికి చెందిన నరవ సన్యాసిరావు ఫిర్యాదు చేశారు.

లక్కిడాం గ్రామంలోని మద్యం దుకాణాన్ని రావివలస నాలుగు రోడ్ల జంక్షన్‌కు మార్చుతామంటున్నారని, వెంటనే నిలుపుదల చేయాలని కోరారు.

● కొండవెలగాడ గ్రామంలో తమకు కేటాయించిన భూమి అటవీ అధికారులు ఆక్రమించికున్నారని గజపతినగరానికి చెందిన రావాడ పాప ఫిర్యాదు చేశారు.

● మూడు చక్రాల సైకిళ్లను మంజూరు చేయాలని దివ్యాంగులు షేక్ రెహమాన్, నిమ్మకాయల నిర్మల, పటాన్ మోహబూబ్, బొల్ల సింహాచలం, ఎస్.పెంటం నాయుడులు వినతిపత్రం అందజేశారు.



వినతులు స్వీకరిస్తున్న డీఆర్వో రాజ్‌కుమార్

ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు



ఫిర్యాదులను స్వీకరిస్తున్న ఎస్పీ పాలరాజు

విజయనగరం టౌన్: ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని ఎస్పీ జి.పాలరాజు అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌సెల్‌లో 15 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ ఏడాది ఇప్పటివరకు 522 ఫిర్యాదులు స్వీకరించామని, వాటిలో 363 ఫిర్యాదులను పరిష్కరించామన్నారు. మరో 159 ఫిర్యాదులు పరిష్కార దశలో ఉన్నాయని ఎస్పీ తెలిపారు.

ఫిర్యాదుల్లో కొన్ని...

కూలి పనులు చేస్తూ జీవిస్తున్న తన భర్తను, తనను అత్త, ఆడపడుచులు వేధిస్తున్నారని డెంకాడ మండలం మోదవలసకు చెందిన సరోజిని ఎస్పీకి ఫిర్యాదు చేసింది. ఇంటిని ఖాళీ చేయాలంటూ బెదిరిస్తున్నారని ఫిర్యాదులో వివరించింది.

● పట్టణానికి చెందిన కృష్ణ శ్రీనివాస్ అనే వ్యక్తి దగ్గర రూ.11 లక్షలకు ఇంటిని కొనుగోలు చేశానని, రిజిస్ట్రేషన్ అనంతరం ఇన్‌కమ్ ట్యాక్సు రూపంలో రూ.30 వేలు వసూలు చేసి మోసం చేశారని ప్రకాశరావు ఫిర్యాదు చేశారు. దీనిపై ఎస్పీ మాట్లాడుతూ వినియోగదారుల కోర్టును ఆశ్రయించి న్యాయం పొందాలని కోరారు.

● విజయనగరం పట్టణానికి చెందిన అప్పలరాజు అనే వ్యక్తి కంప్యూటర్ ప్రాజెక్టు వర్కు అప్పగిస్తామని రూ.29.90 లక్షలు వసూలు చేశాడని, చేతబడి పేరుతో సుమారు 64 తులాల బంగారు ఆభరణాలను తీసుకుని మోసగించినట్టు నలుగులు మహిళలు ఎస్పీకి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి విచారణ జరపాలని డీఎస్పీని ఎస్పీ ఆదేశించారు.

● తన భర్త నుంచి సంక్రమించిన ఇంటిని కుమారుడు పేరున రాయాలని శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నట్టు పట్టణానికి చెందిన పద్మావతి ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

తూతూ మంత్రంగా...

❖ గ్రీవెన్స్‌సెల్‌కు హాజరుకాలేకపోయిన కలెక్టర్
❖ మధ్యలో వెళ్లిపోయిన ఐటీడీఏ పీవో



గ్రీవెన్సులో వినతులు అందజేస్తున్న అర్జీదారులు

పార్వతీపురం టౌన్: పార్వతీపురం ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌సెల్ తూతూ మంత్రంగా సాగింది. గ్రీవెన్స్‌సెల్‌కు కలెక్టర్ వివేక్‌యాదవ్ వస్తారని ప్రకటించినా రాలేదు. ఉల్లిభద్ర వద్ద జరిగే సంకల్ప సిద్ధి కార్యక్రమంలో పాల్గొనేందుకు కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజుతో కలిసి వెళ్లిపోయారు. ఆ కార్యక్రమం అయిన తర్వాత కలెక్టర్ వస్తారని అర్జీదారులు ఎదురుచూసి జేసీ-2కు వినుతులు అందజేసి వెనుదిరిగారు. మంత్రి వచ్చారన్న సమాచారంతో ఐటీడీఏ పీవో లక్ష్మీషా సైతం గ్రీవెన్స్‌సెల్ మధ్యలో లేచి వెళ్లిపోయారు. స్థానిక గిరిజన సంక్షేమ పాఠశాలలో అటెండర్ పోస్టు ఇప్పించాలంటూ మక్కువ మండలం యర్ర సామంతవలస గ్రామానికి చెందిన మర్రి సునీత, ఆటో మంజూరు చేయాలని జియ్యమ్మవలస మండలం శిఖబడి గ్రామానికి చెందిన బూర్జి శ్రీరాములు (ఎస్టీ), జియ్యమ్మవలస గ్రామానికి చెందిన చీడి ముత్తాలరావులు జేసీ-2కు విన్నవించారు. కొమరాడ మండలం వన్నాం పంచాయతీ పరిధి ఈదుల వలస గ్రామంలో సామాజిక భవనం నిర్మించాలని ఆ గ్రామస్తులు కోరారు. తాగునీటి ట్యాంకు, విద్యుత్ సదుపాయం కల్పించాలని పాచిపెంట మండలం గొట్టూరు పంచాయతీ జి.గొట్టూరు-2 గ్రామస్తులు ఎం. రాజు, తదితరులు వినతిపత్రాలు అందజేశారు. పిండిమిల్లు మంజూరు చేయాలని సాలూరు మండలం కురుకుటు పంచాయతీ దళాయి వలసగ్రామానికి చెందిన కె.నాగేశ్వరరావు విన్నవించారు. కార్యక్రమంలో ఏపీఓ వి.యస్ ప్రభాకరరావు, ఈఈ(టీడబ్ల్యూ) కేవీఎస్ఎన్ కుమార్, డీడీ (టీడబ్ల్యూ) వి.నారాయణుడు, ఎస్‌డీసీ ఎల్విన్‌పేట మనోరమ, పీహెచ్ఓ ఆర్‌వీవీ ప్రసాద్, డీవైడీఎంఅండ్‌హెచ్‌వో ఎం.ఎం.రవికుమార్‌రెడ్డి, పీఏఓ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

● విశాఖ రేంజ్ డీఐజీ సీహెచ్ శ్రీకాంత్
● గజపతినగరం పోలీస్ స్టేషన్ సందర్శన



గజపతినగరం పోలీస్ స్టేషన్‌ను పరిశీలిస్తున్న డీఐజీ శ్రీకాంత్

గజపతినగరం రూరల్: ఉత్తరాంధ్ర జిల్లాల్లో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు విశాఖరేంజ్ డీఐజీ సీహెచ్ శ్రీకాంత్ తెలిపారు. గజపతినగరం పోలీస్ స్టేషన్‌ను సోమవారం సందర్శించారు. రికార్డులు, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ విజయనగరం జిల్లాలో రోడ్డు ప్రమాదాలను ఎస్పీ పాలరాజు సహకారంతో నివారిస్తున్నామన్నారు. ప్రధాన కూడళ్లలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాలతో పర్యవేక్షిస్తున్నామన్నారు. జిల్లాలో 2014లో జరిగిన ఓహత్య కేసు, 2012లో ఏటీఎం కార్డులతో నగదు అపహరణ కేసుల దర్యాప్తు పూర్తికాలేదని, త్వరలో నిందితులను పట్టుకుంటామన్నారు. గిరిజన ప్రాంతాల్లో తక్కువ సమయంలో ఎక్కువ రోడ్లు వేయడం జరుగుతుందన్నారు. విశాఖ, ఒడిశాలో గంజాయి సాగును అడ్డుకుంటామన్నారు. ప్రస్తుతం మావోయిస్టుల ప్రభావం లేదన్నారు. గత అక్టోబర్ నెలలో వారి క్యాడర్‌ను కోల్పోయారని, వారి ఉనికిని చాటుకోవడానికి విశాఖపట్నం సుల్తాన్ గిరి ప్రాంతంలో వారు కనిపిస్తున్నట్టు సమాచారం అందిందని, వారిపై నిఘా పెట్టామన్నారు. పోలీస్ స్టేషన్లలో పోలీస్ క్వార్టర్స్ నిర్మాణం కోసం డీజీపీ నిధులు కేటాయిస్తారని చెప్పారు.

కంచె ఏర్పాటు చేయండి...

గజపతినగరం పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన స్థలం కొంత కబ్జా అయినట్టు డీఐజీ గుర్తించారు. కలెక్టర్‌కు సమాచారాన్ని తెలియజేసి స్థలం చుట్టూ హద్దులు వేయించాలని ఎస్ఐ పి.వరప్రసాద్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో విజయనగరం ఎస్పీ జి.పాలరాజు, బొబ్బిలి డీఎస్పీ సౌమ్యలత, సీఐ లీలారావు, ఎస్ఐ పి.వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు జిల్లా జట్లు ఎంపిక

● అయోధ్యామైదానంలో కబడ్డీ, యోగా, తైక్వాండో జట్ల ఎంపిక పూర్తి



యోగా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

విజయనగరం మున్సిపాలిటీ: రాష్ట్ర స్థాయిలో జరగనున్న స్కూల్ గేమ్స్ క్రీడా పోటీల్లో పాల్గొనే జిల్లా క్రీడాకారుల ఎంపిక పోటీలు సోమవారం స్థానిక ఆయోధ్యామైదానంలో ఉత్సాహంగా సాగాయి. జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి కేవీ ప్రభావతి ఆధ్వర్యంలో కబడ్డీ, యోగా, తైక్వాండో క్రీడాంశాలకు నిర్వహించిన ఎంపికల్లో జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. కబడ్డీ అండర్-14, యోగా, తైక్వాండో క్రీడాంశాల్లో అండర్-14, 17 విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు జిల్లా జట్లలో స్థానం కల్పించారు. ఎంపికైన క్రీడాకారులు త్వరలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించనున్నట్టు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి కేవీ ప్రభావతి తెలిపారు. ఎంపిక పోటీలను వ్యాయామ ఉపాధ్యాయులు కమలనాభరావు, బాలకృష్ణ, గోపాల్, ఎన్.సూర్యనారాయణ, శివ, శ్రీను, తిరుపతిరావు, ఆదిలక్ష్మి తదితరులు పర్యవేక్షించారు.

రెండంకెల వృద్ధి సాధించడమే లక్ష్యం



సంకల్ప సిద్ధి ప్రతిజ్ఞ చేస్తున్న కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజు, అధికారులు

గరుగుబిల్లి: వ్యవసాయ రంగంలో రెండెంకెల వృద్ధి సాధించడమే సంకల్ప సిద్ధి కార్యక్రమ లక్ష్యమని కేంద్ర విమానయాన శాఖామంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు అన్నారు. గరుగుబిల్లి మండలం ఉల్లిభద్ర గ్రామ సమీపంలోని డాక్టర్ వైఎస్సార్ ఉద్యానవన కళాశాలలో సోమవారం నిర్వహించిన 'సంకల్ప సిద్ధి' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. లక్ష్యాల సాధనకు ఉద్యానవన, ఆచార్య ఎన్‌జీరంగ వ్యవసాయ విశ్వవిద్యాలయం, కృషివిజ్ఞాన కేంద్రం రస్తాకుంటుబాయి శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు కృషిచేయాలని కోరారు. సంకల్ప సిద్ధి కార్యక్రమంలో స్వచ్ఛభారత్, దారిద్ర్య రహిత, అవినీతి రహిత, ఉగ్రవాద రహిత, మతతత్వ రహిత, కుల రహిత పాలన అందుతుం దన్నారు. ఉత్పత్తిలో వృద్ధి, ఇన్‌పుట్ ప్రభావిత ఉపయోగాలు, ఉత్పత్తి తరువాత నష్టం తగ్గించే మార్గం, విలువ ఆధారిత వృద్ధి, నూతన మార్కెటింగ్‌తో అధిక ఆదాయం, వ్యవసాయ రంగంలో ఒడిదుడుకుల నివారణ, అనుబంధ రంగాల బలోపేతం తదితర సూత్రాలను అమలు చేసేందుకు సంకల్పం చేసినట్టు వెల్లడించారు. నేల ఆరోగ్యంగా ఉన్నప్పుడే నాణ్యమైన ఉత్పత్తులు వస్తాయన్నారు. కలెక్టర్ వివేక్‌యాదవ్ మాట్లాడుతూ భూసారపరీక్షలకు ఆధారంగా ఎరువులను వినియోగించాలన్నారు. కార్యక్రమంలో పార్వతీపురం ఎమ్మెల్యే బి. చిరంజీవులు, ఎమ్మెల్సీ డి.జగదీష్, పార్వతీపురం మున్సిపల్ చైర్‌పర్సన్ డి.శ్రీదేవి, ఐటీడీఏ పీఓ లక్ష్మీషా, ఆర్డీవో బి. సుదర్శనదొర, జేడీ లీలావతి, ఉద్యానవన కళాశాల అసోసియేట్ డీన్ బి.ప్రసన్నకుమార్, కేవీకే అసోసియేట్ డైరెక్టర్ జి.జోగినాయుడు(చింతపల్లి), ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎం.ఎస్ చైతన్యకుమారి, మహిళా కమిషనర్ కొయ్యాన శ్రీవాణి, ఎంపీపీ జి.ఉషాసరస్వతి పాల్గొన్నారు.

యువతిపై లైంగికదాడి

విజయనగరం టౌన్: పట్టణంలోని బీసీ కాలనీలో నివాసముంటున్న 20 ఏళ్ల యువతిపై లైంగికదాడి జరిగింది. దీనికి సంబంధించి రూరల్ ఎస్సై ఎస్ఎస్.నాయుడు సోమవారం అందించిన వివరాలిలా ఉన్నాయి. స్థానిక వీటీ అగ్రహారం బీసీ కాలనీలో నివాసముంటున్న ఓ మానసిక వికలాంగు రాలిపై అదేవీధికి చెందిన 43 ఏళ్ల వ్యక్తి అత్యాచారయత్నం చేశాడు. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సేవలతోనే గుర్తింపు

విజయనగరం రూరల్: ఉత్తమ సేవలతోనే తగిన గుర్తింపు లభిస్తుందని కోరుకొండ సైనిక పాఠశాల ప్రిన్సిపల్, కల్నల్ రుద్రాక్షఅత్రి అన్నారు. కోరుకొండ సైనిక పాఠశాల వైద్యాధికారిగా పనిచేస్తున్న పీఎస్ శివశంకర్ స్వచ్ఛంద పదవీ విరమణ సందర్భంగా సోమవారం వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రుద్రాక్షఅత్రి మాట్లాడుతూ, శివశంకర్ 25 ఏళ్లగా ఉత్తమ సేవలు అందించి పాఠశాలకు వన్నె తెచ్చారని కొనియాడారు. పదవీ విరమణ చేసిన డాక్టర్ శివశంకర్ మాట్లాడుతూ, సహకరించిన సిబ్బందికి రుణపడి ఉంటానని తెలిపారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం నేడు

విజయనగరం మున్సిపాలిటీ: విద్యుత్ లైన్‌ల మార్పు పనుల్లో భాగంగా మంగళవారం విజయనగరం పట్టణంలోని పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీఈపీడీసీఎల్ విజయనగరం డీఈ జి.ప్రసాద్ తెలిపారు. ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 4 వరకు కోట జంక్షన్, లక్ష్మపందిరివీధి, సింహచలం మేడ, ఎస్‌బీఐ ఫోర్ట్ ఏరియా, టీటీడీ కళ్యాణ మండపం ప్రాంతాలకు సరఫరా ఉండదని పేర్కొన్నారు. పట్టణంలో చేపడుతున్న రహదారి విస్తరణ పనుల్లో భాగంగా నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

పొట్నూరుకు సత్కారం

విజయనగరం కంటోన్మెంట్: బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య బీసీ ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు, జిల్లా వాసి పొట్నూరు భాస్కరరావును సత్కరించారు. ఇటీవల గుంటూరులో నిర్వహించిన బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర స్థాయి సమావేశంలో బీసీల సమస్యల కోసం పోరాడడం, వారిని చైతన్యపరిచే చర్యలు తీసుకోవడంలో ముందుంటున్న భాస్కరరావును దుశ్శాలువ, మెమొంటోలతో కృష్ణయ్య సన్మానించారు. కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షుడు ముద్దాడ మధు, రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు, తదితరులు పాల్గొన్నారు.

అలరించిన అన్నమయ్య పదార్చన

విజయనగరం రూరల్: వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం రామనారాయణంలో సోమవారం సాయంత్రం కళ్లేపల్లి హారిక, స్నిగ్ధ, లలితకుమారిచే ఏర్పాటు చేసిన అన్నమయ్య పదార్చన కార్యక్రమం భక్తులను అలరించింది. కార్యక్రమంలో అన్నమయ్య కీర్తనలు ఏమని స్తుతియించవచ్చు, నువ్వి నువ్వి నువ్వాలమ్మా, కొండలలో నెల కొన్న కోనేటి రాయుడు వీడు, భావములోన భాగ్యములోన, పిల్లన గ్రోవి, విశ్వరూపమిదివో, ముద్దుల మోమున, తదితర కీర్తనలు ఆద్యంతం భక్తి పారవశ్యాన్ని కలిగించాయి.

సీపీఎస్ రద్దు కోరుతూ ధర్నా నేడు

విజయనగరం అర్బన్: కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను (సీపీఎస్) రద్దు చేయాలని కోరుతూ మంగళవారం స్థానిక కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టనున్నట్లు రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్‌టీయూ) జిల్లా కమిటీ అధ్యక్షుడు జోగారావు, ప్రధాన కార్యదర్శి డి. శ్యామ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చేపడుతున్న కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

సమస్యలు పరిష్కరించాలి

విజయనగరంపూల్‌బాగ్: మధ్యాహ్న భోజన పథకంలో సేవలందిస్తున్న ఎండీఎం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండీఎం యూనియన్ జిల్లా కార్యదర్శి పెంకి లక్ష్మి మాట్లాడుతూ, ఏకీకృత వంటల పథకాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు.

'ఫిజిక్స్ స్కిల్ టెస్ట్'కు విశేష స్పందన



'ఫిజిక్స్ స్కిల్ టెస్ట్'లో పాల్గొన్న విద్యార్థులు

విజయనగరం అర్బన్: పాఠశాల, కళాశాల స్థాయి విద్యార్థులకు జాతీయ అన్వేషిక భౌతికశాస్త్ర ప్రయోగ నైపుణ్యతపై సోమవారం స్థానిక మహారాజా అటానమస్ కళాశాలలో నిర్వహించిన 'నేషనల్ ఎక్స్‌పెరిమెంటల్ స్కిల్ టెస్ట్ (నెస్ట్)'లకు విశేష స్పందన లభించింది. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ (ఐపీటీ) అన్వేషిక ఆధ్వర్యంలో ప్రాంతీయ స్థాయిలో నిర్వహించిన ఈ పోటీలో 151 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాల స్థాయి నుంచి 11 మందిని, కళాశాల స్థాయి నుంచి 6 గురిని ఎంపిక చేస్తామని ఐపీటీ రాష్ట్ర కార్యదర్శి జె.చంద్రశేఖర్ తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మహారాజా అటానమస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జపే కల్యాణి, కళాశాల భౌతిక శాస్త్ర విభాగాధిపతి పద్మావతి హాజరయ్యారు. కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు పి.సత్యన్నారాయణ, జి.ఆనంద్, వీవీ లక్ష్మి, జి.శ్రీనివాసరావు, చిన్నంనాయుడు, విద్యాసంస్థల నుంచి ఉపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట

- ఎమ్మెల్యే మీసాల గీత



వసతిగృహాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గీత

విజయనగరం రూరల్: ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని విజయనగరం ఎమ్మెల్యే మీసాల గీత అన్నారు. విజయనగరం మండలం శివారు కరకవలస గ్రామం వద్ద బీసీ బాలుర వసతి గృహాన్ని సోమవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పేద విద్యార్థులకు వసతి గృహం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల నుంచి వచ్చిన విద్యార్థులకు వసతిగృహంలో సీట్లు దొరక్క ఇబ్బందులు పడుతున్నారని, దీనిని అధిగమించేందుకు మూడు వందల మంది విద్యార్థులకు సరిపడే విధంగా వసతిగృహం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కేంద్ర, రాష్ట్ర మంత్రులు అశోక్‌గజపతిరాజు, సుజయ్‌కృష్ణ రంగారావు, అచ్చెన్నాయుడు, గంటా శ్రీనివాసరావుల సహకారంతో మరిన్ని సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వసతిగృహ సంక్షేమాధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల పట్ల నిర్లక్ష్యం తగదు

- ఏపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు అప్పలరాజు దొర



విలేకర్లతో మాట్లాడుతున్న అప్పలరాజుదొర

విజయనగరం పూల్‌బాగ్: అధికారులు గిరిజనుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, దీని వల్ల భూ కబ్జా జరుగుతోందని ఏపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు అప్పలరాజు దొర ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ వద్ద ఆయన విలేకరులతో మాట్లాడుతూ, గుర్ల మండలంలోని కొండగండ్రేడు, పకీరు కిత్తలి గ్రామ గిరిజనుల భూముల సర్వే విషయంపై తహసీల్దార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. భూమి సర్వే చేసి తక్షణమే గిరిజనులకు అప్పజెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కొండగండ్రేడు, పకీరు కిత్తలి గ్రామ గిరిజనులు పాల్గొన్నారు.

ఘనంగా 'తెలుగు భాషా దినోత్సవం'

విజయనగరం అర్బన్: పట్టణంలోని ఎయిమ్ స్కూల్లో సోమవారం 'తెలుగు భాషా దినోత్సవం' ఘనంగా నిర్వహించారు. తొలుత తెలుగుతల్లి చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి తెలుగుతల్లి గీతాన్ని ఆలాపించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు నిర్వహించిన వివిధ కళాంశాల ప్రదర్శనలు, తెలుగు పద్యాల తోరణం, అంత్యాక్షరి వంటి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. 'తెలుగు మనది – వెలుగు మనది – తేనెలొలుకు భాష మనది' అనే నినాదాలు చార్టుల ద్వారా ప్రదర్శించారు. కార్యక్రమంలో స్కూల్ సంచాలకుడు ఆనంద్‌కుమార్, ఏఓ సీహెచ్ బాలాజీ, ప్రధానోపాధ్యాయుడు సూర్యారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్లకార్డులు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

గ్రీవెన్స్‌కు స్పందన కరువు

విజయనగరం రూరల్: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌సెల్‌కు స్పందన కరువైంది. తహసీల్దార్ తాడ్డి గోవిందరావు ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రీవెన్స్ సెల్‌లో మండల శాఖ అధికారులు పాల్గొన్నా.. ప్రజలెవ్వరూ రాకపోవడంతో మధ్యాహ్నం ఒంటి గంటకు ముగించారు. అనంతరం గ్రామ రెవెన్యూ అధికారులతో తహసీల్దార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. రైతులు భూసమస్యలపై దరఖాస్తులు అందిస్తే సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌డీటీ ప్రభాకరరావు, మండల శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం తగదు

విజయనగరం మున్సిపాలిటీ: ప్రభుత్వం దివ్యాంగుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని దివ్యాంగుల హక్కుల పోరాట సమితి గౌరవాధ్యక్షుడు మామిడి అప్పలనాయుడు అన్నారు. సోమవారం స్థానిక చాంబర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దివ్యాంగుల చట్టాన్ని అమలు చేయాల్సి ఉన్నా ఎవ్వరూ పట్టించుకోకపోవడం దారుణమన్నారు. అర్హులకు పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. దివ్యాంగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో పాటు, జిల్లా కేంద్రంలో దివ్యాంగుల హక్కుల పోరాట సమితికి స్థలం కేటాయించి భవన నిర్మాణం చేపట్టాలన్నారు. సమావేశంలో సమితి సభ్యులు ఎల్.బాబు, తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య సమస్య ఉండకూడదు..

విజయనగరం రూరల్: గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ పట్ల పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీఓ ఎం.శ్రీరామ్మూర్తి ఆదేశించారు. సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, చిన్నపాటి వర్షాలతో గ్రామాల్లో వ్యర్థాలు కుళ్లి పారిశుద్ధ్య సమస్య ఏర్పడుతోందన్నారు. వీధుల్లో చెత్త లేకుండా చూడాలని, గ్రామస్తులకు పారిశుద్ధ్య నిర్వహణపై అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేయడానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఈఓపీఆర్‌డీ ఐవీ లక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల విజయంపై సంబరాలు

విజయనగరం కంటోన్మెంట్: నంద్యాల శాసనసభ స్థానానికి జరిగిన ఉప ఎన్నిక ఫలితాల్లో టీడీపీ విజయం సాధించడంతో సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో సంబరాలు జరుపుకున్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు మహంతి చిన్నంనాయుడు ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి ఐవీపీ రాజు, తదితరులు బాణసంచా కాల్చి సంబరాలు చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు.

స్టెతస్కోప్‌లో శబ్దం పెద్దగా వినిపించడానికి కారణం?



డా. శెట్టెం ఆంజనేయులు
సబ్జెక్టు నిపుణులు

జనరల్ స్టడీస్
ఫిజిక్స్
ప్రత్యేకం



మాదిరి ప్రశ్నలు

1. ఆల్‌ఫ్రెడ్ నోబెల్ కింది వాటిలో ఏ ఆవిష్కరణలో భాగస్వామి?
   1) కాస్మిక్ కిరణాలు 2) డైనమైట్
   3) డైనమో 4) పెన్సిలిన్
2. భూ స్థిరమైన ఉపగ్రహ పరిభ్రమణ కాలం ఎంత?
   1) 365 రోజులు 2) 30 రోజులు
   3) ఒక రోజు 4) 12 గంటలు
3. 'గ్రీన్ హౌస్ ప్రభావం' ఏర్పడటానికి కారణం?
   1) కింది వాతావరణం చల్లబడటం
   2) ఉపరితల వాతావరణం వేడెక్కడం
   3) ఉపరితల వాతావరణం చల్లబడటం
   4) కింది వాతావరణం వేడెక్కడం
4. జడత్వం ఏ భౌతికరాశి ధర్మం?
   1) బలం 2) గాఢత
   3) ద్రవ్యరాశి 4) ఘనపరిమాణం
5. కణాల వ్యవస్థపై బాహ్య బలాలు పనిచేయకపోతే, ఆ వ్యవస్థ ద్రవ్యరాశి కేంద్రం..?
   1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
   3) శూన్యంగా ఉంటుంది
   4) స్థిరంగా ఉంటుంది
6. కంప్యూటర్లలోని సమాకలన(integrated circuit) వలయాల్లో ఉపయోగించే మూలకం ఏది?
   1) ఇనుము 2) మెగ్నీషియం
   3) అల్యూమినియం 4) సిలికాన్
7. 'దృశా తంతువులు' (Optical fiberes) కింది వాటిలో ఏ సూత్రంతో పనిచేస్తాయి?
   1) వక్రీభవనం
   2) సంపూర్ణాంతర పరావర్తనం
   3) వికిరణం 4) వివర్తనం
8. 'కాస్మాలజీ' దేనికి సంబంధించిన అధ్యయనం?
   1) చర్మ సౌందర్య సాధన ద్రవ్యాలు
   2) విశ్వం 3) నేరం
   4) రాత ప్రతులు
9. ఘర్షణ..?
   1) గతి త్వరణాన్ని పెంచుతుంది
   2) కదిలే సమూహాన్ని పూర్తిగా ఆపుతుంది
   3) గతి వేగాన్ని తగ్గిస్తుంది
   4) గతిపై ఎలాంటి ప్రభావం చూపదు
10. ఒక ఖగోళ శాస్త్రవేత్త చంద్రుడిపై నుంచి ఆకాశాన్ని చూస్తే అది ఏ రంగులో కనిపిస్తుంది?
   1) ఎరుపు 2) నలుపు
   3) నీలం 4) తెలుపు
11. 'డయోడ్'(Diode) ఉపయోగం ఏమిటి?
   1) ధన ఆవేశాన్ని రుణావేశంగా మారుస్తుంది
   2) విద్యుద్విశ్లేణకు (Electrolysis)
   3) ఏకాంతర విద్యుత్‌ను (AC)ను ఏకముఖ విద్యుత్‌గా (DC) మారుస్తుంది
   4) విద్యుత్ ఉత్పత్తి చేయడానికి
12. 'న్యూక్లియర్ బాంబ్'లో ట్రిగ్గర్‌గా ఉపయోగించేది ఏది?
   1) క్రిట్రాన్ 2) MOSFET
   3) ఘనస్థితి రిలే 4) సాలినాయిడ్
13. వజ్రం దేని రూపాంతరం?
   1) సిలికాన్ 2) కార్బన్
   3) హైడ్రోజన్ 4) సోడియం
14. శిలలు, ఖనిజాల్లో ఎక్కువ భాగం ఉండే మూలకం ఏది?
   1) ఇనుము 2) కార్బన్
   3) సిలికాన్ 4) సోడియం
15. కండరాల నొప్పులు, పక్షవాతం వ్యాధుల చికిత్సలో ఉపయోగించే వికిరణం?
   1) అతినీలలోహిత కిరణాలు
   2) మైక్రో తరంగాలు
   3) పరారుణ వికిరణం
   4) రేడియో పౌనఃపున్య వికిరణాలు
16. డయాలిసిస్, రక్త మార్పిడికి ఉపయోగించే నాళికలను ఏ పదార్థంతో చేస్తారు?
   1) పాలి ఇథిలిన్ 2) పాలి సిలికాన్
   3) పాలి వినైల్ క్లోరైడ్
   4) పాలి బ్యుటెన్
17. 'గన్ కాటన్'గా పిలిచే శక్తిమంతమైన విస్ఫోటనకారి ఏది?
   1) పొటాషియం క్లోరైడ్
   2) సెల్యూలోజ్ నైట్రేట్
   3) పొటాషియం నైట్రేట్
   4) సెల్యూలోజ్ అసిటేట్
18. బావి నుంచి నీటి బకెట్‌ను తీస్తున్నప్పుడు, బకెట్ గురించి ఏం అనుకుంటాం?
   1) నీటి పై భాగంలో బకెట్ తేలికగా ఉన్నట్లు
   2) నీటి పై భాగంలో బకెట్ బరువుగా ఉన్నట్లు
   3) నీటి నుంచి బయటకు వస్తున్నప్పుడు సాంద్రత తగ్గినట్లు
   4) నీటి నుంచి బయటకు వస్తున్నప్పుడు ద్రవ్యరాశి పెరిగినట్లు
19. 'గాలిలో ఎగురుతున్న పక్షి' న్యూటన్ ఎన్నో సూత్రానికి ఉదాహరణ?
   1) 1 2) 2 3) 3 4) 2, 3
20. ఆటోమొబైల్స్‌లో హైడ్రాలిక్ బ్రేక్‌లు వేసే విధానం దేని ప్రత్యక్ష అనువర్తనం?
   1) బెర్నౌలీ సిద్ధాతం
   2) టోరిసెల్లియన్ సిద్ధాంతం
   3) పాస్కల్ సూత్రం
   4) ఆర్కిమెడిస్ సూత్రం
21. సోనోగ్రఫీలో ఉపయోగించే తరంగాలు?
   1) మైక్రో తరంగాలు
   2) పరారుణ తరంగాలు
   3) శబ్ద తరంగాలు
   4) అతిధ్వని తరంగాలు
22. డాక్టర్ స్టెతస్కోప్‌లో శబ్దం పెద్దగా వినిపించడానికి కారణం?
   1) అనునాద శబ్దం
   2) సంపోషక వ్యతికరణం
   3) తరంగాల అధ్యారోపణ సిద్ధాంతం
   4) శబ్ద పరావర్తనం
23. ఎరుపు గాజు పలక నుంచి ఒక పుస్తకం అట్టను చూసినప్పుడు అది ఎరుపుగా కనిపిస్తే, వాస్తవానికి దాని రంగు?
   1) ఎరుపు 2) తెలుపు
   3) ఆకుపచ్చ 4) ఎరుపు లేదా తెలుపు
24. రేడియో ద్వారా మనం వింటున్న తరంగాలు ఏవి?
   1) అనుదైర్ఘ్య తరంగాలు
   2) తిర్యక్ తరంగాలు 3) స్థిర తరంగాలు
   4) అనుదైర్ఘ్య, పురోగామి తరంగాలు

సమాధానాలు

1) 2	2) 3	3) 4	4) 3	5) 4
6) 4	7) 2	8) 2	9) 3	10) 2
11) 3	12) 1	13) 2	14) 3	15) 3
16) 2	17) 2	18) 2	19) 3	20) 3
21) 4	22) 4	23) 4	24) 4	

Use Euclid's division algorithm to find..



యార్లగడ్డ వనంరాజు
స్కూల్ అసిస్టెంట్, జీహెచ్ఎస్, నందికొట్కూరు

పదో తరగతి
మ్యాథమెటిక్స్ (ఇం.మీ.)
ప్రత్యేకం

Real Numbers

Euclid's Divisadfion Lemma

Let 'a' and 'b' any two positive integers. Then there exist two unique whole numbers q, r such that

$a = bq + r, o \leq r \leq b$

Here 'a' is called the dividend, b is called the divisor, q is called the quotient, r is called the remainder.

Alternatively

Dividend = Divisor × Quotient + Remainder

1. Use Euclid's division algorithm to find the HCF of 135, 225.

Sol: Given numbers are 135, 225.

Start with the larger integer, that is 225.

Apply the division lemma to 225, 135, $225 = 135 \times 1 + 90$

Since the remainder $90 \neq 0$, we apply the division lemma to 135 and 90, to get $135 = 90 \times 1 + 45$

We consider the new divisor 90, the new remainder 45, apply the division lemma to get $90 = 45 \times 2 + 0$

The remainder has now become zero, so our procedure stops.

Since the divisor at this stage is 45.

∴ The HCF of 225, 135 is 45.

2. Use Euclid's division lemma to show that the square of any positive integer is of the form 3m or 3m+1 for some integer m.

Sol: Let 'a' be any positive integer.

We apply the division lemma with a, b= 3

Since $o \leq r < 3$, the possible remainders are 0, 1, 2. i.e. 'a' can be 3p or 3p+1 or 3p+2, where 'p' is the quotient. Now$(3p)^2 = 9p^2 = 3(3p^2)$

Which can be written in the form 3m

Again $(3p+1)^2 = 9p^2 + 6p+1 = 3(3p^2+2p)+1$

Which can be written in the form 3m+1.

Lastly $(3p+2)^2 = 9p^2 + 12p + 4$

$= (9p^2 + 12p + 3) + 1$

$= 3(3p^2 + 4p + 1) + 1$

Which can be written in the form 3m+1.

∴ The square of any positive integer is either of the form 3m or 3m+1 for some integer m.

Model Problems

- Use Euclid's division algorithm to find the HCF of 1651, 2032.
- Show that any positive odd integer is of the form 4q+1 or 4q+3, where q is some integer.
- Use Euclid's division lemma to show that the cube of any positive integer is of the form 9m, 9m+1 or 9m+8.
- Using Euclid's division algorithm find whether the pair of numbers 847, 2160 are coprime or not.

The Fundamental Theorem of Arithmetic

Every composite number can be expressed (Factored) as a product of primes, this factorization is unique, apart from the order in which the prime factors occur.

In general, given a composite number *x*, we factorize it as $x = p_1p_2...p_n$, where $p_1, p_2, ... p_n$ are primes and written in ascending order. i.e. $p_1 \leq p_2 \leq ... \leq p_n$

Ex: $156 = 2 \times 2 \times 3 \times 13$

$= 2^2 \times 3^1 \times 13^1$

$3825 = 3 \times 3 \times 5 \times 5 \times 17$

$= 3^2 \times 5^2 \times 17$

1. Express each of the following number as a product of its prime factors.

i) 5005 ii) 7429 *(Communication)*

Sol: i) $5005 = 5 \times 7 \times 11 \times 13$

ii) $7429 = 17 \times 19 \times 23$

2. Check whether 6^n can end with the digit '0' for any natural numbers n. *(Reasoning proof)*

Sol: n is any natural number.

If n = 1, then $6^n = 6^1 = 6$


If n = 2, then $6^n = 6^2 = 36$

If n = 3, then $6^n = 6^3 = 216$ ....

From the above, we can say that 6^n can be end with 6 only.

∴ For any natural number n, 6n cannot end with the digit '0'.

3. Find the value of x, y, z in the given factor tree



(Visualization & Representation)

Sol: From the factor tree.

$z = 5 \times 7 = 35$

$y = 2 \times z = 2 \times 35 = 70$

$x = 2 \times y = 2 \times 70 = 140.$

How many persons live between..



Y. Arunveera Kumar
Subject Expert
IACE, Nellore

MODEL QUESTIONS

Directions (Q.No.1-5): Study the following information carefully and answer the questions given below:

Seven persons namely P, Q, R, S, T, U and V are planning to go for vacation in different months i.e. July, May, August, September, June, February and December, but not necessarily in the same order also each of them want to see different-different temples of India i.e. Akshardham, Somnath temple, Shiridi temple, Trimbakeshwar temple, Konark Sun temple, Kapaleeshwarar temple and Simhachalam temple, but not necessarily in the same order. All persons are arranged in an order from top to bottom.

There are two persons sit between the person who wants to see Konark Sun temple and the one who is immediate above the one, who is planning to go on December. The person, who is planning to go on December, is not immediate above the person, who is planning to go on May. Four persons sit between R and S. Neither V nor T is planning to go on December and May. The person who wants to see Somnath temple is planning to go on June. The person, who wants to see Kapaleeshwarar temple is is above the person, who wants to see Trimbakeshwar temple (but not immediate above). Q sits below R and one person sits between Q and U. Only One person sits between the person, who wants to see Akshardham and the person, who wants to see Konark Sun temple, who is planning to go on July. There are three person sit between the one who is planning to go on June and V. The person, who wants to see Shiridi temple is planning to go on May and sits immediate above the person, who wants to see Konark Sun temple. U wants to see Kapaleeshwarar temple and he is not planning to go on August and September. V is planning to go on September and he does not want to see Akshardham. Two persons sit between U and T. T does not want to see that location, which is immediate below the person, who is planning to go on July.

1. How many persons are between the person, who is planning to go on July and the person, who wants to see Trimbakeshwar temple?
a) Five b) Four c) Two
d) None e) Three

2. Who among the following persons is immediate above the person, who wants to see Akshardham?
a) T b) R c) S
d) Q e) None of these





3. Which of the following location P wants to see?
a) Akshardham
b) Kapaleeshwarar temple
c) Konark Sun temple
d) Trimbakeshwar temple
e) None of these

4. Four of the following five are alike in a certain way and hence they form a group. Which one of the following does not belong to that group?
a) Trimbakeshwar temple
b) June c) U d) T
e) Shiridi temple

5. The person, who wants to see Simhachalam temple, is planning to go on which of the following month?
a) August b) February
c) July d) September
e) None of these

Directions (Q.No. 6 - 7): In each group of questions below are three/four/ five set of statements followed by two conclusions. You have to choose the correct set of statements that does logically satisfies given conclusions separately. Assume the given statements to be true even if they seem to be at variance from commonly known facts.

6. ***Statements:***
1: No L is B. No B is a C. Some C are P.
2: All L are B. All B are C. No C is P.
3: All L are B. No B is a C. Some C are P.
4: All L are B. No B is a C. No C is P.
5: All L are B. All B are C. Some C are P.
Conclusions:
I: No L is a C II: Some P is C.
a) Only Statements 1 and statement 2
b) Only Statement 2
c) Only Statement 3
d) Only Statement 4
e) Only Statement 5

7. ***Statements:***
1: All Debug are copy. All copies are Bugs. No copy is Virus. No Virus is computer.
2: Some Debugs are copy. All copies are Bugs. Some copies are Virus. All Viruses are computer.
3: All Debugs are copy. All copies are Bugs. No copy is computer. All Viruses are Bugs
4: All Debugs are copy. All copies are Bugs. No Virus is copy. Some Viruses are Computers
5: Some Debugs are copy. All copies are Bugs. No copy is Computer. Some Viruses are Computers.
Conclusions:
I: Some Viruses are Debug is a possibility.
II: Some Bugs are not Computers
a) Only Statements 1 and statement 2
b) Only Statements 2 and statement 3
c) Only Statements 3 and statement 5
d) Only Statements 4 and statement 5
e) Only Statement 5

Directions (Q.No. 8-10): In the questions below are given some conclusions followed by five set of statements. You have to choose the correct set of statements that logically satisfies given conclusions definitely. Assume the given statements to be true even if they seem to be at variance from commonly known facts.

8. ***Conclusions:***
I: Some T is R. II: Some U is P.
Statements:
a) Some Q is P. All Q is R. No S is Q. All S is T. Some S is U.
b) Some R is P. All R is Q. No S is R. Some S is T. All T is U.
c) All S is Q. Some P is S. No S is R. Some R is T. All T is U.
d) All U is Q. All P is U. No U is R. Some R is S. All S is T.
e) None of these.

9. ***Conclusions:***
All F are G. Some C is Q
Statements:
a) All F is R. Some G is Q. All R is G. All Q is C. No Q is S.
b) All F is R. Some G is C. No R is G. Some Q is G. All Q is S.
c) All F is E. Some G is Q. All E is G. All S is Q. No C is G.
d) Some S is F. All G is E. No F is C. All E is F. Some Q is C.
e) None of these.

10. ***Conclusions:***
I: Some B is E. II: No E is F.
Statements:
a) All B is D. Some A is C. All C is D. No D is E. All B is F.
b) Some A is F. All F is C. No C is D. Some B is C. All E is B.
c) All F is C. Some A is E. All E is B. No D is B. Some D is F.
d) Some A is D. All D is F. No F is E. Some E is C. All C is B.
e) None of these.

Directions (Q.No.11-15): Study the following information carefully and answer the below questions.

Eight persons A, B, C, D, E, F, G and H live in an 8 storeyed building. They have different professions engineer, lawyer, teacher, doctor, chef, banker, businessman and manager not necessarily in the same order. The floors are numbered 1-8 from bottom to top.

The banker lives just above B who lives at a gap of 4 floors from the manager. Not more than 2 persons live above the manager.

G lives 2 floors below the manager's floor. G and the doctor live at a gap of 3 floors. F lives at a gap of 2 floors from the doctor. E is the engineer and lives just below C. A lives 3 floors above D. The businessman lives just above the lawyer who lives at a gap of one floor from the teacher. B is not the teacher and D is not the lawyer.

11. On which of the following floors does the engineer live?
a) Floor 7 b) Floor 6 c) Floor 3
d) Floor 2 e) Floor 1

12. Who among the following is the chef?
a) D b) B c) A
d) C e) H

13. How many persons live between H and the Lawyer?
a) One b) Two c) Three
d) Four e) More than four

14. Who among the following lives just above the doctor?
a) Teacher b) Manager
c) Chef d) Engineer
e) Nobody, he lives on the top floor

15. What is the profession of the person who lives on floor 6?
a) Engineer b) Manager
c) Businessman
d) Lawyer e) Chef

Key with Solutions


(1-5)

Person	Month	Temple
R	May	Shiridi temple
T	July	Konark Sun Temple
Q	June	Somnath temple
P	August	Akshardham
U	February	Kapaleeshwarar Temple
S	December	Simhachalam Temple
V	September	Trimbakeshwar temple


1) b 2) d 3) a 4) d 5) e

(6-10)


6) c;
From statement 3,




7) c;
From statement 3,




From statement 5,




8) d;



9) a;



10) d;



(11-15)

8	H	Manager
7	A	Teacher
6	G	Businessman
5	F	Lawyer
4	D	Banker
3	B	Chef
2	C	Doctor
1	E	Engineer


11) e 12) b 13) b 14) c 15) c

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి




దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న తాళంచెవితో ఒక డోర్ ఓపెన్ చేసుకుని బయటికి వచ్చే మార్గం కనుక్కోండి. తాళంచెవితో ఒక డోర్ మాత్రమే ఓపెన్ అవుతుంది.



నాన్నా చెప్పవా?

కైపర్ మండలాన్ని ఎప్పుడు కనుగొన్నారు?



సౌరమండలంలో సూర్యుడి నుంచి 1200 కోట్ల కిలోమీటర్ల నుంచి 1500 కోట్ల కిలోమీటర్ల దాకా (300 కోట్ల కి.మీ.ల దూరం) విస్తరించి ఉన్న ప్రాంతాన్ని కైపర్ వృండలం (కైపర్ బెల్ట్) అని అంటారు. సౌరమండలపు అంతిమ సరిహద్దు ప్రాంతంగా భావించబడుతున్న ఈ మండలంలో లెక్కలేనన్ని ఖగోళ పదార్థాలు ఉండటమే గాక, అవి కూడా గ్రహాలలాగే సూర్యుని చుట్టూ పరిభ్రమిస్తున్నాయి. 1930లో ఫ్లూటోని కనుగొన్నాక, దానికి అవతల కూడా అనేక ఖగోళ శకలాలతోను, నక్షత్ర ధూళితోనూ నిండిన ప్రదేశం ఒకటి ఉండి ఉండవచ్చునని శాస్త్రజ్ఞులు భావించసాగారు. అయితే దీనికి సరైన ఆధారమేమీ లభించకపోవడంతో కొన్ని దశాబ్దాలదాకా ఇది కేవలం ఊహలకే పరిమితమైపోయింది. 1992లో తొలిసారిగా క్యైపర్ బెల్ట్‌లో 150మైళ్ల వ్యాసంతో ఉండే ఖగోళ రాశి కనిపించింది. ఆ తరువాత అతి తక్కువ కాలంలోనే దాదాపు అదే సైజులో ఉండే మరెన్నో ఖగోళ రాశులను కనుగొన్నారు. దాంతో కైపర్‌బెల్ట్ అనేది వాస్తవమే అని తేలింది. 2002లో ఈ మండలంలో కనిపించిన 'క్వ వార్' ఖగోళ రాశి దాదాపు ఫ్లూటోలో సగం వ్యాసంతో (1300కి.మీ.లు) ఉంటూ, దాని నుంచి 100 కోట్లకి.మీ.ల దూరంలో ఉండటం విశేషం. ఆస్టరాయిడ్ మండలంలోలాగానే కైపర్ మండలంలోనూ కోట్లాది ఖగోళ శకలాలు ఉన్నప్పటికీ, అవి చిన్నగాను, భూమి నుంచి చాలా దూరంగాను ఉన్నందువల్ల, ఇప్పటిదాకా కేవలం 500కుపైగా శకలాల గురించి మాత్రమే శాస్త్రజ్ఞులు సమాచారాన్ని సేకరించగలిగారు. అన్నట్లు ఫ్లూటో కూడా ఈ మండలంలోని ఖగోళ పదార్థమే.

ఔరా!

భూమి నుంచి చంద్రునికి దారి ఉంటే..
కారులో 100కి.మీ వేగంతో వెళితే
6 నెలల్లోగా చేరుకోవచ్చు.



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి


moth
palm
nail
raft
bridge
tongue
booties
feather



y	u	r	k	v	h	t	x	n
u	b	f	l	a	g	i	t	e
e	r	y	m	s	t	m	i	b
u	e	n	o	e	m	r	p	b
g	h	n	t	i	i	a	a	r
n	t	b	h	t	n	f	l	i
o	a	k	l	o	a	t	m	d
t	e	e	e	o	i	x	z	g
d	f	i	v	b	l	x	j	e

నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 5 నీడల్లో రంగులలో ఉన్న డైనోసార్ నీడ ఏదో గుర్తించండి




కనుక్కోండి

పక్కన ఉన్న బొమ్మల్లో రెండు బొమ్మలు ఒకేలా ఉన్నాయి. అవేమిటో కనుక్కోండి.



కింద ఇచ్చిన ఎలుగుబంటి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి



సాక్షి మైత్రి మహిళ ఆధ్వర్యంలో

టైలరింగ్, మెహందీలో శిక్షణ

సాక్షి, మైత్రి మహిళ ఆధ్వర్యంలో టైలరింగ్, మెహందీలో శిక్షణ ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. టైలరింగ్ విభాగంలో బాడీ మెజర్‌మెంట్స్ అండ్ కటింగ్, డ్రాఫ్టింగ్ థియరీ, మెథడ్ ఆఫ్ కటింగ్ అండ్ స్టిచ్చింగ్, నెక్ ఫినిషింగ్, ప్యాచ్ వర్క్, కాలర్‌నెక్ బోలేజ్, ప్రిన్సెస్ కట్ బ్లౌజ్, కొటారి, బోట్‌నెక్ బ్లౌజ్ విభాగాల్లో శిక్షణ ఉంటుందన్నారు. వీటికి 900 రూపాయలు ఫీజుగా నిర్ధారించారు. ఆసక్తి గల అభ్యర్థులు సత్యకృష్ణ ఫ్యాషన్ డిజైనింగ్ హౌస్, ఎంఆర్‌ఓ ఆఫీస్ దరి, చిన్నవీధి, విజయనగరంలో సంప్రదించాలన్నారు. అలాగే మెహందీ, నెయిల్ ఆర్ట్ విభాగంలో కోన్ ప్రిపరేషన్, బేసిక్ స్ట్రోక్స్, అరబిక్, ఇండియన్, దుల్హన్, మొరబీన్స్ డిజైన్స్‌తో పాటు బేసిక్ నెయిల్ ఆర్ట్స్‌పై శిక్షణ ఇవ్వనున్నున్నట్లు తెలిపారు. వీటికి ఫీజు 600 రూపాయలు. ఆసక్తి గల అభ్యర్థులు యు న్యూలుక్ బ్యూటీ పార్లర్, అయ్యప్ప సదన్, కోరాడ వీధి, 16-3-36, ఎంపీ హౌస్ దరి, విజయనగరంలో సంప్రదించాలన్నారు. 27-08-17 నుంచి 30-08-17లోగా పేర్లు నమోదు చేసుకుంటే, 31008-17 నుంచి 06-09-17 వరకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 96662 83534 నంబర్‌కు సంప్రదించాలన్నారు. శిక్షణ పొందిన అభ్యర్థులకు ధ్రువపత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు.

ఓవరాల్ చాంపియన్ తూర్పుగోదావరి క్లస్టర్

- హ్యాండ్‌బాల్ పోటీల్లో అన్ని విభాగాల్లోనూ విన్నర్స్‌గా నిలిచిన తూర్పుగోదావరి క్లస్టర్ జట్టు
- జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ విన్నర్స్‌గా హైదరాబాద్ రీజియన్


తూర్పుగోదావరి క్లస్టర్‌కు ఓవరాల్ చాంపియన్స్ ట్రోఫీని అందజేస్తున్న హైదరాబాద్ రీజియన్ డిప్యూటీ కమిషనర్ ఎ.వై.రెడ్డి

శృంగవరపుకోట రూరల్: హ్యాండ్ బాల్ పోటీల్లో తూర్పుగోదావరి క్లస్టర్ జట్టు అన్ని విభాగాల్లో విన్నర్స్‌గా నిలిచి ఓవరాల్ చాంపియన్స్‌గా నిలిచింది. ఎస్.కోట మండలం, కిల్తంపాలెం జవహర్ నవోదయ విద్యాలయంలో మూడు రోజులపాటు హోరాహోరీగా జరిగిన రీజనల్ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలు సోమవారం సాయంత్రంతో ముగిశాయి. కర్నాటక, కేరళ, పాండిచ్చేరి, తెలంగాణా, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎనిమిది క్లస్టర్ల నుంచి వచ్చిన వివిధ విభాగాలకు చెందిన బాలబాలికల జట్లు హ్యాండ్‌బాల్ మీట్-2017లో తలపడ్డాయి. ఈ జట్లలో అన్ని విభాగాల్లోనూ కిల్తంపాలెం నవోదయ విద్యాలయంలో చదువుతున్న బాలబాలికలు అధిక సంఖ్యలో ఉండటం విశేషం. విజేతలకు నవోదయ విద్యాలయాల హైదరాబాద్ రీజియన్ డిప్యూటీ కమిషనర్ ఎ.యుగంధర్‌రెడ్డి జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. త్వరలో బీహార్ రాష్ట్రంలోని వైశాలిలో జరుగబోయే జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో సత్తా చూపాలని పిలుపునిచ్చారు. డిప్యూటీ కమిషనర్ ఎ.యుగంధర్‌రెడ్డిని పలు క్లస్టర్ల సిబ్బంది, శ్రీకాకుళం, విజయనగరం జేఎన్‌వీ ప్రిన్సిపాళ్లు ఘనంగా సన్మానించారు. మూడు రోజుల పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులు, ఉత్తమ క్రీడాకారులకు ఇచ్చే బహుమతుల వ్యయాన్ని కిల్తంపాలెం జేఎన్‌వీ పూర్వ విద్యార్థులు యు.భానుప్రకాష్ సమకూర్చారు. మరో పూర్వ విద్యార్థి డి.జయరామ్ క్రీడాపర్యవేక్షకులకు టీషర్టులను బహూకరించారు. పూర్వ విద్యార్థులిద్దరినీ డిప్యూటీ కమిషనర్ ఎ.వై.రెడ్డి, ప్రిన్సిపాల్ అంజయ్యలు అభినందించారు. స్థానిక జేఎన్‌వీ పీఈటీ జనార్ధననాయుడు హ్యాండ్‌బాల్ పోటీల నివేదికను సమర్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం.సత్యవతి వందన సమర్పణ చేయగా ఆంగ్ల ఉపాధ్యాయుడు రవిరాజు, కుమారి వినీతలు వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. మూడు రోజుల పోటీలకు సహాయ పర్యవేక్షకులుగా శ్రీకాకుళం నవోదయ ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసరావు, కిల్తంపాలెం నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ దామా అంజయ్యలు పాల్గొన్నారు.

గురజాడ కన్యాశుల్కం...

సమకాలీన వ్యవస్థకు దర్పణం

- గురజాడ రచనలు స్ఫూర్తిదాయకం
- గురజాడ రజత ఫలకం, ఉత్సవ సావనీర్ ఆవిష్కరణ
- రాష్ట్ర మానవవనరుల శాఖా మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి గంటా శ్రీనివాసరావు


ర్యాలీలో పాల్గొన్న నేతలు, అధికారులు

విజయనగరం టౌన్:

గురజాడ వారి కన్యాశుల్కం సమకాలీన వ్యవస్థకు సజీవ సాక్ష్యమనీ.. అందుకే ఎన్నేళ్లయినా ఆ కావ్యం అందరి మనసుల్లో చెరగని ముద్ర వేసిందని జిల్లా ఇన్‌చార్జిమంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. మహాకవి, నవయుగ వైతాళికుడు గురజాడ అప్పారావు రచించిన కన్యాశుల్కం నాటకానికి 125 ఏళ్ళ అయిన సందర్భంగా రాష్ట్ర సాంస్కృతిక శాఖ జాతీయ ఉత్సవాలను నిర్వహించింది. రెండురోజులుగా విశాఖలో నిర్వహించిన అనంతరం మూడోరోజు విజయనగరంలో గురజాడ స్వగృహంలో సావనీర్, రజత ఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మట్లాడుతూ నేటితరం విద్యార్థులకు కన్యాశుల్కం నాటకాన్ని దగ్గర చేర్చేంచే ప్రయత్నం చేస్తామన్నారు. ప్రభుత్వ మీడియా సలహాదారు పరకాల ప్రభాకర్ మాట్లాడుతూ మొజాయిక్ సాహితీ సంస్థ అధ్యక్షుడు రామతీర్థ, రాష్ట్ర సాంస్కృతిక శాఖ సహకారంతో జాతీయ ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. గురజాడ కారణజన్ముడన్నారు. జాతి సాంస్కృతిక సామాజిక పునరుజ్జీవనానికి కొంతమంది జన్మిస్తారని, వారితో సమాజం, భాష, సాహిత్యం మహోన్నతమవుతుందని తెలిపారు. జేసీ శ్రీకేష్ బి.లఠ్కర్ మాట్లాడుతూ గురజాడ నాటి సమస్యలను దృష్టిలో పెట్టుకుని ముందుచూపుతో కన్యాశుల్కం రాశారన్నారు. మొజాయిక్ సాహితీ సంస్థ అధ్యక్షుడు రామతీర్థ మాట్లాడుతూ భౌగోళికంగా చూస్తే అప్పట్లో విజయనగరం విశాఖ జిల్లాలో అంతర్భాగమన్నారు. అందుకే రెండు జిల్లాల్లో ఉత్సవాలు నిర్వహించినట్టు వెల్లడించారు. అనంతరం డాక్టర్ బీఎస్ఆర్ మూర్తి, గురజాడ సాంస్కృతిక సమాఖ్య ప్రధాన కార్యదర్శి కాపుగంటి ప్రకాష్‌లు ప్రసంగించారు. కవి, రచయిత, ఎల్ఆర్.స్వామి కార్యక్రమానికి అధ్యక్షత వహించగా, డాక్టర్ ఎ.గోపాలరావు వాఖ్యాతగా వ్యవహరించారు. కార్యక్రమానికి ముందు సత్య లాడ్జి వద్ద ఉన్న గురజాడ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అక్కడ నుంచి గురజాడ స్వగృహం వరకూ గురజాడ దేశభక్తి గేయం ఆలాపన చేస్తూ వచ్చారు.

అనంతరం గురజాడ స్వగృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గురజాడకు నివాళులర్పిస్తూ అభ్యుదయ కవి శీరపాణి స్వయంగా రాసిన గేయాన్ని ఆలపించారు. కన్యాశుల్కం 125 ఏళ్ళ ఉత్సవాల సందర్భంగా సావనీర్‌ను ఆవిష్కరించారు. గురజాడ వాడిన కళ్లద్దాలు, స్టాంప్, కత్తి, పుస్తకాలను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా రజత ఫలకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ డాక్టర్ శోభాస్వాతీరాణి, ఎమ్మెల్సీ గుమ్మడి సంధ్యారాణి, ఎమ్మెల్యే మీసాల గీత, ఆర్డీవో శ్రీనివాసమూర్తి, డీఈవో అరుణకుమారి, జగద్ధాత్రి, గురజాడ ప్రసాద్, ఇందిర, సంగీత కళాశాల ప్రిన్సిపాల్ అనూరాధ, చా.సో అధ్యక్షురాలు డాక్టర్ చాగంటి తులసి, కృష్ణాజీ, నాలుగెస్సుల రాజు, పీవీ నరసింహ రాజు, బీజేపీ నాయకుడు బవిరెడ్డి శివప్రసాదరెడ్డి, లోక్‌సత్తా రాష్ట్ర నాయకుడు భీశెట్టి బాబ్జి, సాహితీవేత్తలు, అభిమానులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సత్కారాలు, ఆవిష్కరణలు

1952లో కన్యాశుల్కం నాటకంలో గిరీశం పాత్రధారి బుడితి రామునాయుడును ఇన్‌చార్జి మంత్రి చేతుల మీదుగా సత్కరించారు. గురజాడ వారసులు గురజాడ ప్రసాద్, ఇందిర, గురజాడ పాఠశాల కరస్పాండెంట్ కృష్ణాజీ, ప్రిన్సిపాల్ స్వరూపలను మంత్రులు, ఎమ్మెల్యేలు దుశ్శాలువతో సత్కరించారు.

విద్యార్థులకు తప్పని నిరీక్షణ

మహాకవి గురజాడ 125 ఏళ్ల కన్యాశుల్కం జాతీయ స్థాయి వేడుకలను ఉదయం 10.30 గంటలకు నిర్వహిస్తామని ప్రకటించారు. మధ్యాహ్నం 12 గంటలైనా మంత్రి, నేతలు రాలేదు. సత్య లాడ్జి వద్ద ఉన్న గురజాడ విగ్రహం వద్ద విద్యార్థులు, సాహితీవేత్తలు, అభిమానులకు నిరీక్షణ తప్పలేదు. మంత్రుల ఆలస్యంగా రావడంతో గురజాడ విగ్రహానికి లోక్‌సత్తా రాష్ట్ర నాయకుడు భీశెట్టి బాబ్జి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజకీయాలపై ఉన్న గౌరవం గురజాడపై లేదంటూ ఆయన మంత్రి తీరును విమర్శించారు. విద్యార్థులు నిల్చోలేక విగ్రహం వద్ద కింద కూర్చుండిపోయారు. వర్షం పడడంతో సమీప భవనాల్లోకి పరుగు తీశారు.

గురజాడను గౌరవిస్తాం

మహాకవి గురజాడ అప్పారావును గౌరవిస్తామని జిల్లా ఇన్‌చార్జి మంత్రి గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురజాడ స్వగృహంలో నిర్వహించిన ఉత్సవాల్లో ఉదయం 10.30 గంటలకు రావాల్సిన మంత్రి మధ్యాహ్నం 12 గంటలు దాటిన తర్వాత రావడంపై సాహితీవేత్తలు అసహనం వ్యక్తం చేశారు. బంగ్లాలో పండగ చేసుకుని గురజాడను పక్కన పెట్టారని విమర్శించారు. ఇదే విషయాన్ని విలేకరులు ప్రశ్నించగా అదేమీ లేదని, కళాకారులను గౌరవిస్తామని పేర్కొన్నారు.

క్రికెట్ టోర్నీ ప్రారంభం

- టోర్నీ ఆరంభానికి వర్షం అడ్డంకి
- నాలుగు మైదానాల్లో నిలిచిన మ్యాచ్‌లు

విజయనగరం మున్సిపాలిటీ:

ఆంధ్రాక్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం నుంచి వచ్చే నెల 18 వరకు నిర్వహించనున్న సర్ విజ్జి ఆహ్వానపు క్రికెట్ టోర్నీని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు ప్రారంభించారు. డెంకాడ మండలం చింతలవలసలోని డాక్టర్ పీవీజీ రాజు ఏసీఏ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ముందుగా సర్‌విజ్జి, పీవీజీ రాజు చిత్రపటాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం మైదానం ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ఆంధ్రా, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రికెట్ చరిత్రలో విజయనగరం జిల్లాకు మంచి ప్రాముఖ్యం ఉందన్నారు. జిల్లాకు చెందిన సర్ విజ్జి ఇండియా జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించడంతో పాటు బీసీసీఐకు తన వంతు సేవలందించిన విషయాన్ని గుర్తుచేశారు. తన తండ్రి డాక్టర్ పీవీజీ రాజు కూడా ఆంధ్రాక్రికెట్ అసోసియేషన్ అధ్యక్షునిగా సేవలందించారన్నారు. జిల్లాలో కోరుకొండ సైనిక్ స్కూల్ దేశంలోగల 27 సైనిక పాఠశాలల్లో రెండో స్థానంలో ఉండటం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ వివేక్‌యాదవ్,


ఆంధ్రా జట్టును పరిచయం చేసుకుంటున్న మంత్రి అశోక్‌గజపతిరాజు

ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సీహెచ్ అరుణ్‌కుమార్, కార్యదర్శి జీవీఎస్ రాజు, ఉపాధ్యక్షుడు దేవవర్మ, జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి వాసుదేవరాజు, ఏసీఏ జనరల్ మేనేజర్ కింజల్‌సూరత్‌వాలా, అకాడమీ ఏఓ త్రినాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టోర్నీ ఆరంభానికి వర్షం అడ్డంకి..

సర్ విజ్జి ఆహ్వానపు క్రికెట్ టోర్నీకి వర్షం అడ్డంకిగా మారింది. సోమవారం కేంద్రమంత్రి ఈ టోర్నీని ప్రారంభించగా... ఆదివారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షంతో మైదానం బురదమయంగా మారింది. దీంతో ఒక్క మ్యాచ్ ప్రారంభానికి నోచుకోలేదు. మొదటి రోజు మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్టు నిర్వాహకులు ప్రకటించారు. వర్షం కురుకుంటే మంగళవారం మ్యాచ్‌లు నిర్వహిస్తామని తెలిపారు.

ఉత్సాహంగా సాగిన క్రీడా పోటీలు

- జిల్లా క్రీడాప్రాధికార సంస్థ అధికారి ఎన్.సూర్యారావు


బాక్సింగ్ పోటీలను ప్రారంభిస్తున్న డీఎస్‌డీవో తదితరులు

విజయనగరం మున్సిపాలిటీ: జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా క్రీడాప్రాధికార సంస్థ, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ సంయుక్తంగా పట్టణంలోని రాజీవ్‌స్టేడియంలో సోమవారం నిర్వహించిన పోటీలను డీఎస్‌డీవో సూర్యారావు ప్రారంభించారు. కబడ్డీ, బాక్సింగ్ క్రీడాంశాల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీఎస్‌డీవో మాట్లాడు తూ ఏటా ఆగస్టు 29న హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని జా తీయ క్రీడ దినోత్సవం నిర్వహిస్తున్నట్టు వెల్లడించా రు. విజేతలకు కలెక్టర్ వివేక్‌యాదవ్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి సీహెచ్.వేణుగోపాలరావు, హ్యాండ్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి మల్లి, బాక్సింగ్ కోచ్ ఈశ్వరరావులు పాల్గొన్నారు.

విజయనగరం | మంగళవారం | ఆగస్టు | 29 | 2017

సాక్షి



ప్రాంతీయ క్రీడా పాఠశాల నిర్మించాల్సిన విజ్జి స్టేడియం

సాక్షి ఫోకస్

క్రీడా మైదానాలను నిర్మించరు. శిక్షకులను నియమించరు. పరికరాలను సమకూర్చరు. నిధులు మంజూరు చేయరు. మట్టిలో మాణిక్యాలను వెలికితీయరు. ప్రతిభావంతుల్ని ప్రోత్సహించరు. అవే పతకాల వేటకు ఆటంకం కలిగిస్తున్నాయి. క్రీడా వికాసానికి అవరోధాలు కల్పిస్తున్నాయి. అంతర్జాతీయ క్రీడాపటంపై భారత్ మెరుపులు అరుదైపోతున్నాయి.
– విజయనగరం మున్సిపాలిటీ

‘ఆట’ంకాలు

- క్రీడా విధానం అమల్లో కొరవడిన చిత్తశుద్ధి
- క్షేత్రస్థాయికి చేరని క్రీడల నిధులు
- క్రీడాకారులకు అరకొర సదుపాయాలు
- మైదానాల ఏర్పాటులో నిర్లక్ష్యం
- గ్రామీణ ప్రతిభావంతులకు శాపం
- నేడు జాతీయ క్రీడా దినోత్సవం

కాగితాలపైనే తాటిపూడి జల క్రీడాశాల

జిల్లా కేంద్రానికి సుమారు 18 కిలోమీటర్ల దూరంలో గంట్యాడ మండలం తాడిపూడి వద్ద జ ల క్రీడాశాల ఏర్పాటుకు పాలనపరమైన ఆమోదం లభించింది. తాటిపూడి జలాశయాన్ని ఇందుకోసం వినియోగించుకోనున్నట్టు సమాచారం. శిక్షణ పొందగోరే విద్యార్థుల వసతి, తరగతుల కోసం భవనాలు నిర్మించాల్సి ఉంటుంది. ఇందుకోసం మొదటి విడతగా రూ.3 కోట్లు విడుదలైనా పనులు ప్రారంభం కాలేదు.

కానరాని ప్రోత్సాహం

విజయనగరం జిల్లాలో 265 ఉన్నత పాఠశాలలున్నాయి. వీటికి 58 మంది వ్యాయామ అధ్యాపక పోస్టులు మంజూరవగా 156 వ్యాయామోపాధ్యాయులున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా మైదానాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటుండగా జిల్లా వ్యాప్తంగా 529 ప్రైవేటు పాఠశాలలున్నట్టు అధికారిక లెక్కలు వెల్లడిస్తున్నాయి. మైదానం లేకుండా ప్రైవేటు పాఠశాల నిర్వహణకు ప్రభుత్వం అనుమతి ఇవ్వకున్నా క్రీడా ప్రోత్సాహం మాత్రం కానరావడం లేదు. జిల్లాలో 22 జూనియర్ కళాశాలలు, మరో రెండు ఎయిడెడ్ కళాశాలున్నాయి. అన్ని కళాశాలలకు మైదానాలుండగా అయిదు కళాశాలలకు మాత్రమే వ్యాయామ అధ్యాపకులున్నారు. మిగిలిన కళాశాలలకు వ్యాయామ అధ్యాపకులు లేరు. ఏ ఒక్క కళాశాలకూ క్రీడల కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించిన పరిస్థితి లేదు. అయిదు డిగ్రీ కళాశాలలున్నా వాటిలో క్రీడా ప్రోత్సాహం అంతంతమాత్రమే.

గతేడాది జరిగిన రియో ఒలింపిక్స్‌లో అత్యధికంగా అమెరికా 121 పతకాలు సాధించింది. వాటిలో 46 బంగారు, 37 వెండి, 38 కాంస్య పతకాలు న్నాయి. రెండో స్థానంలో గ్రేట్ బ్రిటన్ 27 బం గారు, 23 వెండి, 17 కాంస్యలతో మొత్తం 67 పతకాలు దక్కించుకుంది. ప్రపంచంలో జనాభా పరంగా మొదటి స్థానంలో ఉన్న చైనా కూడా మూడో స్థానంలో 26 బంగారు, 18 వెండి, 26 కాంస్యాలతో 70 పతకాలను కొల్లగొట్టింది. జనాభా పరంగా ప్రపంచంలో రెం డో స్థానంలో ఉన్న భారత్ మాత్రం ఒక వెండి, ఒక కాంస్యం మాత్రమే దక్కించుకుంది. అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలంటే గ్రామీణ స్థాయిలో ప్రతిభ గల క్రీడాకారులను గుర్తించాలి. వారిని ప్రోత్సహించాలి. కానీ ఆ దిశగా అడుగులు పడటం లేదు.

నిర్వహణ లోపమే శాపం

విజయనగరం జిల్లాలో ప్రతిభావంతులైన క్రీడాకారులున్నా తగిన ప్రోత్సాహం లభించటం లేదు. నిర్వహణ లోపంతో క్రీడా వనరులు నిర్వీర్యమైపోతున్నాయి. మైదానాల అభివృద్ధిలో రాజకీయ వివక్ష, ఉత్తమ క్రీడాకారుల రూపకల్పనకు శిక్షకుల కొరత, క్రీడా సామగ్రి కొనుగోలుకు నిధుల్లేక పోవడం అవరోధాలు కలిగిస్తున్నాయి. క్రీడాభివృద్ధికి ఏటా నిధులు కేటాయిస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటిస్తున్నా అవి ఏమవుతున్నాయో తెలియడం లేదు. గతంతో పోల్చుకుంటే ఈ ఏడాది బడ్జెట్‌లో పెద్ద మొత్తంలోనే రూ.1005 కోట్లను క్రీడలు, యువజన సర్వీసుల కోసం కేటాయించగా... ఏమేరకు జిల్లాకు కేటాయించారో తెలియడం లేదు. ముఖ్యమంత్రి చంద్రబాబు హామీల మేరకు గుజ్జంగివలస గ్రామంలో జిమ్, కొండవెలగాడలో వెయిట్‌లిఫ్టింగ్ అకాడమీ, విజ్జి స్టేడియంలో రీజనల్ క్రీడా పాఠశాల ఏర్పాటు సహా మైదానాల అభివృద్ధి కలగానే మిగిలిపోతున్నాయి.

ప్రతిపాదనల్లోనే క్రీడా వికాస కేంద్రాలు

ప్రతి నియోజకవర్గంలో ఒక క్రీడా వికాస కేంద్రాన్ని ఏర్పాటు చేయటం ద్వారా క్రీడలను ప్రోత్సహించాలన్న సంకల్పం ఇప్పటికీ ప్రతిపాదనల దశలోనే ఉంది. ఇప్పటి వరకు గజపతినగరం మండలం గంట్యాడ, బొబ్బిలి, పార్వతీపురం, చీపురుపల్లి నియోజకవర్గం గరివిడి, నెల్లిమర్ల నియోజకవర్గం డెంకాడ, ఎస్.కోట నియోజకవర్గం కొత్తవలస ప్రాంతాల్లో క్రీడా వికాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అందులో గంట్యాడ ప్రాంతంలో ఏర్పాటు చేయతలపెట్టిన మైదానానికి టెండర్లు పిలిచేందుకు నివేదికలను సిద్ధం చేస్తున్నారు.

క్రీడా మైదానాల్లేని పాఠశాలలు

పాఠశాల స్థాయిలో క్రీడల అభివృద్ధికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిధులు కేటాయించేందుకు కేంద్రం సుముఖత వ్యక్తం చేసినా ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవటంలో జిల్లా యంత్రాంగం విఫలమవుతోంది. ఒక్కొక్క పాఠశాల క్రీడా మైదానం అభివృద్ధికి రూ.5 లక్షల వరకు కేటాయిస్తుండగా... జిల్లాలో తొలి విడతగా 164 క్రీడా మైదానాల అభివృద్ధికి ఆమోదం తెలిపారు. అందులో 154 మైదానాల అభివృద్ధి జరుగుతుండగా... పనులు దక్కించుకున్న అధికార పార్టీ నేతలు నాణ్యత ప్రమాణాలు పాటించటం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. రెండో విడతలో మరో 100 మైదానాల అభివృద్ధికి పాఠశాలల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు.

ప్రాంతీయ క్రీడా పాఠశాల పనులెప్పుడు?

విజయనగరంలోని విజ్జి స్టేడియం ఆవరణలో ప్రాంతీయ క్రీడా పాఠశాల ఏర్పాటుకు ప్రభుత్వం పచ్చజెండా ఊపి ఆరు నెలలు కావస్తున్నా ఇప్పటికీ పనులు ప్రారంభానికి నోచుకోలేదు. వాస్తవానికి ఈ ఏడాది జనవరి నెలలో ఇందుకు పరిపాలన పరమైన ఆమోదం లభించింది. ఫిబ్రవరి నెలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల సందర్భంగా ముఖ్యమంత్రితో శంకుస్థాపన చేసి జూన్ నుంచి తరగతులు ప్రారంభించాలని నిర్ణయించారు. అప్పట్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో ముఖ్యమంత్రి పర్యటన రద్దయింది. అప్పటి నుంచి క్రీడాపాఠశాల ఏర్పాటు ప్రారంభానికి నోచుకోకుండా పోయింది. విజ్జి స్టేడియం వేదికగా రూ.50 కోట్లతో పాఠశాల నిర్మాణానికి ఆదేశాలు రాగా అందులో రూ.20 కోట్ల విడుదలకు పాలనాపరమైన ఆమోదం ఇచ్చారు. ఈ మేరకు జిల్లా అధికారులకు ఆదేశాలు వచ్చాయి. ఇందుకు సంబంధించిన సమగ్ర నివేదికను గుంటూరు జిల్లా నాగార్జున విశ్వవిద్యాలయంలోని వ్యాయామ విభాగం రూపొందిస్తోంది. నాలుగు నుంచి 10వ తరగతి చదువుతున్న మొత్తం 350 మంది విద్యార్థులకు ఈ పాఠశాలలో శిక్షణ ఇవ్వనున్నారు.

క్రీడా ప్రమాణాల కొరత

ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్, రెజ్లింగ్, వెయిట్ లిఫ్టింగ్, తైక్వాండో, షటిల్ బ్యాడ్మింటన్, ఫుట్‌బాల్, క్రికెట్, హ్యాండ్‌బాల్, హాకీ, ఆర్చరీ, బాక్సింగ్, రైఫిల్ షూటింగ్, చదరంగం, యోగా, క్యారమ్స్, టేబుల్ టెన్నిస్ తదితర క్రీడాంశాల్లో ఏటా వందమందికి పైగానే క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ పోటీలకు అర్హత సాధిస్తున్నారు. పాఠశాల స్థాయిలో నిర్వహించే స్కూల్ గేమ్స్ పోటీల్లో గతేడాది 65 మంది క్రీడాకారులు జాతీయ పోటీలకు అర్హత సాధించారు. కానీ అక్కడి సదుపాయాలు అలవాటు లేకపోవడమో, ఆ స్థాయికి తగ్గ క్రీడా ప్రమాణాలు పొందలేకో వట్టి చేతులతోనే వెనుదిరిగే పరిస్థితి ఉంది. పూర్తి స్థాయిలో క్రీడా వనరులు, శిక్షకులుంటే జాతీయ స్థాయి పోటీల్లో తప్పక పతకాలు కొల్లగొట్టే అవకాశం ఉందన్న భావన క్రీడా విశ్లేషకుల్లో వ్యక్తమవుతోంది. ప్రస్తుతం జిల్లాలో ప్రభుత్వ పరంగా అథ్లెటిక్స్, వాలీబాల్, ఫుట్‌బాల్, ఖోఖో– కబడ్డీ, వెయిట్‌లిఫ్టింగ్ క్రీడాంశాలకు శిక్షకులను నియమించారు. ఇంత మంది శిక్షకులున్నా నిత్య అభ్యసనం జరగటం లేదు. గతంలో 2014 వరకు డీఎస్‌ఏ ప్రాంగణంలో కబడ్డీ, ఖోఖో అకాడమీ ద్వారా సుమారు 40 మంది క్రీడాకారులకు శిక్షణ ఇవ్వగా.. రాష్ట్ర విభజన సమయంలో జిల్లాలోని అకాడమీని మూసివేయటంతో క్రీడాకారులకు ప్రోత్సాహం కరువైందనే చెప్పాలి.

మైదానాల దుస్థితి ఇది

- జిల్లాలో కేవలం ఐదు ప్రభుత్వ క్రీడా ప్రాంగణాలున్నాయి. క్రీడా రంగంలో రాజకీయ జోక్యం పెరగటంతో రూ.కోట్లు వెచ్చించి నిర్మించిన మైదానాలు ప్రస్తుతం నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి.
- ప్రస్తుతం విజయనగరం పట్టణ శివారులోని విజ్జి స్టేడియంను అభివృద్ధి చేయడంపై పాలకులు ప్రత్యేక దృష్టి సారించటం మంచి పరిణామమైనా మిగిలిన మైదానాల నిర్వహణపై నిర్లక్ష్యంగా వ్యవహరించటం విమర్శలకు తావిస్తోంది.
- విజయనగరంలో రాజీవ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను సువిశాలమైన ప్రాంగణంలో నిర్మించినా ప్రస్తుతం నిరుపయోగమై అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది.
- డీఎస్‌ఏ ప్రాంగణంలో ఇండోర్ స్టేడియం కాలక్రమేణా శిథిలావస్థకు చేరుకుంది. జిల్లా మొత్తంలో ఇండోర్ స్టేడియం ఇదొక్కటే అయినా అభివృద్ధికి నోచుకోలేదు.
- కొండవెలగాడలో నిర్మించిన వెయిట్‌లిఫ్టింగ్ హాల్ ఆ గ్రామానికే పరిమితమైంది. అలాంటి ప్రాంగణాన్ని జిల్లా కేంద్రంలో నిర్మిస్తే వందలాది క్రీడాకారులు శిక్షణ పొందేందుకు ఆస్కారం ఉంటుంది.
- కంటోన్మెంట్‌లో ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్వహణకు నిధులు లేకపోవటం డీఎస్‌ఏకు భారంగా మారింది.
- ఇవన్నీ కేవలం జిల్లా కేంద్రానికే పరిమితం కాగా.. మిగిలిన ప్రాంతాల్లో క్రీడాకారులకు ప్రభుత్వం తరఫున ఎలాంటి ప్రోత్సాహం లేదు.

జిల్లా క్రీడా రంగానికి త్వరలో మంచిరోజులు

జిల్లా క్రీడా రంగానికి భవిష్యత్‌లో మంచి రోజులున్నాయి. జిల్లాలో ప్రాంతీయ క్రీడా పాఠశాల ఏర్పాటు మంచి పరిణామం. జల క్రీడా పాఠశాల ఏర్పాటుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. విజ్జి స్టేడియం అంతర్జాతీయ ప్రమాణాలతో రూపుదిద్దుకుంటోంది. ఇదే ప్రాంగణంలో క్లే టెన్నిస్ కోర్టును ఏర్పాటు చేస్తాం. క్రీడా వికాస కేంద్రాలు, పాఠశాల మైదానాల అభివృద్ధి జరిగితే గ్రామీణ క్రీడాకారులను వెలుగులోకి తెచ్చేందుకు దోహదపడుతుంది.
– ఎస్.సూర్యారావు, డీఎస్‌డీఓ, విజయనగరం



జల క్రీడాశాల ఏర్పాటు చేయతలపెట్టిన తాటిపూడి జలాశయం



హుద్‌హుద్ తుపానులో ధ్వంసమైనా మరమ్మతులకు నోచని రాజీవ్ స్టేడియం ఉడెన్ కోర్టు

తెలుగు పదానికి జన్మదినం

నేడు తెలుగు భాషా దినోత్సవం



ఆంగ్లేయుడైన సీపీ బ్రౌన్ తెలుగు భాష రుచిని ఆజన్మాంతం ఆస్వాదించారు. శ్రీకృష్ణదేవరాయలు వంటి చక్రవర్తి ‘దేశభాషలందు తెలుగు లెస్స’ అంటూ వేనోళ్ల కీర్తించారు. మన భాష ఒడిలోనే పద్యాలు పురుడు పోసుకున్నాయి. తలకట్టులు తలెత్తుకున్నాయి. జాతీయాలు, నుడికారాలు, సామెతలు, సంధులు, సమాసాలు వంటి ప్రక్రియలు జవసత్వాలు నింపుకొని మనవైన సాహితీ సంపదను పరిపుష్టం చేశాయి. కానీ నేడు అమ్మభాషను నోరారా పలికే అదృష్టానికి చాలా మంది దూరమవుతున్నారు. ఆంగ్లంపై మక్కువతో ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్‌గా కీర్తి పొందిన తెలుగును తక్కువ చేస్తున్నారు. నేడు అమ్మ భాషకు పుట్టిన రోజు. ఈ రోజు నుంచైనా ప్రతి ఇంటిలో కనీసం వేమన పద్యమైనా వినిపించాలని ఆశిద్దాం. సుభాషితాలు మన విద్యార్థులకు కంఠతా రావాలని కోరుకుందాం. ఒకప్పటిలా తెలుగు అవధానాలు రసరమ్యంగా సాగాలని.. తెలుగు వెలుగులో మన చరిత్ర నిక్షిప్తం కావాలని ప్రార్థిద్దాం.
- విజయనగరం టౌన్

అ–అమ్మ, ఆ–ఆవుతో చదువులు మొదలు పెట్టిన వారు ఇప్పుడు చాలా గొప్ప స్థానాల్లో ఉన్నారు. ఇది కాదనలేని సత్యం. కానీ నేటి తరం ఏ ఫర్ యాపిల్‌కే ఓటేస్తోంది. అమ్మ, అరక, ఇల్లు, ఈగలను నేర్పించడానికి తల్లిదండ్రులు కూడా తటపటాయిస్తున్నారు. ఈ వైఖరి తెలుగు భాషకు ముప్పుగా పరిణవిస్తోంది. విద్యార్థి మొదలుకుని ఉద్యోగి వరకు అంతా తెలుగులో చదవాలని, మాట్లాడాలనే నిబంధన పెడితే గానీ భాష జీవం పోసుకునే పరిస్థితులు నేడు లేవు.

ప్రభుత్వ శాఖల్లో..

- తెలుగు భాష పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రతిన పూనాలి.
- ప్రతి విభాగంలో, అన్ని ప్రభుత్వ శాఖల్లోనూ తెలుగు భాషను పటిష్టంగా అమలు చేయాలి.
- ముఖ్యంగా పాఠశాలల్లో ఇంగ్లీష్‌తోపాటు తెలుగు బోధనకు ప్రాధాన్యమివ్వాలి.
- తెలుగుభాష రక్షణ, అభివృద్ధికి ప్రత్యేక మంత్రిత్వ శాఖకు పెద్ద ఎత్తులో నిధులు కేటాయించాలి.
- అన్ని స్థాయిల్లోనూ తెలుగును నిర్బంధంగా అమలు చేయాలి.
- రాష్ట్ర సచివాలయం నుంచి గ్రామ సచివాల యం వరకు ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగులోనే జరగాలి.
- పోటీ పరీక్షల్లో తెలుగు మాధ్యమం అభ్యర్థులకు ఐదు శాతం అదనపు మార్కులు ఇవ్వాలి. ప్రశ్నపత్రాలు తెలుగులోనే ఉండాలి.
- తెలుగుకు ప్రాచీన అర్హత, అడ్డంకులు తొలగే నేపథ్యంలో భాషాభివృద్ధికి కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు రావాలి.
- ప్రాచీన తెలుగు అధ్యయన సంస్థ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి.
- అధికార భాషా సంఘానికి అధికారాలు, విధులు, నిధులు ఇచ్చి స్వయంప్రతిపత్తి కల్పిస్తూ పునరుద్ధరించాలి.
- పాలన కూడా మాతృభాషలోనే సాగాలి.

అక్షర సైనికుడు ‘గిడుగు



గిడుగు రామమూర్తి

గ్రాంధిక తెలుగును సరళీకరించారు. సామాన్యుడికి చేరువ చేశారు. సుమధుర తెలుగు పరిమళాలను సామాన్యుడికి చేరువ చేశారు. వ్యవహార భాషోద్యమ స్థాపకునిగా పేరు ప్రఖ్యాతులు పొందారు. ఆ మహానుభావుడు గిడుగు రామమూర్తి. ఆంధ్రదేశంలో వ్యావహారిక భాషోద్యమానికి మూల పురుషునిగా.. బహు భాషా శాస్త్రవేత్తగా.. చరిత్రకారునిగా గుర్తింపు పొందారు. 1863 ఆగస్టు 29న శ్రీకాకుళానికి ఉత్తరాన 20 మైళ్ల దూరంలో ఉన్న శ్రీముఖలింగ క్షేత్రం సమీపంలోని పర్వతాలపేట గ్రామంలో జన్మించాడు. అతని తండ్రి వీర్రాజు, తల్లి వెంకటమ్మ, 1877 వరకూ ప్రాథమిక విద్య అక్కడే కొనసాగింది. అనంతరం తండ్రికి విశాఖ జిల్లా చోడవరం బదిలీ అయ్యింది. అక్కడే ఆయన మృతి చెందారు. దీంతో గిడుగు మేనమామ ఇంట్లో ఉంటూనే విజయనగరం మహారాజా వారి ఆంగ్ల పాఠశాలలో చేరారు. 1875 నుంచి 1880 వరకూ విజయనగరంలోనే గడిపారు. ఆ రోజుల్లో గురజాడ అప్పారావుకు సహాధ్యాయి.

సవర భాషకు రూపశిల్పి

అడవుల్లోని సవరల భాషను నేర్చుకుని వాళ్లకు చదువు చెప్పాలని గిడుగు రామమూర్తి సంకల్పించారు. ఇందుకు తెలుగు, సవర భాషలు రెండూ వచ్చిన ఒక వ్యక్తిని ఇంట్లోనే పెట్టుకుని సవర భాష నేర్చుకున్నారు. ఏళ్లపాటు శ్రమించి సవర భాషలో పుస్తకాలు రాశారు. సొంత నిధులతో పాఠశాలలు ఏర్పాటు చేసి జీతాలు చెల్లించారు. సవరలకు వాళ్ల భాషలోనే చదువు చెప్పే ఏర్పాట్లు చేశారు. అప్పటి మద్రాసు ప్రభుత్వం ఈయన కృషికి మెచ్చి 1913లో రావు బహుదూర్ అనే బిరుదునిచ్చింది. అనంతరం 1931లో ఆంగ్లంలో సవరభాషా వ్యాకరణాన్ని, 1936లో సవర–ఇంగ్లిష్ కోశాన్ని రూపొందించారు. మద్రాసు ప్రభుత్వం గిడుగు ఆంగ్లంలో తయారు చేసిన సవరభాషా వ్యాకరణాన్ని 1931లో, సవర కోశాన్ని 1938లో ప్రచురించింది. 1934లో ప్రభుత్వం అతనికి కైజర్ –ఇ –హింద్ బిరుదుతో స్వర్ణపతకాన్ని ఇచ్చి గౌరవించింది. 1940 జనవరి 15న ప్రజామిత్ర కార్యాలయంలో పత్రికా సంపాదకులను సంబోధిస్తూ గిడుగు రామమూర్తి చేసిన తుది విన్నపంలో వ్యావహారిక భాషా వ్యాప్తికి చాలా సంతృప్తి ఉందని.. ప్రభుత్వ విద్యాశాఖ, విశ్వవిద్యాలయాలు గ్రాంధికాన్ని వదిలి పెట్టకపోవడం విచారకరమని పేర్కొన్నారు. గిడుగు 1940 జనవరి 22న కన్నుమూశారు. ఆయన జన్మించిన ఆగస్టు 29న తెలుగు భాషా దినోత్సవంగా నిర్వహిస్తున్నారు.

కన్యాశుల్కం.. కమనీయం



టమంత్రి రాక ఆలస్యం కావడంతో ముందుగానే గురజాడ విగ్రహానికి పూలమాల వేసి నిరసన తెలుపుతున్న బాబ్జీ

మహాకవి, నవయుగ వైతాళికుడు గురజాడ అప్పారావు రచించిన కన్యాశుల్కం నాటకానికి 125 ఏళ్లు నిండిన సందర్భంగా రాష్ట్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో సోమవారం జాతీయ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురజాడ స్వగృహంలో సావనీర్, రజత ఫలకాన్ని మంత్రి గంటా శ్రీనివాసరావు ఆవిష్కరించారు. కార్యక్రమానికి కళాకారులు, రచయితలు హాజరయ్యారు.





గురజాడ గీతాలను ఆలపిస్తున్న చిన్నారులు



ఫొటోలు : సాక్షి ఫొటోగ్రాఫర్, విజయనగరం



గురజాడ కుటుంబ సభ్యులను సత్కరిస్తున్న మంత్రి గంటా



హాజరైన కళాకారులు